24-7Pg1exHMNWJQEBPRCK.qxd:24-7Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:02 AM Page 1

## ఇది మధ్య తరగతికి భరోసా బడ్జెట్: ప్రధాని



"మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్. మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశాం. చిరు వ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్త బాటలు వేశాం."

## ఇది కుర్సీ బచావో బడ్జెట్: రాహుల్



"నిర్మలా సీతారామన్ బడ్జెట్ కేవలం అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్. బిజెపి తన మిత్ర పక్షాలను బుజ్జగించేందుకు బూటకపు హామీలు గుప్పించి, ఇతర రాష్ట్రాలకు మొండిచేయి చూపించింది."


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

WWW.VAARTHA.COM

epaper.vaartha.com

శ్రీకాకుళం

fb.com/vaartha

24-7-2024 బుధవారం సంపుటి: 30
సంచిక: 175 పేజీలు: 12 వెల: 6.50


# వికాసం.. సంక్షేమం

## అమరావతికి రూ.15 వేల కోట్లు కేటాయించిన నిర్మలమ్మ బడ్జెట్




### 24-25 బడ్జెట్ మొత్తం రూ. 48.21 లక్షల కోట్లు

### రుణాలు మినహా మొత్తం రాబడి: రూ. 32.07 లక్షల కోట్లు

### ద్రవ్యలోటు: 4.9 శాతం. అప్పులు, పన్నేతర ఆదాయం: 16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ,జులై 23:** మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధానిమోడీ ఆధ్వర్యంలోనిమోడీ సర్కారు వికసిత్‌భారత్ లక్ష్యంగానే కొత్త సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు అధికారంలోఉన్న ఆంధ్రప్రదేశ్‌రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తూ వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా అంతర్జాతీయ సంస్థల నుంచి కూడా అమరావతి అభివృద్ధికి నిధులసాయం అందిస్తామని ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంసాయం విధిగా కొనసాగుతుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతేకాకుండా ఎపిలోని పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేస్తామని, అందుకు తగిన నిధులు కూడా కేటాయిస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. అలాగే మరో మిత్రపక్షం జెడియు అధికారంలో ఉన్న బీహార్‌కు కూడా కేంద్రం వరాలు కురిపించింది. మొత్తం26 వేల కోట్ల వ్యయంతో రోడ్లు ఆధునీకరించి మౌలికవసరులు >>2

**ధరలు తగ్గేవి**



కేన్సర్ మందులు



ఎక్స్‌రే యంత్రాలు



మొబైల్ ఫోన్లు



చేపలు

**ధరలు పెరిగేవి**



ప్లాటినం



రాగితుక్కు



సిగరెట్లు



వంటగది చిమ్నీలు

## మోడీ, నిర్మలమ్మకు ధన్యవాదాలు



### ఎపి అవసరాలను కేంద్రం గుర్తించింది.. ఇది రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్: ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏపీ ప్రజల తరపున సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించి రాజధాని, పోలవరం, పారిశ్రామిక రంగాలపై దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చే సహకారం ఏపీ పునర్నిర్మాణానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రానికి విశ్వాసాన్ని పెంచే బడ్జెట్‌ను సమర్పించినందుకు కేంద్రాన్ని అభినందించారు. ఏపీ మళ్లీ గాడిలో పడుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర >>2

## రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ,జులై 23:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2.62 లక్షలకోట్లు కేటాయించినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈమొత్తంలో రైల్వేల్లో భద్రతా వ్యవస్థల మెరుగు, కవచ్ ఇన్‌స్టలేషన్‌కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. బడ్జెట్‌లో రైల్వేకు >>2

## కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం



**న్యూఢిల్లీ,జులై 23:** దేశీయంగా తయారీరంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను భారీగా కేంద్రం తగ్గించింది. కొన్నేళ్లుగా వజ్రాలు, ఆభరణాల వ్యాపారులు చేస్తున్న డిమాండ్ ఇపుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని ఈసారి బడ్జెట్‌లో తగ్గించారు. >>2





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Offer valid for select models/ variants and in select states only. Accessories and features shown may not be part of standard fitment and may vary from variant to variant. Images used are for illustration purpose only. Appearance of black shade on glass is due to lighting effect. Maruti Suzuki reserves the right to withdraw the offers at any point in time without any advance notice.



మంగళవారం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు తనను కలుసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# వికాసం.. సంక్షేమం

>> మొత్తం ఆధునీకరిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ప్రసంగంలో చెప్పారు. మొత్తం 48.21 లక్షల కోట్ల రూపాయల అంచనాతో రూపొందించిన బడ్జెట్‌లో మొత్తం ఆదాయ వనరులనుంచి రాబడులు 32.07 లక్షకోట్లుగా చూపించారు. అందులో వస్తురూపంలోనే 28.83 లక్షలకోట్లు వస్తుందని అంచనావేసిన కేంద్రం ఈఏడాది ద్రవ్యలోటు 4.9శాతంగా ఉంటుందని బడ్జెట్‌లోచూపించారు. ఇక అప్పుల వస్తేతర ఆదాయాలు రూ.16 లక్షలకోట్లుగా అంచనావేసారు. బడ్జెట్ అంచనాల్లో రెవెన్యూరాబడులు పన్నులరూపంలో నికరంగా కేంద్రానికి వచ్చేవి 25,83,499 కోట్లుగా పన్నేతర ఆదాయం 5,45,701 కోట్లుగా నికర రాబడులు తేల్చారు. ఇక మూలధన రాబడుల రూపంలో 16,91,312 కోట్లు రాగలవని అంచనా ఉంది. ఇక రుణాల రికవరీపరంగా 28 వేల కోట్లు వస్తాయి. ఇతరత్రా రాబడుల రూపంలో 50 వేల కోట్లవరకూ సమకూరే అవకాశం ఉంది. ఇకరుణాలు, ఇతరత్రా అప్పుల రూపంలో వచ్చే రాబడులు 16,13,312 కోట్లవరకూ ఉంటుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే వాస్తవానికి కేటాయింపులు రెవెన్యూ రాబడులపరంగా 27,28,412 కోట్లు అనికేటాయింపులువేసినా పెరిగాయి. పన్ను రాబడులు కూడా 23,26,524కోట్లనుంచి 25,83,499కి పెరిగాయి. పన్నేతర ఆదాయం పరంగా 4,01,888 కోట్లవరంగా ఉంటే 5,45,701 కోట్లుగా అంచనావేద్దాయి. అంచనాలు, వాస్తవ కేటాయింపులు కూడా ఇంచుమించుగా దగ్గరగానే ఉండటంతో బడ్జెట్‌రూపకల్పన మొత్తం భవిష్యత్తు అంచనాలకు దగ్గరగా ఉండేట్లు చూసారు. రాబడులు మొత్తం 48,40,512 కోట్లుగా మొత్తం వ్యయం కూడా 48,20,512 కోట్లుగా ఉంది. ఇక బడ్జెట్‌లో వడ్డీచెల్లింపులకునూ గణనీయంగా కేటాయింపులు ఉన్నాయి. 11,62,940 కోట్లు కేటాయింపులు జరిగాయి. మూలధన సృష్టికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో 3,90,778 కోట్లవరకూ ఉంటుందని అంచనావేసారు. ఇక మూలధన ఖాతా కింద మొత్తం 11,11,111 కోట్లుగా వేసారు. ఈ మొత్తం మౌలిక వనరుల వ్యయంగాచూపించారు. ఇక మూలధన వ్యయం కింద 15,01,889 కోట్లుగా ఉంది. రెవెన్యూ లోటు 5,80,201 కోట్లుగా జిడిపిలో 1.8శాతంగా ఉంది. ఇక ఆర్థికలోటు మొత్తంగాచూస్తే గత ఏడాది కంటే గణనీయంగా తగ్గింది. గత ఏడాది బడ్జెట్‌లో ఆర్థికలోటు 5.8శాతంగా ఉంటుందని అంచనావేస్తే ఈసారి 4.9శాతానికి తీసుకురాగలమన్న ధీమా పాలకుల్లో కనిపించింది ఇక ప్రాథమిక లోటుపరంగాచూస్తే గత ఏడాది 6,79,346 కోట్లు కాగా ఈఏడాది 4,50,372 కోట్లు మాత్రమేనని తేల్చారు. ఇకస్థూల దేశీయోత్పత్తిపరంగాచూస్తే ఈ ఏడాది జిడిపి 3,26,36,912 కోట్లుగా అంచనావేసారు. ఈమొత్తం గత ఏడాది 2,95,35,667 కోట్లకంటే 10.5శాతం ఎక్కువగా ఉంది. కేటాయింపులపరంగా కూడా రక్షణరంగానికి అత్యధిక కేటాయింపులు జరిపారు. 4.565 లక్షలకోట్లుగా తర్వాత గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ 2,65,808 కోట్లు కేటాయింపులు జరిగాయి. రైల్వే రాజు అని చెపుతున్న మోడీ సర్కారువ్యవసాయం అనుబంధ రంగాలకు 1.52 లక్షలకోట్లు, హోం ఇతరత్రా వ్యవహారాలకు 1.51 లక్షలకోట్లు, విద్యకు 1.26లక్షలకోట్లు, ఐటిటెలికాం రంగాలకు1.16లక్షలకోట్లు, కేటాయింపులు జరిపారు. తరచూ దేశాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారులనుంచి అధిగమించేందుకు ఆరోగ్యరంగం పరిపుష్టికి మొత్తం 89,287 కోట్లు కేటాయించగా ఇంధనరంగానికి 68,769 కోట్లు కేటాయింపులు జరిగాయి.

## వారం - వర్జ్యం

తేదీ : 24-07-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
తదియ ఉ.7.31, చవితి తె.4.40
శతభిషం సా.6.13,
వర్జ్యం : రా.12.06-1.34
దు.ఘ. 11.56-12.48
శుభసమయం : ఉ.6.45-7.15,
సా.6.00-7.30
రాహుకాలం : మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. కొత్త మిత్రుల పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**మిథునం:** చాకచక్యంతో పనులు సకాలంలో పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సఫలీకృతమవుతాయి.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించు కొంటారు. ఆస్తి వివాదాల నుండి లబ్ధి పొందుతారు.

**సింహం:** పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. నూతన విద్యా ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వివాహ, ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

# రైల్వేలకు రూ.2.62 లక్షలకోట్లు

>> సంబంధించిన కేటాయింపులపై విలేకరులతోమాట్లాడారు. బడ్జెట్‌లోరైల్వేకు ఎప్పుడూ లేని విధంగా 2.62 లక్షలకోట్లు కేటాయించామని అన్నారు. ఇందుఏలో రూ.1.08 లక్షలకోట్లు రైల్వేల భద్రతకోసం వినియోగించనున్నట్లు తెలిపారు. పాత ట్రాక్‌ల స్థానే కొత్తవి ఏర్పాటుచేయడం, సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగు, ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం, కవచ్ వ్యవస్థ ఇన్‌స్టలేషన్ ఇందులో ఉన్నాయన్నారు. అన్నింటికల్లా కవచ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఇటీవలే కవచ్ 4.0కు ఆమోదం లభించిందని సత్వరమే ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మోడీ సర్కారుకు యుపిఎ హయాంలోరైల్వేకుకేటాయింపులను ఈసందర్భంగా మంత్రి ప్రస్తావించారు. 2014లోరైల్వేలకు కేవలం 35 వేల కోట్లుమాత్రమే కేటాయించారని, ఇపుడు ఆమొత్తం 2.62 లక్షలకోట్లకు పెరిగిందన్నారు. 2014కుముందు గడచిన 60 ఏళ్లలో 20 వేలకిలోమీటర్ల రైల్వేమార్గం విద్యుదీకరించగా గడచిని పదేళ్లలోనే 40 వేల కిలోమీటర్లను పూర్తిచేసినట్లు చెప్పారు. 2014లో సగటున రోజుకు నాలుగు కిలోమీటర్లమేర ట్రాక్‌ల నిర్మాణం జరిగితే ఇపుడు సగటున రోజుకు 14.5 కిలోమీటర్లట్రాకులు నిర్మితమవుతున్నాయన్నారు. మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకుని ఒక్కో రైలులో మూడింట రెండొంతులు సాధారణ కోచ్‌లు ఒక వంతు ఎసీ కోచ్‌లు ఉండేలాచూస్తున్నట్లు వైష్ణవ్ చెప్పారు. జనరల్‌కోచ్‌లకు ఉనన డిమాండ్ దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2500 అదనపు జనరల్ కోచ్‌లను అందుబాటులోకితీసుకురానున్నామని మరో పదివేల సాధారణ కోచ్‌ల తయారీ చేపట్టనున్నామని చెప్పారు. ఈ రెండింటికీ బడ్జెట్‌లోకేటాయింపులు జరిపినట్లు తెలిపారు. యుపిఎ హయాంలో రైల్వే పరిధిలో 4.11 లక్షలకోట్ల ఉద్యోగాల కల్పన జరిగిందని ప్రధానిమ ఓడీ హయాంలో గడచిన పదేళ్లలోనే 20శాతం అధికంగా ఉద్యోగ కల్పన జరిగిందని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌చెప్పారు.

# కస్టమ్స్ తగ్గింపుతో దిగివచ్చిన బంగారం

>> బంగారం, వెండి వస్తువులు కడ్డీలపై కస్టమ్స్ సుంకాన్ని ఆరుశాతానికి కుదించారు. దీనికి ఐదు శాతం వ్యవసాయ ఇన్‌ఫ్రా అండ్‌డెవలప్‌మెంట్‌సెస్ అదనంగా ఉంటుంది. దీనిపై పసిడిపై చెల్లించే మొత్తం పన్ను 11శాతం అవుతుంది. గతంలో కస్టమ్స్ సుంకం పదిశాతంగా ఉండేది. అగ్రిసెస్‌తో కలిపి 15 శాతం సుంకం చెల్లించాల్సి వచ్చేది. తాజా సవరణతో బంగారంపై చెల్లించేపన్ను 11శాతానికి తగ్గింది. అగ్రిసెస్‌లో ఎలాంటి మార్పురాలేదు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం,ఇరిడియం వంటి విలువైన ఖనిజాలపై 15.4శాతంనుంచి 6.4శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతోభారత్‌నుంచి పసిడి ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి. పసిడిపై బడ్జెట్ ఎఫెక్స్‌కూడా వెంటనే చూపించింది. మంగళవారంమ ధ్యాహ్నానికి ఎంసిఎక్స్‌లో పదిగ్రాముల బంగారంధర ఒకదశలో నాలుగువేలు తగ్గి 68,500కిచేరింది వెండి కూడా కిలో 2500 తగ్గి 84,275 రూపాయలవద్దట్రేడ్ అయింది. బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకం తగ్గింపుతోబులియన్ మారెనకట్‌లోనూ బంగారం వెండిధరలు తగ్గుముఖంపట్టాయి. బడ్జెట్‌కు ముందు పదిగ్రాముల బంగారం 75,550 రూపాయలుగా ఉంటే బడ్జెట్ తర్వాత 71,060కి పడిపోయింది. అంటే నాలుగు వేల రూపాయలు పైగా క్షీణించింది. అటు వెండిసైతం కిలోకు రూ.91,500కి చేరింది. బడ్జెట్ తర్వాత 87500కిచేరింది.

# మోడీ, నిర్మలమ్మకు ధన్యవాదాలు

>> బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యే సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్- బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్,బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఏపీ కేంద్ర బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్,అందుకు ప్రోత్సహించిన ప్రధాని నరేంద్రమోడీకి వేర్వేరు ప్రకటనల్లో ధన్యవాదాలు తెలిపారు.

## అమరావతికి రూ. 15 వేల కోట్ల సాయం ప్రకటించిన నిర్మలమ్మ

**విజయవాడ, జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కాలం నుంచి రాజధాని అభివృద్ధికి నిధుల విషయంలో ఎదురు చూపులు చూస్తున్న ఏపికి కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఊరట లభించింది.రాష్ట్ర విభజన తర్వాత గత వైఎస్ఆర్సీపీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అనుహ్యంగా మంచికబురు చెప్పారు.ఏపీలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ఉత్సాహానిచ్చారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో ఏపికి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలాచూస్తాం"అని భరోసా నిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులుఇస్తామని తెలిపారు.మొత్తానికి నిర్మలమ్మ తన మెట్టినింటికి లాంటి ఆంధ్రాకు న్యాయం చేసారని పలువురు రాజకీయవేత్తలు వ్యాఖ్యానించారు. ఆర్థిక మంత్రి నిర్మలమ్మ తన మెట్టినింటిబారంటి ఆంధ్రాకు న్యాయం చేసారని పలువురు రాజకీయ వేత్తలు వ్యాఖ్యానించారు. ఆర్థికమంత్రి తెలుగు కడలు, గతంలో బడ్జెట్ సమయంలో ఆమె మెట్టినింటికి తగిన న్యాయం చేయలేదనే విమర్శలున్నాయి.

## 2వ ప్రమాద హెచ్చరికను దాటి గోదావరి ప్రవాహం

### ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద సందర్శకుల తాకిడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 23, (ప్రభాతవార్త) :** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి నది 2వ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తోంది. వరద ప్రవాహాన్ని చూసేందుకు ఆనకట్ట వద్ద సందర్శకుల తాకిడి అధికమవుతోంది.. ధవళేశ్వరం సిఐ వినయ్‌మోహన్ అప్రమత్తంగా ఉంటూ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 14.80 అడుగుల నీటిమట్టం నమోదై ఇంకా పెరుగుతూ వస్తోంది.గోదావరి ఎగువ భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక 51.60 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. గోదావరి ప్రవాహం బ్యారేజీ వద్ద 13,57,770 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తోంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 204857
2nd Prize Rs.7000/- 62574
3rd Prize Rs.3500/-
01566 09154 16180 26140 26584
27984 28119 52511 62375 91947
4th Prize Rs.200/-
0643 1605 3466 4878 5259
6376 8023 8426 8606 8890
5th Prize Rs.100/-
0488 0567 1580 1648 3170
4892 6060 7296 7353 9554
6th Prize Rs.50/-
0094 1784 3632 5697 7713 8916
0113 1810 3677 6112 7736 8968
0195 2051 3818 6156 7846 9146
0202 2208 3829 6276 7940 9212
0441 2288 3945 6409 8116 9263
0472 2319 4353 6431 8169 9335
0499 2320 4361 6447 8196 9428
0717 2347 4448 6588 8286 9557
0906 2397 4876 6670 8381 9608
0962 2755 4981 6718 8472 9685
1164 2858 5092 6857 8512 9748
1190 2881 5347 6888 8589 9764
1352 2939 5378 6997 8657 9827
1626 3161 5405 7096 8731 9949
1696 3415 5642 7132 8789 9977
1706 3500 5651 7187 8796
1708 3562 5666 7628 8910

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 057001
2nd Prize Rs.7000/- 30955
3rd Prize Rs.3500/-
05751 19108 20712 23001 29909
31971 47904 60483 65204 73629
4th Prize Rs.200/-
0095 0273 1732 2138 3040
3881 5011 5653 6090 8242
5th Prize Rs.100/-
0218 0767 3304 3921 4569
4834 5382 7115 8532 9581
6th Prize Rs.50/-
0008 1699 3628 5300 7159 8653
0027 1730 3661 5310 7259 8720
0042 1860 3756 5380 7307 8773
0152 1917 3849 5494 7347 8821
0188 2010 4027 5763 7380 8846
0341 2039 4106 5895 7439 8881
0384 2066 4138 6043 7599 8945
0421 2067 4196 6046 7616 8974
0542 2134 4367 6083 7824 9131
0558 2237 4372 6133 8146 9264
0634 2522 4404 6216 8176 9335
0774 2632 4645 6620 8317 9599
0830 2713 4665 6795 8343 9850
0963 3046 4939 6807 8425 9892
1598 3233 4960 6869 8463 9916
1624 3419 5077 7068 8471
1633 3497 5089 7146 8596

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 863328
2nd Prize Rs.7000/- 15271
3rd Prize Rs.3500/-
14334 24451 32475 33503 41805
56930 72421 76705 91912 97604
4th Prize Rs.200/-
0504 0881 1548 2464 4916
5594 7209 7315 8361 9965
5th Prize Rs.100/-
0405 0785 1187 1196 2198
3835 3900 4528 5992 8476
6th Prize Rs.50/-
0063 1785 2923 4777 6573 7825
0436 1836 2959 4851 6672 7896
0567 1907 3022 5301 6711 8046
0580 1938 3031 5664 6772 8049
0927 2030 3275 5719 6786 8281
0941 2057 3628 5752 6787 8303
0996 2069 3642 5821 6906 8364
1012 2083 3665 5861 7007 8649
1016 2110 3675 6065 7259 8811
1050 2173 3898 6096 7313 9250
1074 2195 3975 6121 7389 9259
1153 2442 4060 6137 7404 9276
1174 2538 4302 6223 7602 9290
1280 2623 4509 6282 7648 9588
1410 2674 4584 6439 7721 9593
1582 2709 4653 6451 7741
1625 2875 4742 6524 7819

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 675513
2nd Prize Rs.7000/- 25272
3rd Prize Rs.3500/-
11889 14955 20151 26173 36252
44331 46732 56434 69146 78414
4th Prize Rs.200/-
0260 2805 4508 4618 5634
6627 6737 6787 7180 8632
5th Prize Rs.100/-
0110 0510 0577 4655 5117
5161 6943 7632 7712 9454
6th Prize Rs.50/-
0041 1193 2911 4895 6624 8461
0042 1217 3129 4915 6701 8490
0211 1417 3208 5148 6944 8614
0216 1437 3379 5312 7011 8631
0296 1445 3403 5447 7303 8792
0363 1455 3453 5743 7360 8901
0396 1465 3694 5813 7491 9334
0488 1946 3969 5821 7499 9387
0517 1958 4112 5862 7585 9399
0647 2026 4241 5922 7596 9664
0649 2039 4269 5966 7646 9668
0666 2093 4304 5971 7866 9823
0737 2344 4313 5987 7926 9835
0848 2523 4449 6128 8086 9867
0937 2649 4473 6158 8164 9881
0940 2712 4648 6398 8299
1167 2910 4687 6405 8443

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 831549
2nd Prize Rs.7000/- 86608
3rd Prize Rs.3500/-
18267 29180 29977 42842 53612
64419 75270 75643 97257 97948
4th Prize Rs.200/-
0327 4093 4370 4490 5224
7555 8231 8960 9326 9440
5th Prize Rs.100/-
0559 2178 2292 2565 3224
5352 5562 7697 9008 9050
6th Prize Rs.50/-
0004 2165 3779 5622 6927 8400
0257 2307 4025 5692 6937 8438
0407 2348 4061 5852 7175 8477
0477 2697 4119 5869 7232 8527
0541 2712 4168 6068 7272 8563
0832 2806 4231 6071 7278 8603
1216 3162 4361 6214 7300 8836
1245 3165 4379 6272 7418 8902
1319 3257 4430 6290 7434 8974
1451 3303 4556 6420 7435 9081
1616 3390 4576 6427 7450 9212
1715 3425 4710 6429 7460 9285
1820 3541 4742 6536 7497 9344
1883 3644 4975 6598 7804 9381
1927 3728 5198 6704 7979 9677
2024 3738 5363 6710 8277
2091 3770 5442 6712 8368

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 139917
2nd Prize Rs.7000/- 74722
3rd Prize Rs.3500/-
17572 28512 39254 41249 41473
52156 63527 85239 96458 96990
4th Prize Rs.200/-
1116 3377 4627 5070 5867
6938 7315 8461 8807 9826
5th Prize Rs.100/-
0641 1131 2624 3571 3586
5278 5907 6460 9296 9340
6th Prize Rs.50/-
0201 1824 3120 5251 7163 8862
0237 1851 3160 5253 7201 8947
0252 2506 3265 5304 7348 8994
0443 2519 3334 5415 7428 9057
0468 2526 3472 5470 7446 9129
0482 2536 3608 5544 7544 9282
0606 2595 3638 5760 7558 9320
0655 2636 3858 6001 7637 9339
0697 2656 3883 6259 7756 9368
0776 2678 4411 6262 7821 9640
0968 2705 4546 6413 7837 9664
1001 2772 4638 6437 7874 9736
1038 2827 4839 6553 8052 9901
1370 2922 4870 6687 8156 9951
1379 2948 4938 6774 8177 9989
1395 3087 4982 6996 8192
1480 3109 5076 7162 8679

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 398899
2nd Prize Rs.7000/- 65912
3rd Prize Rs.3500/-
01467 03273 10246 15983 16441
46963 52967 61517 87411 92486
4th Prize Rs.200/-
0660 0893 4543 4760 6394
6843 6861 7247 8407 9286
5th Prize Rs.100/-
0245 0450 0836 1703 3358
5244 5694 7090 7111 8832
6th Prize Rs.50/-
0111 1726 2933 4618 7312 8721
0426 1790 3009 5132 7373 8773
0703 1835 3040 5194 7413 8849
0743 1851 3077 5541 7537 8874
0883 1884 3120 5693 7551 8939
0886 1959 3136 5700 7573 8963
0906 2068 3201 5891 7587 9057
1043 2099 3256 5936 7599 9212
1065 2154 3374 6000 7646 9218
1130 2162 3462 6017 7710 9382
1180 2165 3613 6023 7845 9460
1215 2292 3634 6074 7864 9535
1376 2422 3645 6540 8144 9580
1409 2466 3751 6659 8551 9866
1436 2540 3923 6793 8587 9997
1531 2633 4142 7282 8627
1701 2642 4578 7292 8639

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 361947
2nd Prize Rs.7000/- 62405
3rd Prize Rs.3500/-
00401 21996 27003 28973 34077
66925 70204 70821 75125 97432
4th Prize Rs.200/-
0727 0871 2571 3390 4183
4414 4577 4853 5054 5134
5th Prize Rs.100/-
0119 0300 1469 3126 4766
5442 5685 7382 7581 8059
6th Prize Rs.50/-
0014 1197 3581 4733 7120 8793
0122 1557 3583 4858 7128 8832
0135 1607 3664 4877 7156 8866
0175 1638 3812 4956 7260 9007
0213 1653 3858 5187 7316 9038
0221 1753 3900 5248 7394 9070
0243 1858 3925 5392 7529 9157
0399 1891 4085 5541 7638 9222
0421 1985 4106 5611 7997 9412
0596 2068 4256 5654 8046 9849
0607 2374 4315 5780 8194 9869
0735 2460 4344 5811 8202 9917
0744 2773 4391 6190 8356 9941
0762 3167 4451 6197 8414 9945
0809 3481 4473 6340 8568 9959
1035 3502 4488 6512 8675
1179 3580 4530 7078 8742

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 172129
2nd Prize Rs.7000/- 84733
3rd Prize Rs.3500/-
00306 25058 39489 39528 49513
55496 63398 73479 85509 87809
4th Prize Rs.200/-
0499 0931 1205 3024 3262
3594 5908 6586 6928 7898
5th Prize Rs.100/-
0525 0685 1607 4379 6195
8233 8459 8647 8770 9104
6th Prize Rs.50/-
0017 1861 3869 6272 7533 8784
0082 1915 3912 6497 7557 8899
0088 1941 3983 6635 7677 8957
0157 2056 4088 6757 7695 9077
0199 2120 4124 6859 7760 9275
0372 2179 4558 6865 7966 9296
0445 2617 4649 6934 8011 9536
0486 2753 4743 6935 8128 9545
0752 2829 5166 6957 8143 9554
0831 2927 5226 7160 8247 9558
0851 3245 5291 7312 8367 9606
0908 3321 5659 7329 8368 9680
0987 3401 5765 7372 8410 9762
0999 3694 6093 7416 8531 9793
1206 3777 6106 7424 8737 9939
1321 3815 6149 7426 8751
1511 3824 6161 7493 8767

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 556415
2nd Prize Rs.7000/- 45411
3rd Prize Rs.3500/-
04026 14414 25617 50730 56128
69515 70131 72878 75133 88095
4th Prize Rs.200/-
0059 0186 0253 0401 0703
4099 4792 4872 7431 9280
5th Prize Rs.100/-
0395 1533 1887 2080 3250
3825 5180 5183 6921 9007
6th Prize Rs.50/-
0021 1132 2610 4064 5640 8179
0112 1145 2617 4125 5775 8268
0120 1240 2716 4128 5785 8342
0125 1400 2733 4142 5842 8346
0165 1410 2929 4180 5995 8432
0179 1575 2950 4264 6203 8668
0214 1592 2973 4321 6259 8802
0247 1776 3100 4361 6516 8940
0306 1842 3187 4367 6857 9235
0345 1866 3486 4537 6904 9261
0471 1989 3497 4770 7091 9416
0557 2137 3528 4829 7268 9471
0706 2165 3585 4906 7376 9499
0733 2210 3669 5161 7470 9584
0983 2351 3708 5173 7479 9590
1006 2566 3756 5363 7483
1113 2600 4061 5588 8127

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:23/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 854468
2nd Prize Rs.1000000/- 947849
3rd Prize Rs.7000/- 02749
4th Prize Rs.3500/-
24345 24809 34155 42781 46149
48285 56688 58357 63708 85798
5th Prize Rs.200/-
1268 3911 4528 4572 6139
6451 6627 7571 8016 9432
6th Prize Rs.100/-
0572 1281 1928 1981 2982
3777 4016 6274 6284 8080
7th Prize Rs.50/-
065 151 258 352 445
516 606 787 838 972
8st Prize Rs.100000/- 854468
9st Prize Rs. 50000/- 54468
10st Prize Rs. 30000/- 4468
11st Prize Rs. 1000/- 468
12st Prize Rs. 100/- 68
13st Prize Rs. 10/- 8

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 375745
2nd Prize Rs.1000000/- 146624
3rd Prize Rs.7000/- 01317
4th Prize Rs.3500/-
00662 05702 08822 11565 22471
22582 30021 68167 72549 88002
5th Prize Rs.200/-
0107 0730 0745 0834 3334
3854 4308 6197 7121 8639
6th Prize Rs.100/-
0729 0909 1790 2415 5340
5489 6285 8750 9543 9824
7th Prize Rs.50/-
090 179 247 364 485
563 644 728 816 925
8st Prize Rs.100000/- 375745
9st Prize Rs. 50000/- 75745
10st Prize Rs. 30000/- 5745
11st Prize Rs. 1000/- 745
12st Prize Rs. 100/- 45
13st Prize Rs. 10/- 5


## అసెంబ్లీ సమావేశాల్లో రసవత్తరంగా

# ప్రశ్నోత్తరాల సమయం

### ల్యాండ్‌టైటిలింగ్ రద్దు, ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరుమార్పు బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ,జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాల్లో మంగళవారం ప్రశ్నోత్తరాలు.జీరో ఓవర్‌లు రసవత్తరంగా సాగాయి.రెండో రోజు ఎపి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండో రోజున అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలతో పాటు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టిందడి.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు, హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరు మార్చేలా సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చ ఈ సమావేశాల్లో చోటు చేసుకున్నాయి. ప్రశ్నోత్తరాల సమయం ఒకరకంగా ఆసక్తికరంగా సాగింది.అధికార పక్షసభ్యులే విపక్షాల సభ్యులు మాదిరిగా ఆయా మంత్రులను నిలదీసారు.గ్రూపు 1 పరీక్ష అక్రమాలపై గత ప్రభుత్వ తీరును ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తప్పు బట్టారు. గ్రూపు-1 పోస్టుల భర్తీ నియామక పరీక్షపై అసెంబ్లీలో ప్రశ్నించారు. ఎపిపిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణకు ధూళిపాళ్ల డిమాండ్ చేశారు. సభ్యుల సూచనల మేరకు సిబిఐ విచారణను పరిశీలిస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గ్రూపు 1 పోస్టుల భర్తీ విషయంలో రూ.300కోట్లు అవినీతి జరిగిందని ఎపిపిఎస్సీ అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఈ విషయంపై అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగింది నిజమేనని దీనిపై కోర్టులో విచారణ జరుగుతోందన్నారు. మాన్యువల్ మూల్యాంకనం కాకుండా డిజిటల్ మూల్యాంకనం చేశారని చెప్పారు. దీనిపై అభ్యర్థులు కోర్టుకు వెళ్లారన్నారు. గ్రూపు 1 అక్రమాలపై ప్రభుత్వం కూడా విచారణ కమిటి వేసిందన్నారు. ఆగస్ట్ 31 లోగా నివేదిక వస్తుందని నివేదిక వచ్చిన తర్వాత సభ్యుల కోరిన విధంగా సిబిఐ విచారణపై పరిశీలిస్తామని మంత్రి తెలిపారు.ఈ సందర్భంలో సభలో ప్రతిపక్షం లేనందున తామే ప్రభుత్వాన్ని కొన్ని అంశాలు సూటిగా అడుగుతున్నామని కొందరు సభ్యులు వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై అందరు స్పందించాలని,దీనికి అధికార,విపక్షాలనే వ్యత్యాసం ఉండదని స్పీకరు అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు.సభలో వైకాంగ్రెస్ పార్టీ సభాపక్ష నేతగా వైఎస్ జగన్ ఎన్నికైనట్టు ఆ పార్టీ తమకు లేఖ రాసిందని స్పీకరు తెలిపారు.

సభలో లేని వారి ప్రస్తావన,విపక్షంకుడా లేని పార్టీకి నాయకుడు ఏమిటీ అని కొందరు ఎంఎల్ఎలు వ్యాఖ్యానించారు. ఎంఎల్ఎలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌రెడ్డి, వి.విరుపాక్షి తదితరులు గ్రామ వాలంటీర్ల వ్యవస్థపై వేసిన ప్రశ్నలు సభలో స్పీకరు చదివారు.దీనిపై స్పందించిన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి రాష్ట్రంలో గ్రామవాలంటరీ వ్యవస్థ కొనసాగుతుందని,వారి గౌరవ వేతనం పెంచుతామని,త్వరలోనే ఇందుకు సంబంధించిన విధాన నిర్ణయం ఒటుందని తెలిపారు.వేకెన్సీ రిజర్వు ఇన్‌స్పెక్టర్లు విధుల నిర్వహణపై బిజెపి సభ్యులు విజయ కుమార్‌రాజు పెన్మెత్స విష్ణుకుమార్‌రాజు, గ్రూప్- పరీక్షలపై గోరంట్లబుచ్చయ్య చౌదరి, విశాఖలో భూగర్భ మురుగునీటి వ్యవస్థపై జనసేన ఎంఎల్ఏ వంశీకృష్ణ, ఎస్‌సి ఉపప్రణాళికపై బూర్ల రామాంజనేయులు, తంగిరాల సౌమ్య, సొంగా రోహన్‌కుమార్, వర్లకుమార్ రాజాలు ప్రశ్నించారు. గతంలో సిఎం చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్ని పునః ప్రారంభిస్తామని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీబాల వీరాంజనేయ స్వామితెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ఎంఎల్ఏలు కందుల నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేగశన నరేంద్రవర్మరాజు,విభజన హామీలపై ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు అడిగిన ప్రశ్నలకు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బదులిచ్చారు. తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణపై కాలవ శ్రీనివాసులు తదితరులు ప్రశ్నించారు.సభలో వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏలు రానందున వారి ప్రశ్నలకు లిఖితపూర్వక బదులను ఆయా మంత్రుల పేషీల నుంచి అందుతాయని స్పీకరు అయ్యన్నపాత్రుడు తెలిపారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఆరోగ్య వర్సిటీ పేరు మార్పు బిల్లులకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఏపీ ప్రభుత్వం రెండు కీలక బిల్లులను శాసనసభ ముందుకు తీసుకొచ్చింది.

ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టగా, ఆరోగ్యవర్సిటీ పేరు మార్పు బిల్లును ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విజయవాడలోని ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించారు. ఈ బిల్లులను సభ్యులు ఆమోదిస్తున్నారా అందరు అవునన్గానే, ఎవ్వరు వ్యతిరేకించే వారు లేరుగా అని స్పీకరు అయ్యన్న పాత్రుడు వారిని అడిగారు. కాదు అనంగా అంటూ సభ్యులు వ్యాఖ్యానించారు. అయితేసరే,అవును, అవును, ఆమోదించబడ్డా యంటూ స్పీకరు బిగ్గరగా అన్నారు.ఒక్క ఆంగ్ల పదం కూడా వాడకుండా బిల్లులు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించడాన్ని సభ్యులు అభినందించారు. సభలో స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు.జీరో అవర్ సందర్భం లోను చాలా హుందాగా ప్రవర్తించారు.

# ప్రతిపక్షహోదా రాని ఓటమిని ప్రజలు జగన్‌కు కట్టబెట్టారు

## మంత్రి నారా లోకేష్

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్టు లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 50 రోజుల ప్రభుత్వంలో మేం భయంతో ఉండటం కాదు.. ప్రజల పట్ల రాష్ట్రం పట్ల బాధ్యతతో ఉన్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. మీరే ఇంకా భ్రమల్లో ఉన్నారని తెలుసుకోండి..అని లోకేష్ వ్యాఖ్యానించారు. మీ మాటల్లో, చేష్టల్లో, కుట్రల్లో అడుగడుగునా అధికారం దూరం అయ్యిందనే మీ బాధ కన్పిస్తోందన్నారు. అక్రమార్జన ఆగిపోయిందనే ఆవేదన కన్పిస్తోందని మంత్రి లోకేష్ అన్నారు. ఉనికి చాటుకోలేకపోతున్నామనే నిస్పృహ మీలో కన్పిస్తోంది..అంటూ లోకేష్ కామెంట్ చేశారు. అక్రమార్జన పండటం లేదనే ఫ్రస్టేషన్ కన్పిస్తోందని, ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉక్రోసం కన్పిస్తోందని అన్నారు. ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయి ఓటమిని ప్రజలు కట్టబెట్టారన్నారు. దానికికారణాలు ఇప్పటికైనా తెలుసుకోండి జగన్ ..అని అన్నారు. వాస్తవాలు అంగీకరించండి , 'తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు' అన్న చందంగా ఉంటే మొన్న ఎన్నికల్లో 151లో 5 మాయం అయ్యిందని, ఇపుడు 11లో ఒకటి మాయం అవుతుందన్నారు. శిశుపాలుడు ఎవరో?..ఎవరి పాపం పండిందో;? మొన్న ప్రజలే తేల్చిచెప్పారన్నారు. అయిదేళ్లపాటు మీరు సాగించిన విధ్వంసాన్ని 50 రోజుల్లోనే మా 'కూటమి' ప్రభుత్వం తుడిచెయ్యలేదంటూ మీరు చేసే విషప్రచారం ప్రజామోదం పొందదు..అని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు. ఇక భయం గురించి అంటారా?.. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించిన మాకెందుకు భయం? అని అన్నారు. ఎవరిని చూసి భయం? అని నిలదీశారు. మీ తీరు చూస్తుంటే ..మొన్నటి ఓటమి భయం మిమ్మల్ని తీవ్రంగా వెంటాడుతున్నట్టు స్పష్టంగా కన్పిస్తోందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# గ్రామాలను ముంచెత్తుతున్న గోదావరి


నీటమునిగిన శ్రీరామగిరి గ్రామం

**చింతూరు జూలై 23 ప్రభాతవార్త** గోదావరి-శబరినదుల ఉగ్రరూపందాల్చటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోయింది.గోదావరిలో వరద ఉధృతికి ,శబరి నది ఉగ్రరూపం తోడుకావటంతో లోతట్టు గ్రామాలు జలమయం అయ్యాయి.గత ఐదురోజులుగా ముంపు గ్రామాల్లో పరిస్థితి భయానకంగా మారింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మంగళవారం మధ్యాహ్నానికి 52 అడుగులకు దగ్గరగా చేరి క్రమంగా తగ్గుతుంది.చింతూరు వద్ద శబరి నది క్రమ క్రమంగా పెరుగుతూ 42 అడుగులకు చేరింది.రెండు నదులు పోటెత్తటంతో లోతట్టు గ్రామాలు నీటమునిగాయి.వి.ఆర్.పురం మండలంలోని శ్రీరామగిరి, పోచవరం, ఒడ్డు గూడెం,కూనవరం మండలంలోని శబరికొత్త గూడెం, కూవరం మండల కేంద్రం లోని చేపల వీధి, సినిమాహాల్ ప్రాంతం నీటమునగా, కూనవరం మండల కేంద్రం నుంచి వి.ఆర్.పురం మండలా కేంద్రాన్ని కలిపే శబరి నదిపై ప్రధాన వంతెన మరో రెండు అడుగులు వరద పెరిగితే మునిగిపోయే పరిస్థితి.చింతూరు మండలంలోని ఎజి కొడేరుగుంపు గ్రామాల్లో వరదనీరు ఇళ్ళలోకి చేరింది.వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.రహదారులన్ని నీటమునగటంతో యన్.డి.ఆర్.యఫ్,యన్.డి.ఆర్.యఫ్,రెడ్ క్రాస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళలని,పునారావాస కేంద్రాల్లో తలదాచుకోవాలని అధికారులు,రెవెన్యూ పోలీసుశాఖల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రహదారులన్ని జలమయం కావటంతో పాటు చింతూరు ,కూనవరం,వి.ఆర్.పురం,ఎటపాడ మండలాను కలిపే అన్ని రహదారులు నీట మునిగాయి.భద్రచలం వద్ద కరట్ట నిర్మాణంలో ఉండటంతో ముంపు మండలాలతో పాటు ఛత్తీస్ఘడ్,ఒరిస్సా లను భద్రాచలంతో కలిపే జాతీయ రహదారి(యన్.హెచ్.30)ని తత్కాలికంగా మూసివేశారు . గత మూడు రోజులుగా

### ముంపు గ్రామాలను ఖాళీచేయిస్తున్న అధికారులు

### పునారావాస కేంద్రాలకు తరలిరావాలని ఆదేశాలు

### రంగంలోకి దిగిన ఎన్.డి.ఆర్.ఎఫ్-ఎస్.డి.ఆర్.ఎఫ్-రెడ్ క్రాస్

యన్.హెచ్.30,యన్.హెచ్.326 వరదనీటిలో మునిగి పోవటంతో వందలాది లారీలు ,బస్సులు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయి. ముందుకుపోయే మార్గం లేక,,వెనక్కు వెళ్ళే దారిలేక వందలాది మంది ప్రజలు రోడ్లపై బిక్కు బిక్కు మంటున్నారు.మంళవారం వర్షం కూడా కాస్త శాంతించటంతో అధికారులు పడవలు, లాంచిల ద్వారా సహాయకసామాగ్రిని తరలిస్తున్నారు. మొత్తం నాలుగు మండలాల్లో గోదావరి, శబరి వరదల కారణంగా 177 గ్రామాలు వరద ప్రభావానికి గురవుతాయని గుర్తించిన అధికారులు ఇప్పటికే 149 పునారావసకేంద్రాలను సిద్దంగా ఉంచారు.కొన్ని చోట్ల ముంపు గ్రామాల ప్రజలు పునారావ కేంద్రాలకు తరలివెళ్ళగా కొన్ని చోట్ల ఎగువ ప్రాంతాల్లో తాత్కలిక గూడారాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇప్పటికే ఐదు రోజులుగా వరద భయం వెంటాడుతుండటంతో ముంపు మండలాల్లో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు ప్రాజెక్టులు నిండుకులా ఉండటంతో ,ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఆగష్టు నెలలో ఎలాంటి పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందో అనే ఆందోళన మొదలైంది.16 ఆగష్టు 1986లో భద్రాచలం వద్ద


పడవలపై గ్రామాలకు ఐఎయస్ అధికారులు

గోదావరికి అత్యధిక వరద 75.6 అడుగుల మేర వరద వచ్చి దాదాపు 27.02లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది.అప్పుడు పోలవరం బ్యాక్ వాటర్ లేదు.పైన కాళేశ్వరం,మేడిగడ్డ లేవు.ఇప్పుడు పైన ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తుంటె ,దిగువన పొలవరం ఎగపోటుతో జరుగుతున్న పరిణామాలు,వాతవరణ శాఖ హెచ్చరికలు, అధికంగా నమోదు అవుతున్న వర్షపాతం, 2022లో భద్రాచలం వద్ద 71.3 అడుగుల మేర వచ్చిన వరద అప్పటి గోదావరి వరద సృష్టించిన వరద భీభత్సంతో ఆ భయం ఇంకా ముంపు మండలాల ప్రజల కళ్ళలోనే కనిపిస్తుంది. ఇటువంటి భయాలతో ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటూనే కాలం వెళ్ళదీసినా ఈ పరిస్థితి సెప్టెంబర్ చివర వరకు ఉండే అవకాశం ఉంది.వరదలు వస్తె చేతిలో పనిఉండదు.

చిల్లి గవ్వ సంపాదన ఉండదు.ఎక్కడికి వెళ్ళటానికి ఉండదు.నిత్యం భయంతో బిక్కు బిక్కు మంటూ గడపాల్సిన పరిస్థితి.ఎంత మంది ప్రభుత్వ అధికారులు ఉన్నా,ఎన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నా గూడుచేదురుతున్న లక్షమందికి పూర్తి స్థాయిలో న్యాయం చేసే పరిస్థితి లేదు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సౌకర్యవంతంగా సేవలు

### - కల్యాణకట్టలో శుభ్రతపై ఇఒ శ్యామలరావు తనిఖీ



**తిరుమల,జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా తలనీలాలు తీసే కల్యాణకట్టలో సదుపాయాలు కల్పించాలని, ఎప్పటకప్పుడు శుభ్రతపై చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. కల్యాణకట్టలో క్షురకులు తలనీలాలు తీసిన తరువాత అక్కడ పడిన వెంట్రుకలను, తడి లేకుండా చూడాలన్నారు. కాలువల్లో ఎలాంటి చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని, అక్కడ భక్తులకు వేడినీరు. కొళాయిలు బాగుండాలని అన్నారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ గౌతమి, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, కల్యాణకట్ట అదికారులతో కలసి తనిఖీలు చేశారు. క్షురకులు భక్తులతో వ్యవహరిస్తున్నతీరు, భక్తితో తలనీలాలు తీయాలని సూచించారు.

## పద్మావతి అమ్మవారి సేవలో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల, జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని మంగళవారం సాయంత్రం తెలంగాణా, జార్ఖండ్ రాష్ట్రాల గవర్నర్ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆయనకు పద్మావతిఅమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్,ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్‌కు బిజెపి నాయకులు గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మల్లారపు రవిప్రసాద్, సుబ్రమణ్యంయాదవ్, దీపక్‌యాదవ్, జయంత్‌కుమార్, మణి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లాను కేంద్రం వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటం పట్ల నేతల హర్షం

### -సిఎం చంద్రబాబును కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు


మంగళవారం సిఎంను కలిసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చటంపై జిల్లా మంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాజంనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు.

# సబ్‌కలెక్టరేట్‌లో కాలిన ఫైల్స్‌పై సిఐడి దర్యాప్తు

### పోలీసుల అదుపులో రెవెన్యూశాఖ కీలక అధికారులు, వేర్వేరుగా అనుమానితుల విచారణ, సెల్‌ఫోన్లు, కాలిన ఫైల్స్ సీజ్

**మదనపల్లె, జులై 23 ప్రభాతవార్త :** అన్నమయ్యజిల్లా మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చోటు చేసుకొన్న అగ్ని ప్రమాదంలో కీలకమైన డాక్యుమెంట్లు, రికార్డులు, కంప్యూటర్లు దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రెండవ రోజు మంగళవారం సిఐడి ఛీఫ్ రవిశంకర్ అయాన్నర్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఈ దర్యాప్తులో సబ్‌కలెక్టరేట్‌లో గతంలో విధులు నిర్వహించిన ఆర్డీఓ ఎంఎస్.మురళి, ప్రస్తుత ఆర్డీఓగా ఉన్న హరిప్రసాద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. దీంతో పాటు సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏ విభాగానికి సంబంధించి విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్‌ను, కిందిస్థాయి సిబ్బందిని అదుపులోకి తీసుకొని వేర్వేరుగా విచారణ చేపడుతున్నారు. వీరు వినియోగిస్తున్న సెల్‌ఫోన్లు సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా అగ్నిప్రమాదంలో అరకొరగా కాలిన డాక్యుమెంట్లును క్షుణ్ణంగా పరిశీలించి సీజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఏఎస్‌పి రాజ్‌కమల్ ఆధ్వర్యంలో పోలీసులు వివిధ బృందాలుగా ఏర్పడి అగ్ని ప్రమాదానికి బాధ్యులుగా పేర్కొంటున్నవారిని వేర్వేరు చోట్ల ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, డిఆర్ఓ సత్యనారాయణ, రాజంపేట ఆర్డీఓ మోహన్‌రావులు వేర్వేరుగా మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ అధికారులను ముమ్మరంగా విచారణ చేపడుతున్నారు. మదనపల్లె డివిజన్ పరిధిలోని 22-ఏ విభాగానికి సంబంధించిన భూములు, డికేటి భూముల వివరాలు, ఇటీవల కబ్జాలకు



గురైన భూముల వివరాలు, ఎన్ఓసి ఇచ్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అగ్ని ప్రమాద ఘటనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందంటూ పలు ఆరోపణలు రావడంపైన సిఐడి అధికారులు ఆ కోణంవైపు కూడా ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆయన ప్రధాన అనుచరునిగా మదనపల్లెలో ఉంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. వారి స్వగృహంలో ఉన్న కీలక డాక్యుమెంట్లు కూడా స్వాధీనంచేసుకొంటున్నట్లు తెలిసింది. మాధవరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారన్న వార్త డివిజన్ పరిధిలో దావాలంగా వ్యాపించడంతో వైకాపా కీలక నేతల్లోనూ,రెవెన్యూ అధికారుల్లో భయాందోళనల నెలకొంది. మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదంపై స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకొని సీరియస్ కావడంపట్ల ఈ ఘటనపై నిగ్గు తేల్చేందుకు సిఐడి, పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు ముమ్మరంగా దర్యాప్తులు చేపడుతున్నారు. డిఎస్‌పి కార్యాలయంలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిసింది. కోట్లాది రుపాయల భూములకు సంబంధించి కీలకమైన డాక్యుమెంట్లు అగ్నికి ఆహుతి కావడం పట్ల ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ ప్రమాద ఘటనపై సిఐడి నిగ్గు తేల్చునున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా అగ్నిమాపక, ట్రాన్స్‌కో శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ అగ్నిప్రమాదంపై రెండు రోజులుగా సబ్‌కలెక్టరేట్‌లో దర్యాప్తు చేస్తున్నారు. అన్నమయ్య, చిత్తూరు, అనంతపురం జిల్లాలకు చెందిన కీలకమైన అధికారులు అందరూ ఈ దర్యాప్తులో నిమగ్నమై ఉన్నారు. దర్యాప్తు సమయంలో సబ్‌కలెక్టరేట్ లోకి మీడియాను అనుమతించలేదు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరు తహశీల్దార్ కార్యాలయంలో కూడా డిఎస్‌పి విష్ణురఘువీర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.

## విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

### సిఐ, ఎస్ఐలకు మెమోలు జారీ చేసి వివరణ కోరిన తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు

**పాకాల, జులై 23, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం టిడిపి, వైసిపి శ్రేణుల మధ్య జరిగిన ఘర్షణ సంఘటనలపై జిల్లా ఎస్పి సుబ్బరాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. సుబ్రమణ్యం రెడ్డిని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో ఎస్పీ సస్పెండ్ చేశారు. అదే విధంగా జరిగిన సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయకుండా విధులలో నిర్లక్ష్యం వహించిన పాకాల ఇన్చార్జి సిఐ ఏ. శ్రీరాముడు, ఎస్ఐలు ఎస్. ఇషాక్ భాష, ఆర్. లోకేష్ కుమార్‌లకు మెమో జారీ చేసి ఘటనపై తక్షణమే వివరణ ఇవ్వాలని ఎస్పీ కోరారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో సిబ్బంది వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యంగా నిర్లక్ష్యం జవాబుదారీతనం లోపిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పి సుబ్బరాయుడు హెచ్చరించారు.

## నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణ అదృశ్యం ఘటన విషాదాంతం

### - విజయవాడ ఏలూరు కాలువలో లభ్యమైన వెంకటరమణ మృతదేహం

**విజయవాడ.జూలై23,ప్రభాతవార్త ప్రతినిధి:** నరసాపురం ఎంపీడీవో వెంకట రమణారావు అదృశ్యం ఘటన విషాదాంతమైంది. ఆయన మృతదేహాన్ని విజయవాడలోని ఏలూరు కాలువలో లభ్యమైంది. మంగళవారం పోలీసులు ఈ విషయాన్ని స్పష్టం చేసారు. మధురానగర్ రైలు పైవంతెన వద్ద ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వెంకట రమణ శవాన్ని బయటకు తీశారు. ఎంపీడీవో అదృశ్యమై 8 రోజులు దాటినా ఆచూకీ తెలియలేదు. ఈ నెల 15న ఆయన మధురానగర్ రైలు వంతెన పైనుంచి ఏలూరు కాల్వలో దూకారు. దీనిపై గత వారం రోజులుగా ఎన్డీఆర్ఎఫ్ బలగాలు, పెనమలూరు పోలీసులు గాలింపు చేపట్టారు. ఏలూరు కాలువను పోలీసులు జల్లెడ పట్టారు. మధురానగర్ పైవంతెన పిల్లర్‌కు చిక్కుకున్న మృతదేహాన్ని గుర్తించారు. దూకిన ప్రదేశానికి కిలోమీటర్ దూరంలోనే శవం లభ్యమైంది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని చూసి ఎంపీడీవో కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. నరసాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న వెంకటరమణ రావు (వెంకటరమణ) విజయవాడ నగర శివారుల్లోని కానూరు మహాదేవపురం కాలనీలో నివాసముంటున్నారు. ఆయన సెలవు రోజుల్లో ఇంటికి వస్తుంటారు.ఈ నెల 10వ తేదినుంచి 20వ తారీఖు వరకు ఆయన సెలవు పెట్టి కానూరు వచ్చారు.ఈ నెల 15న మచిలీపట్టణంలో పని ఉందంటూ ఇంట్లో చెప్పి వెళ్ళారు. ఆ రోజు రాత్రి 10గంటలకు ఇంటికి ఫోన్ చేసి,తాను బందరులో ఉన్నానని తెలిపారు.రావడం ఆలస్యమవుతందని తెలి పారు. తరువాత ఆయన ఆచూకీ తెలియలేదు. ఆయన ఫోన్‌కుడా పనిచేయలేదు.,అర్థరాత్రి దాటాక " నా పుట్టిన రోజైన 16వ తేదీయే,నేను చనిపోయే రోజు కుడా,అందరు జాగ్రత్త" అని భార్యకు ఫోన్ మెసేజ్ పంపించారు.దాంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఈ నెల 16వ తేదిన పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు.వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రమణారావు వాహనం మచిలీపట్టణం రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు.దాంతో వారు విజయవాడ,మచిలీపట్టణం ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో అదృశ్యం వెనుక మాధవాయిపాలెం ఫెర్రీ రేవు పాటదారు రూ.లక్షలో బకాయిలు ఉండటమే కారణమంటున్నారు. నరసాపురం పరిధిలోని ఈ రేవుపై పంటు నిర్వహణలో నరసాపురం,బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినీటి పల్లి మండల పరిషత్తులకు భాగస్వామ్యం ఉంది. నిర్వహణ బాధ్యత నరసాపుకం అధికారులది, ఎన్నికల కోడ్ తరువాత ఈ రేవు నిర్వహణకు రెండుసార్లు నోటిఫికేషన్ ఇచ్చినా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో గతంలో ఏర్పాటైన జెపీసీ సమావేశమై ఏప్రిల్1 నుంచి రేవు నిర్వహణను గత పాటదారుకు రోజువారి చెల్లింపుల ప్రాతిపదికన అప్పగించింది. ఆయన రూ.54 లక్షలు బకాయిపడ్డారు.

# బాధితులకు బాసటగా.. సమస్యల పరిష్కారానికి తక్షణ పరిష్కారం

### -వెల్లువలా తరలివచ్చిన బాధితులు -'ప్రశ్నిస్తే కేసులు!..' అనేలా గతపాలన సాగింది: మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్య


మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**అమరావతి, జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రశ్నిస్తే చాలు.. కేసు.. ఎదురిస్తే దాడి ..అనేలా సాగిన జగన్‌రెడ్డి అరాచకాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని గనులు, భూగర్భ, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో టిడిపి సీనియర్ నాయకులు, జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో కలిసి నరపజాదర్బార్‌లో మంత్రి పాల్గొన్నారు. వందలాదిగా తరలివచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచక పాలనా బాధితులతో మాట్లాడారు. వారి నుంచి వినతులు స్వీకరించారు. ఎక్కువగా భూ ఆక్రమణలు, గనులు మైనింగ్ దోపిడీలపైనే ఫిర్యాదులు రావటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేవారు. తప్పులు చేసి తిరిగి కేసులు పెట్టినట్టు పలువురు బాధితులు పేర్కొనటంతో మంత్రి అధికారులతో మాట్లాడారు. భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం మత్స్యపురికి చెందిన మహిళ గల్ఫ్ దేశాల్లోని మస్కట్ ఉద్యోగం కోసం వెళ్లి గత ఏడాదిగా అక్కడే చిక్కుకుపోయింది. ఆమెను తిరిగి స్వస్థలానికి రప్పించేందుకు ఎన్నారై టిడిపి నేతలతో మాట్లాడి సమస్య వివరించారు. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లకు చెదిన కోమరగిరి శివమ్మ, రెండో కుమారుడిని ఆమె కోడలు తన ప్రియుడితో కలిసి హత్య చేయించింది. కేసు నమోదు చేయకుండా పోలీసులు తాత్సారం చేస్తుండటంతో పల్నాడు జిల్లా ఎస్పీతో మంత్రి మాట్లాడి కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆదేశించారు. పాలకొండ నియోజకవర్గం పరిధిలోని బామిని మండలి బాలేరు గ్రామ పంచాయతీలో వైసిపి నాయకులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఎపి నుంచి ఇసుక ఒడిసాకు తరలించి అమ్ముకుంటున్నారు. దాన్ని ప్రశ్నించినందుకు టిడిపి నాయకుడు గోవిందరావు అతని భార్య, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌కు విషయం వివరించి అక్రమ ఇసుక తరలింపు అడుకోవాలని, అక్రమల కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అదేసమయంలోన నామినేటెడ్ పదవులకోసం వచ్చిన పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే లేకుండఅపోయారాని, కానీ, సిఎం చంద్రబాబునాయుడు ఆలోచన ఎపుడూ ప్రజల కోసమేనని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. మంత్రులకు ఎన్నిప నులున్నా ప్రతిరోజూ పార్టీ కార్యా లయంలో అందుబాటులో ఉండా లని నిర్ణయించటం ప్రజల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. వచ్చిన వారిలో ఎక్కువ మంది అక్రమ కేసుల బాధితులే ఉన్నారన్నారు.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం - కార్యాలయం: యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ అవెన్యూ, అంధేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, చాకలా, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా పరిగణించడమైనది.
అందువలన **ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతోసహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే **IHFPL** చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/ అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం | ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం LNSRK0HL-02200013399 | రాజేశ్వర రావు సవిరి (రుణగ్రహీత) విజయలక్ష్మి సవిరి (సహ-రుణగ్రహీత) | 17-జులై-2024 | రూ.18,19,410/- (రూపాయలు పద్దెనిమిది లక్షల పంతొమ్మిది వేల నాలుగు వందల పది మాత్రమే) | శ్రీకాకుళం జిల్లా-532005, శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్, తోటపాలెం పంచాయతీ, దుప్పల వలస గ్రామం/బుధవారపు పేట గ్రామం, 244.44 చ.గజాలు లేదా 204.19 చ.మీటర్లలో 30.55 చ.గజాలు లేదా 25.43 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం అవిభాజ్య మరియు అనిర్దేశిత ప్లాట్ మొత్తం, S.నం.167/5, ప్లాట్ నం.51పై నిర్మించబడినది, Rr Abode-09 కామన్ కారిడార్ మరియు టు వీలర్ పార్కింగ్ కలుపుకొని సుమారు 950 చ.అడుగుల ఏరియా Adm ఫ్లాట్, 1వ అంతస్తు (స్టిల్ట్, G+2 భవనం) ఫ్లాట్ నం.F-1 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. ఫ్లాట్ సరిహద్దులు ఈ క్రింది విధంగా: **తూర్పు:** బహిరంగం, **పడమర:** బహిరంగం, **ఉత్తరం:** బహిరంగం, **దక్షిణం:** కామన్ కారిడార్. |

ప్రదేశం : శ్రీకాకుళం, A.P.
తేది : 24.07.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

24-7pg5.qxd:24-7pg5.qxd 1/1/02 6:22 AM Page 1





మంగళవారం పార్లమెంటు వెలుపల ఆర్థిక శాఖ అధికారులతో కలిసి బడ్జెట్‌ను చూపుతున్న మంత్రి నిర్మలా సీతారామన్

# రికార్డులు సృష్టించిన సీతారామన్

## వరుసగా ఏడుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ, జులై 23:** సార్వత్రిక ఎన్నికల తర్వాత మోడీ సర్కార్ తొలి బడ్జెట‌త్‌ను మంగళవారం ప్రవేశపెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ లోక్‌సభలో చదివి వినిపించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నిర్మలమ్మ పలు రికార్డులను బ్రేక్ చేశారు. వరుసగా ఏడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. ఆరుసార్లు లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపట్టిన మాజీ ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయ్ రికార్డును బ్రేక్ చేశారు.

ఇక చరిత్రలో సుదీర్ఘమైన బడ్జెట్ ప్రసంగాలు చేసిన మంత్రుల జాబితాలో ప్రముఖంగా నిలిచిన నిర్మలమ్మ.. ఈసారి తక్కువ సమయం లోనే తన ప్రసంగాన్ని ముగించారు. కేవలం 85 నిమిషాలు మాత్రమే బడ్జెట్‌ను చదివి వినిపించారు. ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన నిర్మలమ్మ గం. 12.25లకు ప్రసంగాన్ని ముగించారు.

ఇప్పటివరకూ నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో అతి తక్కువ బడ్జెట్ ప్రసంగంగా నిలిచింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ యేడాది ఫిబ్రవరిలో కేంద్రం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నిర్మలమ్మ కేవలం 56 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు. నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగాల్లో కల్లా ఇదే అతి చిన్నది. ఆ తర్వాత మంగళవారం ప్రసంగమే. ఇక ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రిగా, అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలమ్మకు రికార్డు ఉంది. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో 2020లో చేసిన బడ్జెట్ ప్రసంగం అత్యంత సుదీర్ఘమైనది.

అప్పుడు ఆమె ఏకంగా 2 గంటల 40 నిమిషాల పాటు సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసి రికార్డు సృష్టించారు. బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటి వరకూ సుదీర్ఘ ప్రసం గంగా కొనసాగుతోంది. ఆ బడ్జెట్‌లోని కీలక ప్రకటనల్లో కొత్త ఆదాయపు పన్ను శ్లాబులు, ఎల్ఐసిఐపిఒ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగాలపై ఆమె సుదీర్ఘ ప్రసంగం చేశారు.

బడ్జెట్ తొలిసారి ప్రవేశట్టిన 2019లో ఆమె ప్రసంగం 2 గంటల 17 నిమిషాల పాటు సాగింది. ఇది రెండో అతిపెద్ద బడ్జెట్ ప్రసంగం. ఆ యేడాది కేంద్ర బడ్జెట్‌ను తొలిసారిగా పూర్తి స్థాయిలో నిర్మలమ్మ ప్రవేశపెట్టారు. ఇక గతేడాది 87 నిమిషాల బడ్జెట్ ప్రసంగం చేశారు. గతేడాదితో పోలిస్తే తాజా బడ్జెట్ ప్రసంగం రెండు నిమిషాలు తక్కువ.

**ఏడోసారి బడ్జెట్.. రికార్డు బ్రేక్ చేసిన నిర్మలమ్మ**

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ రికార్డు సృష్టించారు. వరుసగా ఏడవసారి బడ్జెట్‌ను సమర్పించి.. రికార్డు నెలకొల్పారు. ఇప్పటివరకు మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ పేరిట ఆరు వార్షిక బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన రికార్డు నమోదైంది. 1959-64 మధ్య ఐదు పూర్తిస్థాయి బడ్జెట్లు, ఒక తాత్కాలిక బడ్జెట్‌ను మొరార్జీ దేశాయ్ ప్రవేశపెట్టారు.

కాగా, మోడీ తొలి విడత మంత్రివర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రిగా నిర్మాలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు ఆమెకు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోడీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్రంమంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మాలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థిక శాఖను మోడీ అప్పగించారు. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.



# కేంద్ర బడ్జెట్ 2024-25

# భద్రతకే పెద్దపీట





**న్యూఢిల్లీ,జులై 23:** బడ్జెట్‌లో ఏరంగానికి ఎంత కేటాయింపులు జరుపుతారోనని విభిన్న రంగా లకు చెందిన ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాగే కార్పొరేట్, పారిశ్రామిక రంగం, చిన్నతరహా పరిశ్రమలనుంచి వేతన జీవులవరకూ తమకు లభించే ఉపశమనాలపై ఎంతో ఉత్కంఠగా బడ్జెట్ ముఖ్యాంశాలను పరిశోధిస్తారు. ఇపుడు కేంద్రబడ్జెట్ మొత్తం 48.21 లక్షలకోట్లు ఉన్నప్పటికీ వాటిలో కీల కంగా దేశభద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అత్యధిక కేటాయింపులు జరిపారు. 4,54,773 కోట్లు గ్రామీణాభివృద్ధికి 2,65,808 కోట్లు, వ్యవ సాయం అనుబంధరంగాలకు 1,51,851, హోం శాఖకు 1.50,983 కోట్లు, విద్యారంగానికి 1,25,638 కోట్లు, ఐటి టెలికాం రంగాలకు 1,16,342 కోట్లు, ఆరోగ్యరంగానికి 89,287 కోట్లు,ఇంధనరంగానికి 68,769 కోట్లు సాంఘికసంక్షేమానికి 56,501 కోట్లు కేటాయిం పులు జరిపారు. వీటితోపాటే అన్నిరంగాల సమతుల్యతను పాటిస్తూ వివిధ కేటాయింపు లను కూడా ఆర్థిక మంత్రి

## మౌలికవనరుల రంగాలకు వ్యయం అధికమే!

నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ప్రసంగంలో చదివి వినిపించారు. ఇక వాణిజ్యం పారిశ్రామిక రంగానికి 57,559 కోట్లు కేటాయింపులు జరిపారు.

గత ఏడాది బడ్జెట్‌కంటే కీలకంగా ఉన్న పథకాలకు కేటాయింపులు పెరిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 60వేల 3కోట్లనుంచి 86 వేలకోట్లు కేటాయించారు. పరిశోధన అభివృద్ధిరంగానికి 840 కోట్లనుంచి 1200 కోట్లకు పెంచారు. ఇకఅణు ఇంధన ప్రాజెక్టులకు గత బడ్జెట్‌లో 442 కోట్లు కేటాయిస్తే ఈసారి ఏకంగా 2,228 కోట్లు కేటాయించారు. ఇక ఫార్మారంగానికి కూడా ఈసారి ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను పెంచారు. గతబడ్జెట్‌లో 1200 కోట్లు ఉన్న ఈ మొత్తం 2143 కోట్లకు పెరిగింది. సెమికండక్టర్ల రంగాని కిగాను మూడు వేలకోట్లనుంచి 6903 కోట్లు కేటాయింపులుజరిపారు. బ్యాటరీలు, మొబైల్ ఫ్లోలో విరివిగా వినియోగించే ఈ ఖనిజవనరుల పరిశ్రమకు భారత్‌లో డిమాండ్‌పెరగడంతో ఈసారి భారత్‌నుంచే ఉత్పత్తిని పెంచేందుకు నిర్ణయించారు. ఇందుకోసం రాయితీలుకూడా పెంచారు.

ఇక పిఎం సూర్యఘర్ బిజిలి విముక్తి యోజన పథకానికి ప్రోత్సాహకాలు సోలార్ పవర్ గ్రిడ్‌కోసం కేటాయింపులు 10 వేల కోట్లకు పెరిగాయి. ఇక ఎల్పీజీ సబ్సిడీ 180 కోట్లుగా గతంలో ఉంటే ఈసారి ఏకంగా నాలుగురెట్లు పెరిగింది. 1500 కోట్లు నేరుగా లబ్ది బదిలీకి కేటాయింపులు జరపడం విశేషం. అలాగే ఐడియా పథకానికి ఎల్వోసీని కూడా పెంచారు. గత ఏడాది బడ్జెట్‌లో 1300 కోట్లు అంచనావేస్తే ఈ సారి ఏకంగా 3849 కోట్లు అంచనాలు వేసారు.

# భవిష్యత్తు బడ్జెట్లకు ఇది రహదారి

## వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చే పథకాలు

### వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 23:** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ఏడోసారి 2024 కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు బడ్జెట్‌లకు ఇది మార్గనిర్దేశనం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మోడీ 3.0 ప్రభుత్వ 9 ప్రాధామ్యాలను ఆమె హైలెట్ చేశారు. ఈ తొమ్మిదింటిలో వ్యవసాయంలో ఉత్పాదకత, స్థితి స్థాపకత, ఉపాధి, నైపుణ్యం, మెరుగైన మానవ వనరులు, సామాజిక న్యాయం, తయారీ-సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తర్వాతి తరం సంస్కరణలు ఉన్నాయి. భవిష్యత్ బడ్జెట్‌లు కూడా ఈ బడ్జెట్‌లోని ప్రాధామ్యాలపై ఆధారపడి ఉంటాయని నిర్మల తెలిపారు.

పైన పేర్కొన్న తొమ్మిదింటిలో ఉపాధి, నైపుణ్యం, ఎంఎస్‌ఎంఇ (మైక్రో, స్మాల్, మీడియం, ఎంటర్‌ప్రైజెస్) మధ్యతరగతి అనే నాలుగు ప్రాథమిక రంగాలపై ఈ బడ్జెట్ దృష్టి సారిస్తుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు.

అలాగే విద్య, ఉపాధి, నైపుణ్యం కోసం రూ. 1.48 లక్షల కోట్లు కేటా



యించనున్నట్లు ఆర్థికమంత్రి తెలిపారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాతీయ సహకర రంగాన్ని రూపొందించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయిస్తారు. రాష్ట్రాల భాగస్వామ్యంతో వ్యవసాయంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అమలును సులభతరం చేస్తారు. అలాగే, ఐదు రాష్ట్రాల్లో జన్‌సమర్థ్ ఆధారిత కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభిస్తారు. రైతులకు సాయం చేసేందుకు 10 వేల అవసరాల ఆధారిత బయో ఇన్‌పుట్ వనరుల కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వందకుపైగా అధిక దిగుబడినిచ్చే, వాతావరణాన్ని తట్టుకోగల 32 రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటల వంగడాలు విడుదల చేస్తారు.

# తయారీ రంగానికి ప్రాధాన్యం



**న్యూఢిల్లీ,జులై 23:** కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో తయారీ రంగానికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలతో పిఎల్ఐ స్కీంను మరింతగా విస్తరింపచేసారు. దీనివల్ల ఉద్యోగ కల్పన పెరుగుతుందని, తద్వారాయువతలో నిరుద్యోగం తగ్గుతుందని చెపుతున్నారు. చిన్న తరహా పరిశ్రమలకు మేలుచేయడంతోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింతగా ప్రోత్సహించేందుకుగాను ఇప్పటివరకూ 10 లక్షలకే పరిమితంచేసిన ముద్రా రుణాలను ఇకపై 20 లక్షలవరకూ

## ముద్ర రుణాలు రూ. 20 లక్షలకు పెంపు

మంజూరుచేసేవిధంగా పరిమితిని పెంచారు. దీనివల్ల భారత్‌ను గ్లోబల్ ఉత్పత్తి హబ్‌గా మార్చేందుకు వీలుకలుగుతుందని అంచనా. అలాగే రాష్ట్రాలకు అధికారాలు కూడా బదలాయించారు. ప్రత్యేకించి రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీలు పెంచుకునేందుకు అధికారాలు పెంచారు. పన్ను సమస్యలకు సంబంధించిన అప్పీళ్ల ద్రవ్యపరిమితులను కూడా పెంచారు.

పన్ను ట్రిబ్యునళ్లు, హైకోర్టులు,సుప్రీం కోర్టుల్లో ప్రత్యక్ష పన్నులు, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్‌కు సంబంధించిన అప్పీళ్లను దాఖలుచేయడానికి ద్రవ్య పరిమితులు వరుసగా రూ.60 లక్షలు, రూ.రెండుకోట్లు, రూ.ఐదు కోట్లుగా నిర్ణయించారు. ఇక ప్రధాన మంత్రిపర్యవేక్షణలో ఉండే కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐకు గత ఏడాది కంటే కొంతమేరనిధులు తగ్గాయి. గత బడ్జెట్‌లో 968 కోట్లరూపాయలు కేటాయిస్తే ఈసారి కేవలం 951కోట్లరూపాయలు మాత్రమే కేటాయింపులు జరిపారు. అంటే 1.79శాతం కేటాయింపులు తగ్గించారు.





## నిర్మలమ్మ 'బడ్జెట్' శారీస్.. చీరెచీరెకో ప్రత్యేకత!

**న్యూఢిల్లీ, జులై 23:**ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపులపై నే కాదు. ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ధరించే చీరెలపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంటుంది. దేశసంస్కృతి సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా, హుందాతనాన్ని ద్విగుణీకృతం చేసేలా ఆమె ఎంచుకునే చీరెలంటే ఎంతో మంది మహిళలకు ఆసక్తి. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి ఎక్కువగా చేనేత చీరెలకే ప్రాధాన్యమిస్తోన్న నిర్మలమ్మఏటా బడ్జెట్ రోజున ఎంచుకునే చీరెలకు ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. తాజాగా బడ్జెట్ వేళ అలాంటి ఓ ప్రత్యేకమైన చీరలోనే దర్శనమిచ్చారు. ఈ సారి చీరెలపై తనకున్న మక్కువను చాటుకున్నారు.

2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా పగ్గాలు చేపట్టాక ప్రవేశ పెట్టి తొలిబడ్జెట్ కోసం ఏ ఏచీరెనైతే ఎంచుకున్నారో ఈ సారి కూడా అదే రకం శారీని ఎంచుకున్నారు.అదే 'మంగళగిరి' చేనేత చీరె. అయితే అప్పుడు గోల్డెన్ కడ్డీ బోర్డర్‌తో రూపొందిన గులాబీ రంగు చీరెను ఎంచుకున్న నిర్మలమ్మ.. ఈ సారి మెజెంటా బోర్డర్‌తో కూడి క్రీమ్ కలర్ శారీలో మెరిసారు. ఈ చీరపై గోల్డెన్ జరీతో రూపొందిన గళ్లు/చెక్స్ ఆకట్టుకుంటాయి. అలాగే బోర్డర్‌పై గోల్డెన్ జరీతో డిజైన్ చేసిన టెంపుల్ మోటిఫ్స్ చీరకు హుందాతనాన్ని, ట్రెడిషన్‌ని జోడించారు. ఈ చీరెను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంగళగిరి కళాకారులు రూపొందించారు.

# మూలధన వ్యయం రూ.11.11 లక్షల కోట్లు

## ప్రైవేటు పెట్టుబడులకు ప్రోత్సాహం



**న్యూఢిల్లీ, జులై 23:** మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం మరోసారి పెద్దపీట వేసింది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మాదిరిగానే 2024,25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లోనూ రూ.11.11 లక్షల కోట్లు మూలధన వ్యయాలకు కేటాయించింది. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రభుత్వం ముందు ఇతర ప్రాధాన్యతలు ఉన్నా రాబోయే అయిదేళ్లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.11,11,111కోట్లు మూలధన వ్యయా నికి వెచ్చిస్తున్నట్లు ప్రకటించారు. ఇది జిడిపిలో 3.4 శాతంతో సమానమని పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అభివృద్ధి ప్రణాళికలకు లోబడి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించేలా కేంద్రంతరఫున ప్రోత్సాహం అందిస్తా మన్నారు. ఇందులో భాగంగా రూ.1.5 లక్షల కోట్లు వడ్డీ రహిత దీర్ఘకాలిక రుణ సదుపాయానాన్ని రాష్ట్రాలకు అందివ్వనున్నట్లు చెప్పారు. అలాగే, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను ఏర్పాటు చేస్తామని, అందుకు అనుగుణంగా విధానాలు, నిబంధనలు రూపకల్పన చేస్తామని నిర్మలా సీతారామన్ చెప్పారు. పిఎం గ్రామ్ సడక్ యోజన నాలుగో దశకు తీసుకొస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.


గ్రామీణ ప్రాంత రహదారులు, అస్సాం వరద నివారణ, సంబంధిత ప్రాజెక్టులకు దీనికింద సాయం అందిస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుకు వెచ్చించే మొత్తం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై కొన్ని రెట్ల ప్రభావం ఉంటుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు క్షీణించిన నేపథ్యంలో గడిచిన రెండేళ్లలో ఈ రంగంపై పెట్టుబడులను 30 శాతం కేంద్రం పెంచింది. ముఖ్యంగా కొవిడ్ తర్వాత దీనిపై దృష్టి సారించింది. 2020,21 ఆర్థిక సంవత్సరంలో రూ.4.39 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయాన్ని ఆమరుసటి ఏడాదికి రూ.5.54లక్షల కోట్లకు కేంద్రం పెంచింది. 2022- 23లోమరో 35శాతంపెంచి 7.5 లక్షల కోట్లు చేర్చింది. ఆ తర్వాతి ఏడాది 37.4 శాతం పెంచి ఈ మొత్తాన్ని పెంచి రూ.10 లక్షల కోట్లు ప్రత్యేకించింది. తాజా బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని రూ.11.11 లక్షల కోట్లకు పెంచడం గమనార్హం.

# మూడు ప్రాణాధార కేన్సర్ ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీ తొలగింపు

**న్యూఢిల్లీ, జులై 23:** ఆరోగ్య రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యంఇచ్చారు. గతం కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులు పెంచారు. మంగళవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆరోగ్యశాఖకు రూ. 90,958.63 కోట్ల నిధులు కేటాయించారు. గత యేడాదితో పోల్చితే ఇది 12.96 శాతం అధికం.

**కేన్సర్ రోగులకు ఊరట..**

కేన్సర్‌చికిత్సలోఉపయోగించే కీలకమైన మూడు ఔషధాలపై పూర్తిగా కస్టమ్ డ్యూటీని ఎత్తివేశారు. వీటిపై కస్టమ్ డ్యూటీని 10 శాతం నుంచి సున్నాకు తగ్గించారు. 'కేన్సర్ రోగులకు ఉపశమనాన్ని అందించడానికి మూడు ఔషధాలకు కస్టమ్స్ సుంకాల నుంచి పూర్తిగా మినహాయింపులు ఇస్తున్నారు. మెడికల్ ఎక్స్-రే యంత్రాల్లో






వినియోగించే ఎక్స్‌రే ట్యూబ్లు, ఫ్లాట్ ప్యానల్ డిటెక్టర్లపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీలో మార్పులను ప్రతిపాదిస్తున్నాను' అని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

ఆయుష్ మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌ను రూ. 3000 కోట్ల నుంచి 3,712 కోట్లకు పెంచారు. ఆరోగ్యశాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్‌లో.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు రూ. 87,656.90 కోట్లు, ఆరోగ్య పరిశోధన శాఖకు రూ. 3,301.73 కోట్లు ప్రతిపాదించారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు గతంలో కంటే ఈసారి బడ్జెట్ కేటాయింపులుపెరిగాయి.గతంలో 31,550.87 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ. 36,000 కోట్లకు దాన్ని పెంచారు. ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి రూ. 7,300 కోట్లు కేటాయించారు. నేషనల్ టెలీ మెంటర్ హెల్త్ కార్యక్రమానికి రూ. 65 కోట్ల నుంచి రూ. 90 కోట్లకు బడ్జెట్‌ను పెంచారు. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్‌ను రూ. 200 కోట్లు కేటాయించారు. స్వయం ప్రతిపత్తి గల ఆరోగ్య సంస్థల బడ్జెట్‌ను రూ. 17,250.90 కోట్ల నుంచి 18,013.62 కోట్లకు పెంచారు. ఇందులో భాగంగా ఢిల్లీలోని ఎయిమ్స్‌కు రూ. 4,523 కోట్లు కేటాయించారు.

# గ్రామీణ భూములకు భూ - ఆధార్

## పట్టణ భూములకు డిజిటేషన్!





**న్యూఢిల్లీ, జులై 23:** గ్రామీణ ప్రాంతాల్లోని భూములకు 'భూఆధార్' కేటాయించాలని, పట్టణ భూ రికార్డులను డిజిటేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈమేరకు బడ్జెట్ 2024-25 ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. భూసంస్కరణలు తీసుకొచ్చేందుకు రాష్ట్రాలతో కలిసి కేంద్రం పని చేస్తుందన్నారు. రానున్న మూడేళ్లలో వీటిని పూర్తి చేసేందుకు వీలుగా అవసరమైన ఆర్థిక సాయాన్ని కేంద్రం అందిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో, భూ పరిపాలన, ప్రణాళిక, నిర్వహణ, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ప్లానింగ్, ఉప చట్టాల రూపకల్పన బాధ్యతలను ఈ మూడేళ్లలో రాష్ట్రాలు నెరవేర్చాల్సి ఉంటుందని నిర్మలాసీతారామన్ స్పష్టంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సి చర్యల గురించి ప్రస్తావిస్తూ.. అన్ని భూములు యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడెంటిఫికేషన్ నంబర్ లేదా భూ ఆధార్ నెంబర్ కేటాయించడం. భూ మ్యాప్‌లను డిజిటేషన్ చేయడం ప్రస్తుతం యపమానులకు అనుణంగా మ్యాప్‌లను సబ్ డివిజన్లుగా విభజించడం, భూరికార్డుల రూపొందించి సంబంధిత రైతులను వాటికి అనుసంధానించడం పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడంవల్ల లబ్దిదారులకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు వీలుంటుందని, వ్యవసాయ సేవలను మెరుగుపరుచుకొనే వెసులుబాటు కలుగుతుందని నిర్మలసీతారామన్ వెల్లడించారు.

ఇక పట్టణ ప్రాంతాల్లోని భూముల విషయానికొస్తే.. జీఐఎస్ మ్యాపింగ్ ఆధా రంగా భూములను డిజిటైజ్ చేయడం, రికార్డుల నిర్వహణ, అప్‌డేషన్, ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక ఐటీ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేయడం తదితర కార్యకలాపాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. దీంతో పట్టన స్థానికసంస్థలు బలోపేతమవుతాయని సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధికి, ఉపాధిఅవకాశాలలు మెరుగు పరిచేందుకు ప్రత్యేక ఫ్రేమ్ వర్క్ రూపొందించబోతున్నట్లు ఆర్థికమంత్రి వివరించారు. ఉత్పాదకతను మెరుగు పరచడంతో పాటు దానికి నుణుగంగా మార్కెట్లు, ఉత్థాక రంగాలు మరింత సమర్థవంతంగా మారేందకు వీలుకల్పించేలా సంస్కరణలు రూపొందంచనున్నట్లు తెలిపారు.

# బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన

మాకవరపాలెం, జూలై 23, ప్రభాతవార్త



శిక్షణస్పా పా కార్యక్రమంలో భాగంగా బోధన అభ్యసన సామగ్రి మేళా (ప్రదర్శన) ప్రతీ పాఠశాలలో నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి-2 మూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సమగ్ర శిక్షణ ఆదేశాల మేరకు అభ్యసన సామగ్రి ప్రదర్శన ఈరోజు నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు. గ్రామపెద్దలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సమక్షంలో బోధన అభ్యసన-సామగ్రి ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 2020సం.లో నూతన విద్యావిధానం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా ప్రజలందరికి నూతన జాతీయ విద్యావిధానం గురించి తెలియజేసే క్రమంలో ఈక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని తూటిపాల రాచపల్లి శెట్టిపాలెం పాపయ్యపాలెం తదితర గ్రామాల్లో విద్యాకమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు రాచపల్లిలో రుత్తల వెంకటేశ్వరరావు (జమీందార్) శెట్టిపాలెంలో సర్పంచ్ అల్లు రాములనాయుడు మండలంలోని అన్ని పాఠశాలలో బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శనలో పాల్గొన్నట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

# డయాబెటిక్ రెటినోపతి కారణంగా దృష్టిని కోల్పోయే అవకాశాలు ఉన్నాయి

ఆరిలోవ, జూలై 23, ప్రభాతవార్త



డయాబెటిక్ రెటినోపతి అనేది ఎలాంటి లక్షణాలు కనిపించకుండా వృద్ధి చెందుతూ, కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందని రెటీనా స్పెషలిస్ట్ డాక్టర్ రుద్రాంశ్ పాండ్యా తెలిపారు. డయాబెటిక్ రెటినోపతి అనేది కళ్లను ప్రభావితం చేసే ఒక తీవ్రమైన సమస్యగా పేర్కొన్నారు. దీని సకాలంలో చికిత్స అందించక పోతే దృష్టిని కోల్పోవచ్చునని, చక్కెర స్థాయి రక్తంలో ఎక్కువ కావటం వలన రెటీనా రక్తనాళాలు దెబ్బతినటం వలన కాంతిని గ్రహించే కణాలు కోల్పోయి నెమ్మదిగా దృష్టి సమస్యలకు దారితీస్తుందన్నారు. డయాబెటిస్ నిర్ధారణ అయినవారు 5సం.లు తర్వాత సమగ్ర కంటి పరీక్ష చేయించుకోవాలని, వ్యాధి తీవ్రతను బట్టి తరచుగా కంటి పరీక్షలు చేయాల్సి ఉంటుందన్నారు. గర్భిణీలు మొదటి 3వ నెలలో సమగ్ర నేత్ర పరీక్షలు చేయించుకోవటం చాలా అవసరమని తెలిపారు. డయాబెటిక్ రెటినోపతి నిర్ధారణ అయితే నిరాశపడవద్దని, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఉత్తమ ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ప్రపంచ మెదడు దినోత్సవంపై అవగాహన : డా.కుప్పిలి సురేష్‌బాబు

మధురవాడ, జూలై 23, ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా నరాల సంబంధిత సమస్యలు రానురాను పెరుగుతున్నాయి. అందులో ముఖ్యమైనవి బ్రెయిన్ ట్యూమర్ డిమెన్షియా అల్జీమర్స్ డిసీజ్, బ్రెయిన్ స్ట్రోక్ రోగుల సంఖ్య పెరుగుతుంది. ఈ వ్యాధుల గూర్చి అవగాహనకు ప్రతి సంవత్సరము ఈ ప్రపంచ మెదడు దినోత్సవం జరుపుతారు. శరీరంలో గుండె తర్వాత అత్యంత ముఖ్యమైన అవయవము మెదడు ... ఏ చిన్న సమస్య వచ్చినా మనిషి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. కొలెస్ట్రాల్ని నార్మల్‌గా ఉండాలి బిపిలు సిటీ స్థాయి అవసరమైతే సర్జరీ ఈఈజీ నివారణ ఏమనగా పూర్తి మానసిక ఒత్తిడి నిరాకరిస్తున్నలను తగ్గించాలి మంచి పోషకాహారం తీసుకోవాలి ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ ఉన్న ఫుడ్స్ తీసుకోవాలి మంచి విటమిన్స్ తీసుకోవాలి మినిమం ఎనిమిది గంటలు మొత్తం నిద్ర ఉండాలి. ఈనరాల మెదడు వ్యాధులు వంశపారంపర్యంగా వచ్చే అవకాశం ఉన్నందువలన ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యుని సంప్రదిస్తే పూర్తిగా నివారించవచ్చు అని డిపిఎస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖజిల్లా సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు సామాజిక సేవలో భాగంగా మెదడుకు వచ్చే వ్యాధులు జాగ్రత్తలు నివారణ లక్షణాలను గూర్చి వివులంగా తెలిపారు. ఇది కేవలం అవగాహనకు సంబంధించిన మాత్రమే.

# వాంబే కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖాధికారి

మధురవాడ, జూలై 23, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు వాంబే కాలని పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ సెషన్ ఫ్లానింగ్ లబ్ధిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎనిమియా మీద ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్‌ను లబ్ధిదారులను గుర్తించి ప్రతి గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలియజేశారు. తదుపరి ఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలకు వైద్యాధికారులకు సాధారణ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు విధిగా వెయ్యాలని ఓపి రిజిస్టర్ లను రెగ్యులర్‌గా నింపాలని స్టాఫ్ డేటాలని ప్రోగ్రాం మీద ప్రజలందరికు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఈ వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలియజేశారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

# నూతన క్రిమినల్ చట్టాలను రాష్ట్రప్రభుత్వం సవరించాలి

## ఏపీ సీఎం చంద్రబాబుకు హ్యూమన్‌రైట్స్ లేఖ -హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త



జులై 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాల్లో పౌరుల హక్కులకు రక్షణ కల్పించేలా చట్టాలను సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనిపై అసెంబ్లీలో పోలీసులకు అపరిమిత అధికారాలను తగ్గించాలని ప్రత్యేకంగా చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలని ఇప్పటికే తమిళనాడు వెస్ట్ బెంగాల్ ప్రభుత్వాలు ఈ చట్టాల్లో ఉన్న లోపాలను పరిశీలించి రివ్యూ కమిటీలను ఏర్పాటు చేసిందని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ కోరారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తరుపు నుంచి పలు సూచనలు చేస్తూ లేఖ రాశారు. ముఖ్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసే విషయంలో పోలీసులకి విశేషమైన అధికారాలను సెక్షన్ 173 ఇస్తుందని యసిడ్ దాడి బాధితులకు మూడు ఏళ్ల నుంచి ఏడేళ్ల వరకు శిక్ష విధించే అవకాశం ఉన్న కేసుల్లో పోలీసుల ప్రాథమిక విచారణ జరపాలని ఈనిబంధన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే అవకాశం ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 246(2) ప్రకారం రాష్ట్ర శాసనసభకి ఈ చట్టాలని మార్పు చేసే అధికారం ఉందని ఈక్రమంలో ప్రజా సామ్యం పరిరక్షించడానికి మానవ హక్కుల రక్షణ కల్పించేలా చట్టాలని సవరించాలని లేఖలో కోరారు.

# ఐఎన్‌సిలో ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త



భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్)కు తూర్పు నావికాదళ పరిధిలో పూర్వవైభవం తేవాలని బిఎంఎస్ సీనియర్ నాయకులు జిల్లా ఒబిసి ప్రధానకార్యదర్శి కింపర్తి సత్యనారాయణ అన్నారు. ఇందుకోసం శ్రేణి స్థాయి నుండి కార్మికులకు మరింత చేరువై బిఎంఎస్ అనుబంధ ఐఎన్ఎస్ఎంఎస్ యూనియన్ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. బిఎంఎస్ 69సం.లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం నావెల్ డాక్‌యార్డ్ విజయనగర్ గేట్ ఎదుట జరిగిన 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఎంఎస్ జెండా ఎగురవేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నావికాదళానికి బిఎంఎస్ కొత్త కాదని, 1984లో 8 వర్క్స్ కమిటీ స్థానాలను 1994లో రెండు వర్క్స్ కమిటీ స్థానాలను కైవసం చేసుకుని కార్మికులకు ఎంతగానో సేవలు అందించిందని గుర్తుచేశారు. మళ్లీ ఆ వైభవాన్ని తిరిగి తీసుకొచ్చేందుకు రపతి కార్యకర్త శ్రమించాలన్నారు. కొత్తగా బిఎంఎస్ అనుబంధ ఐఎన్ఎస్ఎంఎస్ యూనియన్‌కు గుర్తింపు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు తోడ్పాటును అందించిన కార్మికులందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. యూనియన్ గౌరవాధ్యక్షులు పి.దేవుడునాయుడు, అధ్యక్ష కార్యదర్శులు పి.విద్యాసాగర్, ప్రధానకార్యదర్శి ఎస్.రాజేష్, కోశాధికారి పి.సురేష్, సిఐసి మెంబర్ శ్రీనివాస్, వారితోపాటు జిల్లా ఒబిసి అధ్యక్షులు వోలిరెడ్డిశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సనపలరామకృష్ణ, డాక్‌యార్డ్ ఎంఐఏ డిఐఎస్‌పి నుంచి అధిక సంఖ్యలో రక్షణ రంగ విభాగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# 28 తేదీ వరకూ జనసేన పార్టీ సభ్యత్వాల నమోదు

## మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు

రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త

ఈనెల 28 తేదీ వరకూ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు తెలిపారు. జనసేన పార్టీ ప్రతి కార్యకర్త క్షేమంగా ఉండాలని, వారి కుటుంబానికి భరోసా కల్పించాలనే పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏడాదికి ఒకసారి మాత్రమే చేయడం జరుగుతుందన్నారు. జనసేన కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు ఉంటే క్రియాశీలక సభ్యత్వం చేయించుకోవాలని త్రిమూర్తులు కోరుతున్నారు. మండలంలో ఐదుగురు క్రియాశీలక సభ్యత్వ నమోదును చేస్తున్నారన్నారు. వీరిలో బొదిరెడ్డి త్రిమూర్తులు, పి.వి.ఎస్.అప్పారావు, కొప్పా లోకేష్, పోకల మల్లికాసులు, గంజాల దుర్గాప్రసాద్‌లు సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు త్రిమూర్తులు వెల్లడించారు.

# వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా కేఎస్ విశ్వనాథన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ కమిషనర్ రవీంద్ర, కార్యదర్శిని కీర్తి ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి ప్రధాన ఇంజనీర్ బలరామరాజు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్ ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, సీయూపి సంజయ్ రత్నకుమార్ పలువురు అధికారులు సిబ్బంది మెట్రోపాలిటన్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలిసి అభినందనలు తెలిపారు. తదుపరి పరిపాలన విభాగము అర్బన్ ఫారెస్ట్రీ విభాగపు సమీక్షాసమావేశంలో పాల్గొని ఆఆ విభాగముల సిబ్బంది వివరాలు, విధి విధానాలు కార్యదర్శి కీర్తి, డీఎఫ్‌ఓ శాంతి స్వరూప్‌ని అడిగి తెలుసుకున్నారు.

# డైరెక్టరేట్ ఆఫ్ సివిలియన్ పర్సనల్‌తో గీతం వర్సిటీ ఒప్పందం

విశాఖపట్నం,జూలై 23 ప్రభాతవార్త



డైరెక్టరేట్ ఆఫ్ సివిలియన్ పర్సనల్ న్యూ ఢిల్లీలోని నేవల్ హెడ్ క్వాటర్స్ రియర్ అడ్మిరల్ అతిత్య హర ఏపీఓపి(ఏసి) సమక్షంలో గీతం డీమ్డ్ యూనివర్సిటీతో మైలురాయి అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఎమ్ఓయు నావల్ సివిలియన్లు అండ్ కుటుంబాలకు ఇంజనీరింగ్, మెడిసిన్ అండ్ ఇతర కోర్సులలో ప్రత్యేకమైన అడ్మిషన్ ఫీజు తగ్గింపులు, అండ్ రిజర్వు సీట్లను అందిస్తుంది. ఇది సహకార వర్క్‌షాప్‌లు, శిక్షణ పరిశోధన ప్రాజెక్టులను కూడా కవర్‌చేస్తుంది. నేవల్ సివిలియన్ల వృత్తిపరమైన వృద్ధి అభివృద్ధికి భారత నావికాదళం యొక్క అభివృద్ధి చెందుతుంది.

# ఏపీకి కేంద్రం మొండిచేయి

## మరోసారి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం : సిపిఐ

విశాఖపట్నం,జూలై 23 ప్రభాతవార్త



పార్లమెంటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి తీవ్ర అన్యాయం చేసిదని సిపిఐ విమర్శించారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ శ్రేణులు విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద మంగళవారం సాయంత్రం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ 47.65 లక్షలకోట్లు అంచనాతో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అమరావతి అభివృద్ధికి 15వేల కోట్లు కేటాయించినట్లు చెబుతున్నా అది నమ్మసక్యం కాదని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యమైన పోలవరం కోసం ఒక రూపాయి కేటాయింపు లేదని మండిపడ్డారు. 2019 ఎన్నికలు ప్రచారం సందర్భంగా విశాఖలోనే స్వయంగా ప్రధానమంత్రి విశాఖ కేంద్రంగా దక్షిణకోస్తా రైల్వేజోన్ ప్రకటన నేటికి కార్యరూపం దాల్చలేదని ఈ బడ్జెట్‌లో కూడా నిధులు, విధులు ప్రకటన చెయ్యకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా కాపాడుతామని సైల్‌లో విలీనం చేస్తామని గాని ప్రకటించకపోవడం మరోసారి ఆంధ్రప్రదేశ్‌ని ముఖ్యంగా ఉత్తరాంధ్రని మోసం చెయ్యడమేనని విమర్శించారు.

# మార్మన్స్క్ ఆర్కిటిక్ విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త




రష్యన్ ఆర్కిటెక్ నడిబొడ్డున ప్రధాన సంస్థ అయిన మర్మాన్స్క్ ఆర్కిటిక్ విశ్వవిద్యాలయం అదిక అత్యుత్తమ నాణ్యత గల విద్యను అందించడానికి డైనమిక్‌విద్యా వాతావరణాన్ని పెంపొందించడానికి కట్టుబడి పనిచేస్తుందని వైద్యవిద్యను అభ్యసించే భారతదేశ విద్యార్థులు ఈ విద్యాసంస్థలో చేరాలని ఇంటర్నేషనల్ అడ్మినిరసస్టేటివ్ డిపార్ట్‌మెంట్ హెడ్ విక్టోరియా పిక్సెందీవ తెలియజేశారు మంగళవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ యూనివర్సిటీ 1939లో స్థాపించబడిందన్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రముఖ విద్యా పరిశోధనా సంస్థగా ఎదిగిందనా న్నరు. విభిన్న శ్రేణి ప్రోగ్రామ్‌లు అత్యాధునిక సౌకర్యాలు శ్రేష్టతకు నిబద్ధతతో విద్యార్థులను విజయవంతమైన కెరీర్‌లు సమాజానికి అర్ధవంతమైన సహకారం కోసం సిద్ధం చేస్తామన్నారు. 21వ శతాబ్దంలో ప్రపంచానికి ఉచితంగా సేవలందించే సైన్స్ అధ్యయనాలు కెరీర్‌లపై ఆసక్తి ఉన్న అంతర్జాతీయ విద్యార్థులకు ఇది వ్యూహాత్మక ప్రదేశంగా తెలియజేశారు. అనేక గ్రామ్‌లు ఆంగ్లలో అందించబడుతున్నప్పటికీ రష్యాలో చదువుకోవడం రష్యన్ భాసా నైపుణ్యాలను నేర్చుకోవడానికి మెరుగుపడడానికి అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఇది ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విలువైన ఆస్తిగా అభివర్ణించారు. ఇంగ్లీష్ మీడియంలో వైద్య విద్య ఉంటాయన్నారు. ఇక్కడ వైద్య డిగ్రీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందన్నారు. ట్యూషన్ ఫీజులు నివాస వసతి భోజన ఫీజులు తక్కువగా ఉండటమే కాకుండా విద్యార్థులకు అధిక రక్షణ ఉంటుందన్నారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు యూరప్ అసియా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. ఇంటర్‌విద్యలో విద్యార్థులకు 50శాతం పిసిబి జనరల్ కేటగిరి 40శాతం రిజర్వుడు కేటగిరి కింద సీటు కేటాయంపు ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగతా వివరాలకు 7672090907 ఫోన్ నెంబర్ సంప్రదించాలన్నారు. ఈసమావేశంలో సంస్థ ప్రతినిధులు ఎం.వాసు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రం 'కళ్ళు'లో మనకు తెలియని విషయాలెన్నో..

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త



సందేశాత్మక చిత్రం కళ్ళు దశాబ్దాలు గడుస్తున్న ప్రజల హృదయాలో చిర స్థాయిగా ఉందని ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. చిత్రదర్శకులు ఎంవి.రఘు ఎంతో ముందుచూపుతో ఈ చిత్రాన్ని నిర్మించారన్నారు. మూడున్నర దశబ్దాలు గడిచినా కళ్ళు చిత్రం సజీవంగా ఉందన్నారు. ఎన్నో సామాజిక అంశాలను చెబుతుందన్నారు. దర్శకుడు ఎంవిరఘు మాట్లాడుతూ స్వాతిముత్యం సినిమా వచ్చిన సమయంలో కళ్ళు సినిమా తీశామన్నారు. ఈ చిత్రానికి సహదర్శకులుగా స్టార్‌మేకర్ సత్యానంద్ ఈ చిత్రానికి సహదర్శకులుగా వ్యవహరించారన్నారు. సంగీతం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అందించారన్నారు. వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ కార్యదర్శి నరవప్రకాశ రావు మాట్లాడుతూ చిత్రపరిశ్రమలో కళ్ళు చిత్రం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.

# ఎన్ఎస్‌టిఎల్‌లో ల్యాబ్ రైజింగ్ డే సెలబ్రేషన్‌లు

విశాఖపట్నం,జూలై 23 ప్రభాతవార్త



డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) కి చెందిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్) తన 55వ ల్యాబ్ రైజింగ్ డేని జరుపుకుంటోంది. 20 ఆగస్టు 1969న స్థాపించబడిన ఎన్ఎస్‌టిఎల్ అనేక రెట్లు అభివృద్ధి చెందిన డిఫెన్స్ ఆర్‌అండ్‌డికి గణనీయమైన కృషి చేసింది. నీటి అడుగున ఆయుధాలు వ్యవస్థల అభివృద్ధిలో నిమగ్నమైన డీఆర్‌డిఓ యొక్క ప్రధాన ల్యాబ్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్ఎస్‌టిఎల్ ప్రథమ మహిళ ఇలిన్‌దీనా అబ్రహంతో కలిసి ల్యాబ్ రైజింగ్ డే సెలబ్రేషన్స్ (ఎల్ఆర్‌డిసి) 2024ను అత్యుత్తమ శాస్త్రవేత్త అండ్ డైరెక్టర్ అబ్రహం మరుగేస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌టిఎల్ తన 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుందని సైంటిస్ట్ -జి అండ్ ఛైర్ పర్సన్ ఎల్ఆర్‌డిసి-2024 జి.పాలక్షి తెలియజేశారు. 2024 లోభాగంగా వివిధ సాంస్కృతిక క్రీడలు ఆటల ఈవెంట్‌లు నిర్వహించబడుతున్నాయి ఇందులో ఎన్ఎస్‌టిఎల్ ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు పాల్గొంటారు.

# రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి

## కేంద్ర బడ్జెట్‌పై తెలుగుశక్తి హర్షం : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం,జూలై 23 ప్రభాతవార్త



కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి మంచి రోజులు వచ్చాయని. ఇందుకు ప్రత్యేక్ష ఉదాహరణ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల సాయం అందిస్తామని ప్రకటించారు. అది కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే కేటాయిస్తామని ప్రకటించడం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. పునర్ వ్యవస్థీకరణ చట్టం ద్వారా కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించడం అత్యంత కీలకమైన పరిణామం అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నీటిపారుదల విద్యుత్తు సరఫరా, రహదారులు నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందని ప్రకటించడం పట్ల కూడా హర్షం వ్యక్తంచేసారు.

# శాంతించని.. గోదారమ్మ

## ముంపు గ్రామాలను ఖాళీచేయిస్తున్న అధికారులు -పునరావాస కేంద్రాలకు తరలిరావాలని ఆదేశాలు జారీ -రంగంలోకి దిగిన ఎన్.డి.ఆర్.ఎఫ్- ఎస్.డి.ఆర్.ఎఫ్-రెడ్ క్రాస్

చింతూరు/కూనవరం, జూలై 23 ప్రభాతవార్త



గోదావరి-శబరినదుల ఉగ్రరూపం దాల్చటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోయింది. గోదావరిలో వరద ఉధృతికి, శబరి నది ఉగ్రరూపం తోడుకావటంతో లోతట్టు గ్రామాలు జలమయం అయ్యాయి. గత ఐదురోజులుగా ముంపు గ్రామాల్లో పరిస్థితి భయానకంగా మారింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం మంగళవారం మధ్యాహ్నానికి 52 అడుగులకు దగ్గరగా చేరి క్రమంగా తగ్గుతుంది. చింతూరు వద్ద శబరి నది క్రమక్రమంగా పెరుగుతూ 42అడుగులకు చేరింది. రెండు నదులు పొటెత్తటంతో లోతట్టు గ్రామాలు నీటమునిగాయి. వి.ఆర్.పురం మండలంలోని శ్రీరామగిరి, పోచవరం, ఒడ్డుగూడెం, కూనవరం మండలంలోని శబరికొత్తగూడెం, కూవరం మండల కేంద్రంలోని చేపలవీధి, సినిమాహాల్ ప్రాంతం నీటమునగా, కూనవరం మండల కేంద్రం నుంచి వి.ఆర్.పురం మండలా కేంద్రాన్ని కలిపే శబరి నదిపై ప్రధాన వంతెన మరో రెండు అడుగులు వరద పెరిగితె మునిగిపోయే పరిస్థితి. చింతూరు మండలంలోని ఎజి కొడేరుగుంపు గ్రామాల్లో వరదనీరు ఇళ్ళలోకి చేరింది. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రహదారులన్ని నీటమునగటంతో యన్.డి.ఆర్.యఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్,రెడ్ క్రాస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళలని, పునారావాస కేంద్రాల్లో తలదాచుకోవాలని అధికారులు, రెవెన్యూ పోలీసుశాఖల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రహదారులన్ని జలమయం కావటంతో పాటు చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాడ మండలాను కలిపే అన్ని రహదారులు నీటమునిగాయి. భద్రచలం వద్ద కరట్ట నిర్మాణంలో ఉండటంతో ముంపు మండలాలతో పాటు ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాలను భద్రాచలంతో కలిపే జాతీయ రహదారి (యన్.హెచ్.30)ని తాత్కలికంగా మూసివేశారు. గత మూడు రోజులుగా యన్.హెచ్.30,యన్.హెచ్.326 వరదనీటిలో మునిగిపోటంతో వందలాది లారీలు, బస్సులు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయి. ఎక్కడికి వెళ్ళటానికి ఉండదు. నిత్యం భయంతో బిక్కు బిక్కు మంటూ గడపాల్సిన పరిస్థితి. ఎంత మంది ప్రభుత్వ అధికారులు ఉన్నా, ఎన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నా గూడు చేదురుతున్న లక్షమందికి పూర్తి స్థాయిలో న్యాయం చేసే పరిస్థితి లేదు. తత్కలిక ఉపశమనాలకోసం ప్రతి ఏడాది కోట్లది రూపాయాలు వెచ్చించే ప్రభుత్వాలు ప్రజలకు ప్రతి ఏడాది మూడు నెలల పాటు నరకం చూపంచకుండా శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని, ఏగ్రామానికి వెళ్ళినా వరద భాధిత కుటుంబాలు కన్నీటి పర్యంతమవుతూ అధికారుల ముందు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ముంపు ప్రాంతాల్లో వరదలు మిగుల్చుతున్న కన్నీటిగాధలు కోకొల్లలు. ఇది ఇక్కడ ప్రతి వర్షాకాలంలో ఉండే పరిస్థితి. పాడేరు జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌తో పాటు మరో నలుగురు ఐఎయస్ అధికారులు, స్పెషల్ కలెక్టర్‌లు చింతూరులో ఉండి పరిస్థితిని పార్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం సైతం వరదల పరిస్థితిని సమీక్షిస్తుంది.

# ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న గిరిజన చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే సహాయం

## దాతల నుంచి సేకరించిన రూ.40 వేలు విరాళాన్ని చిన్నారి కుటుంబీకులకు అందించిన బంధువులు

రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త



కిర్రాబు పంచాయితీ బొడ్లగొంది గ్రామానికి చెందిన కాకర వరప్రసాద్ అనే గిరిజన చిన్నారి ఊపిరితిత్తులు సమస్యతో బాధపడుతున్న సమాచారం తెలిసిన వెంటనే రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త నియోజక వర్గ తెలుగు యువత అద్యక్షులు మఠం విజయ్ భాస్కర్‌లు స్పందించి రూ.10వేలు వైద్యసేవల కు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఇదే తరహాలో ఎమ్మెల్యే, దాతలుతో కలిపి వచ్చిన రూ.40 వేలు నగదుని మంగళవారం సాయంత్రం రాజానగరం జి.ఎస్.ఎల్ ఆసుపత్రికి వెళ్ళి చిన్నారి కుటుంబీకులకు అందించినట్లు బందువులు బొర్రా నరేంద్ర, లోసుల రాజబాబు తెలిపారు. ఈచిన్నారి వైద్యానికి రూ.1 లక్షా 50 వేలు అవుతుందని వైద్యులు చెప్పారని లోసుల రాజ బాబు అన్నారు. చిన్నారికి సహాయం అందించే దాతలు పోన్‌పే 9491949224కు ఫోన్‌పే చేస్తే వారి కుటుంబీలకు అందిస్తామన్నారు.

# స్మశానవాటికకు స్థలం ఇప్పించాలంటూ ఆదివాసీల అర్జీ

రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త



జెడ్డంగి గ్రామచైతన్యనగర్‌కు గిరిజనులకు గత 40సం.లుగా స్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు ఆద్వర్యంలో ఆదివాసీయులు మంగళవారం రాజవొమ్మంగి తహాశీల్ధారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారికి అర్జీని ఇచ్చారు. స్మశానవాటిక కోసం మదేరువాగు దాటవలసి వస్తోందని, ఈవర్షాకాలంలో కాలువ ఎలా దాటగలమని రాంబాబు అన్నారు. వెంటనే స్మశానవాటిక కోసం స్థలం కేటాయించకపోతే నిరసన కార్యక్రమాలను చేపడతామని ఆదివాసీయులు అన్నారు. ఈకార్యక్రమంలో తెడ్డ రాంబాబు, తెడ్ల రాజేష్, తీగల దుర్గాప్రసాద్, పొడుగు మల్లిఖార్జున్, పూసం లోవకుమార్, తెడ్ల శ్రీకాంత్, మొసరి కృష్ణ, బచ్చలి తాతారెడ్డి, కొండోజు ప్రకాష్, తొంటా శివ, బాబి, తెడ్ల ఇంద్రకుమార్ పాల్గొన్నారు.

# సంఘ సేవకురాలు సత్యవతి ఇక లేరు

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త



విశాఖ నగరానికి చెందిన ప్రముఖ సంఘసేవకురాలు సత్యవతి (97) మృతిచెందారు. సిరిపురంలో గల అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న ఆమె గత కొన్ని రోజులుగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.ఈమెకు ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. ఆమె ఎందరో నిరుపేదలను అక్కున చేర్చుకుని తనకున్న దానిలో ఎంతో కొంత సహాయం చేయడమే కాకుండా, తన కుమారుడి సహకారంతో సేవా భావంతో ఆలయాలకు, ఆశ్రమాలకు, శరణాలయాలకు, స్వచ్ఛంద సంస్థలకు, వస్త్రాలను, విరాళాలు అందచేసి దయగల సహృదయవాసిగా ఆమె గుర్తింపు పొందారు.

# 27న జడ్పీ సర్వసభ సమావేశం

## జడ్పీ సీఈవో ఎం.పోలినాయుడు

విశాఖపట్నం,జూలై 23 ప్రభాతవార్త

జిల్లా ప్రజా పిరిషత్ సర్వసభ్య సమావేశం జులై27న నిర్వహిస్తున్నాట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి.ఎం.పోలినాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అద్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని పేర్కొన్నారు. సర్వసభ్య సమావేశానికి సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సమావేశానికి అన్ని శాఖలు జిల్లా శాఖల అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలకు సంబంధించిన పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పి సీఈవో సూచించారు.


इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD

**ఇండియన్ బ్యాంక్**
**విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్**
డి.నెం.30-9-3, శారదా స్ట్రీట్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం

అనుబంధం-IV {రూల్-8(1)}

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న లోను బకాయి **రూ.1,08,31,364.00/- (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) + అంగీకరించిన రేటు ప్రకారం తదుపరి వడ్డీ కలిపి మొత్తమును** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ఋణగ్రహీతలు / హామీదారులు: (1). M/s. కమల్ రెడీ మిక్స్ కాంక్రీట్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ ఎస్. కమల్ కుమార్,** డి.నెం.45-58-17, పెంట్ హౌస్, ఇందు ఎన్‌క్లేవ్, నరసింహా నగర్, సాలిగ్రామపురం, విశాఖపట్నం-530024 (ఋణగ్రహీత). **(2). శ్రీ సుదియ కమల్ కుమార్, తండ్రి: రామారావు,** డి.నెం. 45-58-17, పెంట్‌హౌస్, ఇందు ఎన్‌క్లేవ్, నరసింహా నగర్, సాలిగ్రామపురం, విశాఖపట్నం-530024 (మేనేజింగ్ పార్టనర్ & హామీదారు), **(3). శ్రీమతి సుదియ హరిణి, భర్త: కమల్ కుమార్,** డి.నెం. 45-58-17, పెంట్‌హౌస్, ఇందు ఎన్‌క్లేవ్, నరసింహా నగర్, సాలిగ్రామపురం, విశాఖపట్నం-530024 (పార్టనర్, హామీదారు & తనఖాదారు). **(4). M/s. కమల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, మేనేజింగ్ పార్టనర్: శ్రీ ఎస్. కమల్ కుమార్,** డి.నెం. 45-58-17, పెంట్ హౌస్, ఇందు ఎన్‌క్లేవ్, నరసింహా నగర్, సాలిగ్రామపురం, విశాఖపట్నం-530024 (హామీదారు & తనఖాదారు) వారిని కోరుతూ **07.05.2024 వ తేదీన డిమాండ్ నోటీసును జారీ చేసినారు.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది **20.07.2024న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **ఇండియన్ బ్యాంక్** వారికి తేది. 19.07.2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.1,12,17,347/- (అక్షరాల ఒక కోటి పన్నెండు లక్షల పదిహేడు వేల మూడు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు** వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొత్తమునకు లోబడివుంటాయి.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలపై మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులతో వ్యవహరించే అక్కడ రూపొందించబడిన నియమాలపై మేము దృష్టి సారిస్తాము.

**తనఖాపెట్టిన ఆస్తుల వివరములు**

**ఐటమ్ నెం-I:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం. 34/2, పట్టా నెం. 23, అసెస్‌మెంట్ నెం. 10001873295, డి.నెం. 1-23/40, "ఇందూ'స్ భోగవిల్లి ఎన్‌క్లేవ్" మొత్తం 891.68 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 48.22 చ॥గ॥ లేదా 40.32 చ॥మీ॥ స్థలం వాటాతో 3వ అంతస్తులోని 1480 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ ఏరియా 60 చ॥అ॥ కలిగిన **ఫ్లాట్ నెం.302. ఆస్తికి హద్దులు:** తూర్పు: పోతిన ఆదినారాయణ అమ్మిన ఆస్తి, పడమర: పోతిన అప్పారావు అమ్మిన ఆస్తి, దక్షిణం: భోగవిల్లి వెంకటేశ్వరరావు మిగతా ఆస్తి, ఉత్తరం: రోడ్డు వెడల్పుకు విడిచిపెట్టినది మరియు తరువాత 20 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు: 122.3 అ॥ లేదా 37.26 మీ॥, పడమర: 112.4 అ॥ లేదా 34.23 మీ॥, దక్షిణం: 70.8 అ॥ లేదా 21.53 మీ॥, ఉత్తరం: 67.0 అ॥ లేదా 20.42 మీ॥. **3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302కు హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం. 303, దక్షిణం: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా. **ఫ్లాట్ యజమాని:** M/s. **కమల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్.**

**ఐటమ్ నెం-II:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం. 34/2, పట్టా నెం. 23, అసెస్‌మెంట్ నెం. 10001873294, డి.నెం. 1-23/39, "ఇందూ'స్ భోగవిల్లి ఎన్‌క్లేవ్" మొత్తం 891.68 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 40.94 చ॥గ॥ లేదా 34.231 చ॥మీ॥ స్థలం వాటాతో 3వ అంతస్తులోని 1118 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ ఏరియా 60 చ॥అ॥ గల **ఫ్లాట్ నెం. 301. ఆస్తికి హద్దులు:** తూర్పు: పోతిన ఆదినారాయణ అమ్మిన ఆస్తి, పడమర: పోతిన అప్పారావు అమ్మిన ఆస్తి, దక్షిణం: భోగవిల్లి వెంకటేశ్వరరావు మిగతా ఆస్తి, ఉత్తరం: రోడ్డు వెడల్పుకు విడిచిపెట్టినది మరియు తరువాత 20 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు: 122.3 అ॥ లేదా 37.26 మీ॥, పడమర: 112.4 అ॥ లేదా 34.23 మీ॥, దక్షిణం: 70.8 అ॥ లేదా 21.53 మీ॥, ఉత్తరం: 67.0 అ॥ లేదా 20.42 మీ॥. **3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.301కు హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం. 304, దక్షిణం: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం. **ఫ్లాట్ యజమాని:** M/s. **కమల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్.**

**ఐటమ్ నెం-III:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం. 34/2, పట్టా నెం. 23, "ఇందూ'స్ భోగవిల్లి ఎన్‌క్లేవ్" బ్లాక్-బి (ఉత్తరం బ్లాక్), మొత్తం 891.68 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 445.84 చ॥గ॥ లేదా 372.78 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 44.584 చ॥గ॥ లేదా 37.27 చ॥మీ॥ వాటా స్థలంతో 1వ అంతస్తులోని 1350 చ॥అ॥ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ ఏరియా 60 చ॥అ॥ గల **ఫ్లాట్ నెం. 104. ఆస్తికి హద్దులు:** తూర్పు: పోతిన ఆదినారాయణ అమ్మిన ఆస్తి, పడమర: పోతిన అప్పారావు అమ్మిన ఆస్తి, దక్షిణం: భోగవిల్లి వెంకటేశ్వరరావు మిగతా ఆస్తి, ఉత్తరం: రోడ్డు వెడల్పుకు విడిచిపెట్టినది మరియు తరువాత 20 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు: 122.3 అ॥ లేదా 37.26 మీ॥, పడమర: 112.4 అ॥ లేదా 34.23 మీ॥, దక్షిణం: 70.8 అ॥ లేదా 21.53 మీ॥, ఉత్తరం: 67.0 అ॥ లేదా 20.42 మీ॥. **1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.104కు హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. 101, పడమర: శూన్యాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం. **ఫ్లాట్ యజమాని: శ్రీమతి సుదియ హరిణి.**

**ఐటమ్ నెం-IV:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పోతినమల్లయ్యపాలెం గ్రామం, ఎస్.నెం.34/2, పట్టా నెం.23, "ఇందూ'స్ భోగవిల్లి ఎన్‌క్లేవ్" బ్లాక్-బి (ఉత్తరం బ్లాక్), మొత్తం 891.68 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 445.84 చ॥గ॥ లేదా 372.78 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 44.584 చ॥గ॥ లేదా 37.27 చ॥మీ॥ స్థలం వాటాతో 2వ అంతస్తులోని 1590 చ॥అ॥ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కారు పార్కింగ్ 60 చ॥అ॥ గల **ఫ్లాట్ నెం.202. ఆస్తికి హద్దులు:** తూర్పు: పోతిన ఆదినారాయణ అమ్మిన ఆస్తి, పడమర: పోతిన అప్పారావు అమ్మిన ఆస్తి, దక్షిణం: భోగవిల్లి వెంకటేశ్వరరావు మిగతా ఆస్తి, ఉత్తరం: రోడ్డు వెడల్పుకు విడిచిపెట్టినది మరియు తరువాత 20 అ॥ వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు: 122.3 అ॥ లేదా 37.26 మీ॥, పడమర: 112.4 అ॥ లేదా 34.23 మీ॥, దక్షిణం: 70.8 అ॥ లేదా 21.53 మీ॥, ఉత్తరం: 67.0 అ॥ లేదా 20.42 మీ॥. **2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.202కు హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం 203, దక్షిణం: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా. **ఫ్లాట్ యజమాని: శ్రీమతి సుదియ హరిణి.**

**తేది : 20.07.2024**
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## 99 వాహనాలపై కేసులు నమోదు

**బి.హెచ్.సిరీస్ వాహనదారులు వెంటనే పన్ను చెల్లించాలి -ఉప రవాణా కమీషనర్ రాజారత్నం**



మాధవధార, జూలై, 23, ప్రభాతవార్త

బి. హెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ నెంబర్లతో ఆంధ్రప్రదేశ్ లో తిరుగుతున్న వాహనాలకు సంబంధించిన వాహనదారులు వెంటనే పన్నును చెల్లించాలని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకే దేశం,ఒకే రిజిస్ట్రేషన్ (వన్ నేషన్ వన్ రిజిస్ట్రేషన్) విధానంతో ఏర్పాటు చేయబడిన భారత్ రిజిస్ట్రేషన్ నెంబరును కలిగి ఉంటే,అదే నెంబరుతో దేశ వ్యాప్తంగా వాహనమును వినియోగించుకోవచ్చు అన్న ఆలోచనలో వినియోగదారులు ఉన్నారు.కాని బి. హెచ్ రిజిస్ట్రేషనుతో పాటు,సంబంధిత రాష్ట్రం పన్ను చెల్లించి మాత్రమే అట్టి వాహానాన్ని వినియోగించాలి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మోటారు వాహనాల పన్నును చెల్లించకుండా వాహనాన్ని వినియోగిస్తున్నారు. అట్టి వాహనాదారులు వెంటనే తమ వాహనాన్నికి సంబంధించిన మోటారు వాహనాల పన్నును ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో చెల్లించి మాత్రమే తమ వాహనాన్ని ఉపయోగించాలని రాజారత్నం తెలిపారు .బి హెచ్ సీరీస్ వాహనాల పై ప్రత్యేక తనిఖీలు చేసి పన్ను చెల్లించకుండా తిరుగుతున్న 99 వాహనాలపై కేసులు నమోదు మరియు 2 కోట్ల 12 లక్షల పన్ను మరియు 20 లక్షల అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా ఎవ్వరైనా బి హెచ్ సీరీస్ సంబంధించిన పన్ను చెల్లించాల్సి ఉంటే అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చునని ఆయన తెలిపారు.ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన అన్నారు.

## ఇది శుభ పరిణామం సంతోషంగా ఉంది : 'రవిరాజు'



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024 25 సంవత్సరం బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు పెద్ద పీట వేయడం సంతోష్ దాయకమని ఇది శుభ పరిణామం భవిష్యత్తులో మరింతగా అభివృద్ధికి చేయూత అందబోతుందని కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు అన్నారు. ఒక్క రాజధాని నిర్మాణానికి 15000 కోట్లు మంజూరు చేయడమే కాకుండా రైతులు చిరకాల కోరిక పోలవరం నిరుద్యోగులు ఆశ కోస్టల్ కారిడార్ ఇదే కాకుండా రైతాంగానికి మేలు కలిగే విధంగా ముందడుగు వేయడం శుభపరిణామం అన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ తో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరులకు అభినందనలు తెలిపారు.

## నక్కపల్లిలో కూటమి నాయకులు సంబరాలు



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 2024ు 2025 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్కు పెద్దపేట వేయడంతో కూటమి నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మిఠాయిలు పంచి జై చంద్రబాబు, జై మోడీ, జై పవన్ కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి , పోలినాటి నానాజీ ,కేవీ సత్యనారాయణ, దేవరపు లోవరాజు, కోసూరి నానిబాబు, నరేష్, బద్రి, బొక్కు రాంబాబు, జెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల్లో ఏర్పాటు చేయాలి : కలెక్టర్ కు వినతి..

నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త



సిఆర్డి పరిధిని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విషయమై ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టర్ కార్యాలయంలో కాదని ఎంపిక చేసిన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్కు వినతిపత్రం అందజేశారు. ఆ అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రామకృష్ణ ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

## పేట బయ్యవరం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి ఉత్సవాలు.....



ఎలమంచిలి,జూలై, 23, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం పేట బయ్యవరం పాఠశాలలో హెచ్ఎం బొడ్డేడ సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా శిక్షా సప్తాహ్ రోజువారి కార్యక్రమాలు పునాది అభ్యాసన సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం ద్వారా విద్యార్థులు తయారుచేసిన బోధనోపకరణాలు ప్రదర్శన అనంతరం స్వతంత్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్ చంద్రశేఖర్ గురించి ఉపాధ్యాయుడు పిలా రవీంద్ర వారు చేసిన ఉద్యమాలు గురించి పిల్లలకు అవగాహన కల్పించారు తిలక్ చిత్రపటం నాకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి కె వీరభద్రరావు బీవీ ధనలక్ష్మి కృష్ణవేణి ఎన్ శ్రీనుబాబు విద్యార్థులు పాల్గొన్నారు

## కౌలు రైతులకు అవగాహన సదస్సు

నర్సీపట్నం జూలై, 23, ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామ సచివాలయం వద్ద కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈర్ల రాజేశ్వరి మాట్లాడుతూ భూయజమానికి నష్టం కలగకుండా కౌలుదారునికి అనేక లాభాలు కల్పించే ఈ సిసిఆర్సి కార్డులను ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. మండల వ్యవసాయాధికారి డి. అప్పారావు మాట్లాడుతూ 11 నెలల కాల వ్యవధితో సిసిఆర్సి కార్డులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్డులు పొందడం ద్వారా పంటపై సర్వ హక్కులు సాగుదారునికి చెందుతాయని దీని వలన రాయితీపై అందించే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందించే ఇతర పథకాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టపరిహారం, పంట రుణాలు, పంట అమ్మకం సాగుదారుని పేరు మీద చేసుకోవచ్చని అవగాహన కల్పించారు. 11 నెలలు మాత్రమే కాలపరిమితి ఉంటుందని, భూమి మీద సర్వహక్కులు భూయజమానికి చెందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రాజునాయుడు, మాజీ ఎంపిటిసి ఈర్ల రాజబాబు, గ్రామ రైతులు, కౌలుదారులు, వీఆర్వో సింహాచలం, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతి



నర్సీపట్నం జూలై, 23, ప్రభాతవార్త

నర్సీపట్నం సిఐటియు కార్యాలయంలో కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వర్ధంతి కార్యక్రమాన్ని ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా ట్రెజరర్ కేవీ. సూర్యప్రభ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ నిర్మించిన మహిళా సైనిక దళంలో కెప్టెన్గా పనిచేశారన్నారు. వృత్తిరీత్యా డాక్టర్ కావడంతో సైన్యానికి, పేద ప్రజలకు వైద్య సేవలు అందించారని చెప్పారు. అలాగే ఐద్వా జిల్లా జాతీయ నాయకులుగా బాల్య వివాహాలకు, మద్యపానం, మహిళలపై జరుగుతున్న హింసా, అత్యాచారాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కొరకు మహిళలను చైతన్యం కల్పించడానికి కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షులు ఎల్. గౌరీ. కే.ప్రసన్న, ఎల్. లక్ష్మీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, అడిగర్ల రాజు, ఎస్.సత్తిబాబు, కె.శ్రీనివాసరావు, డి.శివ తదితరులు పాల్గొన్నారు.


## అన్ని శాఖల సమాచారము అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్

చింతూరు, జూలై, 23, ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ శాఖలకు సంబంధించిన వరద సహాయక చర్యలపై కమాండ్ కంట్రోల్ రూమ్ లో అన్ని రకాలైన సమాచారం అందుబాటులో ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఐటిడిఏ కమాండ్ కంట్రోల్ రూమ్ లో వివిధ శాఖలకు సంబంధించిన వివరాలు జిల్లా కలెక్టర్ వారితో పాటు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్, పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ సరళ వందనం,చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ వరద సహాయక చర్యలు వరద బాధితులకు ఎప్పటికప్పుడు చేపట్టే విధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ లో వరదలకు సంబంధించిన వివరాలున్న ఎప్పటికప్పుడు సిద్ధంగా పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో బ్రహ్మాజీరావు, డిపిఓ కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి రఘునందన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ




ఎలమంచిలి,జూలై, 23, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం మూలజంప గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం మండల పార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరావు స్కూల్ కమిటీ చైర్మన్ వేగి శివశంకర్ వేగి రామ శంకర రావు ,వేగి భాస్కరరావు లోవరాజు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హుద్ హుద్ ఇండ్లను పరిశీలించిన అధికారులు

గాజువాక, జూలై, 23,ప్రభాతవార్త



జీవీఎంసీ 62 వ వార్డులో హుధ్ హుధ్ ఇండ్లను జీవీఎంసీ జోన్ -5 ఎ ఇ సూర్యారావు రీ వెరిఫికేషన్ చేశారు. మంగళవారం 62వ వార్డులోని వివిధ ప్రాంతాలలో సంబంధించిన అనంతరం తదుపరి చర్యలు త్వరలోనే చేపడతామని అన్నారు. ఆయన వెంట సూర్యారావు, అయ్యలరావు, వార్డు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలినాయుడు, ప్రధాన కార్యదర్శి నీలంరాజు , ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీధర్, వార్డు ప్రచార కార్యదర్శి దుర్గారావు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు వ్యతిరేకం కాదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించండి..

**నిబంధనలను పాటించండి.." కంబాల అమ్మోరయ్య"**



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

చెన్నై పెట్రో కారిడాకు సంబంధించిన ప్రజా అభిప్రాయాసేకరణకు హాజరైన ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య మాట్లాడుతూ పెట్రో కారిడార్ సంబంధించిన నిబంధనలను పాటించాలని, చెన్నై ఇండస్ట్రియల్ పెట్రో క్యారడార్ సంబంధించిన కంపెనీల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నష్టపోయిన భూములకు గల మత్స్యకారులకు న్యాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించా లని కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ శాఖలో కోరారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు అమ్మోరయ్య తోపాటు రైతు రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వాసపల్లి నూకరాజు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల శ్రీను, ఎస్. రాయవరం మండల అధ్యక్షులు చేపల రాజు, నక్కపల్లి మండల అధ్యక్షులు పిక్కి నూక నాదం, పాయకరావుపేట మండల అధ్యక్షులు గరికన శ్రీను తదితర మత్స్యకార సంఘ నేతలు పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మకు వెండి బహూకరణ



అనకాపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

గవరపాలెం శతకం పట్టు లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పలాస వాస్తవ్యులు పందిరి రామారావు 1/2 కేజీ వెండి అమ్మవారికి మంగళవారం బహుకరించారు. ఆయనను ఆలయ నిర్వాహకులు కాండ్రేగులనాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ సాలువాతో సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బాబు పంతులు ఆలయ విశిష్టతను రామారావు కి వివరించారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించడంలో కాండ్రేగులనాయుడు కీలక భూమిక పోషిస్తారని రామారావు కొనియాడారు. దసరా ఉత్సవాలు గురించి ఎస్ఎం నాయుడు రామారావు కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎం నాయుడు దంపతులు, బుద్ధ భూలోక నాయుడు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుర్రగరువు గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించండి : పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస.విశ్వేశ్వరరాజు ఆదేశం



పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ గుర్రం గురువు గ్రామంలో గిరిజన ప్రజానీకం జ్వరాలు భారినపడి ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు చరవాణి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామాలను సందర్శించి మెరుగైన వైద్యం అందించాలని వెంటనే మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ఆదేశించారు. వైద్యం అందక ఏ ఒక్క గిరిజనుడూ ఇబ్బంది పడకూడదని ఈ ఎపిడెమిక్ సీజన్ లో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. వైద్య సిబ్బంది గ్రామాలను సందర్శించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతీ గ్రామానికి ఫాగింగ్ చేయాలని స్ప్రేయింగ్ ద్వారా దోమల పెరుగుదలను నివారించాలని ఆదేశించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, కాసిన నీటిని తాగాలని కోరారు.

## అనకాపల్లి జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా సుందరయ్య (బాబి)



అనకాపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు గా వెదురుపర్తి సుందరయ్య (బాబీ) నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని స్వర్ణకార కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని సంఘ పెద్దలందరికీ కలుపుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని తక్షణమే ఈ నియామకం అమల్లోకి వస్తుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. బాబి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కుర్లపల్లి రంగాచారి ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం. పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు కోటిపల్లి శ్రీను, కొమ్మోజు మల్లిబాబు, అమ్మోజి శ్రీను. తదితరులు ఉన్నారు.

## హెల్త్ వాలంటీర్‌లను నియమించాలి



పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

గిరిజన విద్యాసంస్థలలో హెల్త్ వాలంటీర్ లను, వైద్య శిబిరాలు నిర్వహించాలన్ని రాష్ట్ర ప్రభుత్వనికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ. అశోక్ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ. అశోక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఈ మధ్యకాలంలో గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో 60 మందికి పైగా చనిపోయారని విద్యా సంస్థల్లో హెల్త్ వాలంటీర్లను నియమించాలని అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్స్ స్కూళ్లలో స్థానిక మాతృభాష ఉపాధ్యాయులను నియమించాలని, ఏకలవ్య పాఠశాలలలో సొంత భవనాలను పూర్తిచేయాలన్నారు. పాడేరు కేంద్రంగా గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అదనంగా బాలికల గురుకుల కళాశాల ఏర్పాటు చేయాలని, గురుకులాల్లో బాలికలకు అదనంగా సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కొరరు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కె.కార్తీక్ శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు పి.చిన్నారావు,సింహాద్రి,నిర్మలా,విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి నాణ్యతపై కమిటీ తనిఖీలు

నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట నుంచి సీహెచ్ఎల్ పురం వరకూ గత ఏడాది నిర్మించిన ఆ ర్అండ్బ రహదారి నిర్మాణ పనులను మంగళవారం ఉన్నత స్థాయి కమిటీ బృందం పరిశీలించింది. సుమా య 8.5 కి.మీ పొడవునా. రూ. 3.2 కోట్ల వ్యయంతో గత ఏడాది రహదారిని నిర్మించారు. సంబంధిత కాంట్రాక్ట రు 3 ఏళ్ల పాటు ఈ రహదారి నిర్వహణా పనులను చూడాల్సివుంది. రహదారి నాణ్యత ప్రమాణాలపై కేంద్ర కమిటీ ప్రతినిధి బినయ్ సింహ్ తనిఖీలు నిర్వహించారు. స్థానిక డీఈ ఎన్.కుమార్ రాజు, ఏఈ ఎస్వీ రా జులతో మాట్లాడారు.

## పేటలో 'తోట' జనసేన సభ్యత్వ నమోదు..



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభమైన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లో జరిగిన ఈ కార్యక్రమంలో నగేష్ సభ్యత్వం తీసుకొని జనసేన పార్టీ కార్యకర్తగా చేరడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరుల ఆధ్వర్యంలో 15 వేల కోట్లు నిధులు కేటాయించడమే కాకుండా పోలవరం పనులు పూర్తి చేసేందుకు అర్పించిదగ్గ విషయమని నగేష్ అన్నారు.

## కొత్త పాడేరులో కూలిన ఇంటి గోడ



పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

మన్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాడేరు మండలం కొత్తపాడేరు గ్రామంలో నివసిస్తున్న గొల్లోరి రాములమ్మ కు చెందిన పెంకుటిల్లు గోడ కూలిపోయింది.దీంతో నిరాశ్రాయురాలైంది.ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయాలని బిజెపి అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ కోరారు.

## వర్షాలకు ఛిద్రమైన గ్రామీణ రోడ్లు - వాహన చోధకులకు అగచాట్లు



ఆనందపురం, జూలై, 23, ప్రభాతవార్త

తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల రోడ్లు చిన్నాభిన్నమయ్యాయి. రోడ్లు కోతకు గురై గోతులు ఏర్పడడంతో వాహన చోదకులు ఇక్కట్లు పడుతున్నారు. నీళ్ళకుండీలు జంక్షన్ నుంచి పద్మనాభం వెళ్లే రూట్లో చాలా చోట్ల రోడ్డు కొరివేతకు గురైంది. గిడిజాల, ముచ్చర్ల, రేగానిగూడెం, చిన్నయ్యపాలెం గ్రామాల వద్ద వరద నీరు రోడ్డుపై నుంచే ప్రవహించింది. దీంతో రోడ్డు కోరివేతకు గురై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి రాళ్లు తేలిపోయాయి. దీంతో ఆ గోతులలో వర్షం నీరు చేరి ఏది రోడ్డు ఏది గొయ్యో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రివేళ ఆ గోతులలో పడి ద్విచక్ర వాహనదారులు గాయాలు పాలవుతున్నారు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మన్యంలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు..

**ఉధృతంగా ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న ప్రధాన గెడ్డలు.. వాగులు..వంకలు: మన్యంలోతెగిన రవాణా వ్యవస్థ:**

పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఏజెన్సీలో గత పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మన్యంలో ఉన్న ప్రధాన గెడ్డలు మత్యగేడ్డ,రాళ్ళగెడ్డ, రాయిగెడ్డ, గేమ్మెలిగెడ్డ, కొత్తపల్లి జలపాతం,మత్యగుండం వరద నీటితో ఉధృతంగా ప్రమాద కారణంగా ప్రవహిస్తూ ఉన్నాయి.దీంతో ఆయా గ్రామాలకు గిరిజనుల రాకపోకలు తెగిపోయాయి. ఏజెన్సీలో వాగులు,వంకలు ప్రమాదకరంగా పొంగు ప్రవ హిస్తున్నాయి. లోతట్టు గిరిజన గ్రామాలకు రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించుకు పోయాయి.అలాగే గిరిజన రైతులు దుక్కు దున్ని వరినాట్లు వేసిన పంట పొలాల్లోకి వర్షం నీరు చేరి పొలాలు నిండు కుండలా ఉన్నాయి. కాల్వలు, వాగులకు అనుకొని ఉన్న పంటపొలాల్లో వరద నీరు వెళ్లడంతో కొన్ని చోట్ల వరినాట్లు కొట్టుకుపోయాయి.ఇదే వర్షం మరో వారం రోజులు కొనసాగితే వరినాట్లు వేసిన పంట పొలాలు పూర్తిగా నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది.ఈ వర్షం ఖరీఫ్ వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నా పొలాలన్నీ నిండు కుండలా ఉండటంతో వ్యవసాయపనులకు ఇబ్బందిగా మారింది.మన్యంలో ఈ వాగు చూసినా,ఈ గెడ్డ చూసినా ఏవంక చూసినా వరద ఉద్రిక్తత కొనసాగుతూనే ఉన్నాయి.దీంతో మన్యం అంతా చల్లని వాతావరణం నెలకొంది.మన్యం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన ఎంపిటిసి 'మెరుగు'



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అమరావతిలోని మండలంలోని పెద్ద తీనార్ల ఎంపిటిసి మెరుగు నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సంబంధించిన పలు విషయాలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు ఆమెను కలిశారు.



## గుర్రగరువులో వైద్య శిబిరం ఏర్పాటు

**40 మందికి వైద్య పరీక్షలు - 6 గురికి సాదారణ జ్వరాలు**

**ఈదుల పాలెం వైద్యాధికారి డా. సరసింహారావు**


పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

మండలంలోని మోదాపల్లి పంచాయతీ గుర్రగరువు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి 40 మందికి వైద్య సేవలు అందించామని ఈదుల పాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. నరసింహారావు తెలియ జేసారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి గుర్రగరువు గ్రామంలో జ్వరాలు ఉన్నాయని సమాచారం రావడంతో వెంటనే వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసారు. ఐ.టి.డి. ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశాల మేరకు గుర్ర గరువు గ్రామంలో లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ఆరుగురు సాదారణ జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య సేవలు అందించి మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎస్ వరహాల నాయుడు, హెచ్. వి. కొండమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి ధనుంజయ్, ఎ. ఎం. ఓ సోముదొర తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా..కలెక్టర్ గారు... ఈ బాధలు పడలేము...

**పోలవరం ప్యాకేజీ పునరావాసం కల్పించండి.... వెళ్ళిపోతాము.**

**సురక్ష ప్రాంతాలకు తరలిపోవడానికి బ్రిడ్జి నిర్మించండి..గ్రామ ప్రజలు..**



ఎటపాక, జూలై, 23, ప్రభాతవార్త

అయ్యా కలెక్టర్ గారు ఈ గోదావరి వరదల బాధలు మేము పడలేము మాకు పోలవరం ప్యాకేజీ పునరావాసం కల్పించాలి అని నెల్లి పాక గ్రామ వాసులు గోదావరి వరదల ముంపు ప్రాంతాల పర్యటన లో భాగంగా నెల్లి పాక గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముందు గ్రామస్తులు తమ గోడును వినిపించారు..అలాగే పోలవరం కాంటూరు లెవల్ 41 లో మా గ్రామాన్ని చేర్చాలి అని అన్నారు..స్పందించిన కలెక్టర్ మీ ఒక్క సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాను అని కలెక్టర్ హామీ ఇచ్చారు. వరద బాధితులకు అధికారులు ఎప్పుడు అందుబాటు లో ఉంటారు అని ఎవరు వరదల దృష్ట్యా అధైర్య పడవద్దు అని ప్రభుత్వం మిమల్ని అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు.కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్,రంపచోడవరం పి ఓ చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## సకాలంలో వరద బాధితులకు సహాయం అందించండి : కలెక్టర్ దినేష్ కుమార్



ఎటపాక, జూలై, 23, ప్రభాతవార్త

వరద బాధితులకు సహాయాలు సకాలంలో అందించే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మంగళవారం వరద ముంపు ప్రాంతాలలో పర్యటన లో భాగంగా ఎటపాక మండలం లోని జరిగిన సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమును ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ..... రెవెన్యూ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఆర్ డబ్ల్యు యస్ ద్వారా వాటర్ ప్యాకెట్లు సరఫరాతో పాటు మరమ్మత్తులకు గురైన బోర్లు రిపేర్లకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రోడ్లు కట్ వివరాలు తయారు చేసే సమర్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముంపు మండలాల్లోని గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రిలో చేర్చాలని వైద్య శిబిరాలు వరద బాధితులకు అందుబాటు లో ఉండేవిధంగా ఏర్పాటు చేయాలి అని వైద్యాధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ రకాలైన సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం గిరిజన బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి మౌలిక వసతులు గురించి ఆరా తీశారు. వంట షేడ్ లేదు అని దానిని నిర్మించాలి అని వార్డెన్ కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశం

ఎలమంచిలి,జూలై, 23, ప్రభాతవార్త



పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం , ఎం కామ్ చదివిన కళాశాల పూర్వ విద్యార్థి అన్నం గణేష్ కు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశం లభించనుంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పోలిరెడ్డి చెప్పిన వివరాల ప్రకారం కళాశాలలో 2017 - 2022 మధ్య బీకాం, ఎం.కామ్ విద్యనభ్యసించిన కళాశాల పూర్వ విద్యార్థి అన్నం గణేష్ ఇటీవల చైనా దేశంలో జరిగిన అంతర్జాతీయ పారా ఒలింపిక్ పోటీలలో భారతదేశం తరపున పాల్గొని బీచ్ వాలీబాల్ పోటీలలో భారతదేశం రజిత పథకం సాధించడంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వపు పారా ఒలింపిక్ వాలీబాల్ ఫెడరేషన్ ఒక సర్టిఫికెట్ ను గణేష్ కు పంపించారు . దీనిప్రకారం భారతదేశ నుంచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించడమే కాకుండా ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సంపాదించినందుకు గణేష్ కు కేంద్ర ప్రభుత్వం క్రీడా కేటగిరీ ఉద్యోగాలలో గ్రూప్ సి కేటగిరీ ఉద్యోగానికి అర్హత లభించింది. ఈ మేరకు ఇటీవల గణేష్ కు సర్టిఫికెట్ను అసోసియేషన్ పంపించింది. ఈ సర్టిఫికెట్ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ పోలిరెడ్డి చేతుల మీదుగా గణేష్ కు అందించారు.అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అర్హతను సాధించినందుకు గణేష్ ను,శిక్షణను ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పోలిరెడ్డిని ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ తో పాటు అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బంది అభినందించారు.

## కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు : వైఎస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు



ఎటపాక, జూలై, 23, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లి పాక సీత పురం తోటపల్లి తదితర వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద బాధిత కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల పట్ల జరిగిన సమీక్ష సమావేశం లో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు అరకు పార్లమెంటరీ కార్యదర్శి పెనుబల్లి సాయి బాబు వరద ముంపు ప్రాంతాలలో ఉన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పరిశీలిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. స్పందించిన కలెక్టర్ సీసీ కెమెరాలు పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి అని అధికారులను ఆదేశించారు.అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనాలను సిజ్ చేయాలి అని పోలీస్ రెవిన్యూ శాఖలను ఆదేశించారు.

## సీలేరులో బియ్యం పంపిణీ అవకతవకలపై విచారణ ప్రారంభించిన అధికారులు

**పూర్తిస్థాయి విచారణతో నివేదిక అందజేస్తాం: అధికారులు**

**336 కార్డుదారులకు అందున్న రేషన్ బియ్యం**



గూడెం కొత్తవీధి, జూలై, 23, ప్రభాతవార్త

మండలంలో సీలేరు పంచాయితీలో రేషన్ పంపిణీ అవకతవకలపై ఎట్టకేలకే అధికారులు విచారణ చేపట్టారు. నిన్నటి రోజున వార్త పత్రికలో ప్రచురితమైన లబ్ధిదారులకు అందని రేషన్ బియ్యం-పట్టించుకోని అధికార యంత్రాంగం శీర్షికను స్పందించిన అధికారులు తక్షణమే సీలేరు పర్యటించి విచారణ ప్రారంభించారు. పూర్తి విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని అధికారుల ఆదేశాల మేరకు అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పత్రికలలో వెలువడిన ప్రకటనలతో అధికారులు స్పందించి విచారణ చేపట్టడం తో లబ్ధిదారులకు రేషన్ బియ్యం సక్రమంగా అందుతుందని పూర్తిస్థాయి విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు చేపట్టాలని సర్పంచ్ పాంగి దుర్గో ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు అన్ని యాజమాన్యాల విద్యాసంస్థలకు సెలవు: కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఈనెల 24వ తేదీన అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు సెలవు అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను తల్లిదండ్రులు బయటకు పంపించకూడదని చెప్పారు. అదేవిధంగా ప్రజలు గెడ్డలు, వాగులు దాటి ప్రయాణించ కూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు.

## పునరావాస కేంద్రాల వెంట సిపిఎం నేతల సుడిగాలి పర్యటన

**వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్**

వి.ఆర్.పురం, జూలై, 23, ప్రభాతవార్త



కొండలు, గుట్టలు, అడవులు ఇలా ఎక్కడ బడితే అక్కడ పునరావాస కేంద్రాల్లో (గుడారాల్లో ) తలదాచుకుంటున్న వరద బాధితులను సిపిఎం నేతలు పరామర్శించారు. మంగళవారం ఎంపిపి కారం లక్ష్మి, స్దానిక ప్రజా ప్రతినిధులు పూనెం ప్రతీప్ కుమార్, పులి సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబుల ఆధ్వర్యంలో సిపిఎం బృందం వరద బాదితుల నివాస ప్రాంతాల వెంట సుడిగాలి పర్యటన చేశారు. వరద బాధితులను పరామర్శిస్తు, వారి సాధక, బాధలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శకు వెళ్లిన సిపిఎం నేతలకు శ్రీరామగిరి వాసులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ప్రతీ ఏడాది ఈ వరదలతో ఎగలేకపోతున్నామని ప్రభుత్వాలు మాకు ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ,పరిహారం చెల్లించి, పక్కా ఇళ్లు నిర్మించి,ఇక్కడి నుండి తరలిస్తే, హాయిగా వెళ్ళిపోతామని వారు వాపోయారు. బాధితులను ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు సత్యనారాయణ మాట్లాడారు. పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం,సర్వం త్యాగం చేస్తున్న ముంపు బాధితులకు ఇంత వరకు పూర్తి స్థాయిలో ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీ, నష్టపరిహారం,పునరావాసం కల్పించకుండా,ప్రాజక్ట్ నిర్మాణం చేపడుతుండటం పర్మదుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వమైనా పోలవరం నిర్వాసితులకు త్వరగా అన్ని విధాల పరిహారం,ప్యాకేజీ చెల్లించి తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పం సత్తిబాబు, చీరపు తాతబాబు, నాళ్ళవరపు ప్రకాష్ రావు, గుండిపుడి లక్ష్మణ్ రావు, కుంజా కన్నయ్య, సోడి మల్లయ్య పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ

పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ను పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అల్లూరి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు తన సిబ్బందితో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లాలోగంజాయి,నాన్ పెయిడ్ లిక్కర్,సారా అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై ఎస్పీ అమిత్ బ్రదర్ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు,అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 24 జూలై, 2024




## 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేస్తా



-విశాఖ అభివృద్ధికి మరింత కృషి
- సిబ్బంది పనితీరుపై స్వయంగా పర్యవేక్షణ
- జివిఎంసి కమిషనర్‌గా సంపత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

9లో

## విఎంఆర్‌డీఏ కమిషనర్‌గా విశ్వనాథన్ బాధ్యతలు



- మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు, సిబ్బంది

5లో

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

- అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



9లో

## మధ్యతరగతికి ఊరట..!

- బంగారంపై సుంకం తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన
- పెన్షనర్లకు బడ్జెట్‌లో కొంత ఉపశమనం
- ఉన్నత చదువులకు రుణం రూ. 10 లక్షలకు పెంపు
విశాఖ - చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్‌కు అనుమతి ...
- మొబైల్ ప్యానల్స్‌పై సుంకం తగ్గింపు
- క్యాన్సర్ ముందులపై సుంకం రద్దు



9లో



జివిఎంసి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ అనంతరం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందజేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ దోహదం



- అనకాపల్లి ఎంపి సిఎం రమేష్
- అమరావతికి రూ. 15 వేలు కోట్లు కేటాయింపుపై హర్షం
- రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషి

9లో

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన సుందరపు

- ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని వినతి



9లో

### తీర ప్రాంత నియంత్రణ జోన్‌పై ..

## ప్రజాభిప్రాయ సేకరణ

- అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



9లో

## కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి మేలు

- విశాఖపట్నం ఏపి ఛాంబర్స్ జోన్ చైర్మన్ శ్రీ శ్రీనాథ్ చిట్టూరి
- స్వాగతించినట్టు ఏపి ఛాంబర్స్ ప్రకటన



9లో



చినగదిలిలో ఉన్న ఈవీఎంల గోదాములను మంగళవారం కలెక్టర్ ఎంఎస్ హరేందర్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈయనతోపాటు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, స్థానిక అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి దీపికా పాటిల్



9లో

## విధుల్లో అలసత్వం వద్దు

- రిజిస్టర్లను అప్డేట్‌గా ఉంచాలి- అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - డిపోను సందర్శించిన సిపి శంఖబ్రత బాగ్చీ



9లో

## సమతుల అభివృద్ధికి పెద్దపీట

- టిడిపి జిల్లా అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ



9లో

## శాంతించని గోదారమ్మ..

- ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి, గోదావరి నదులు
- ముంపులోనే చింతూరు, కూనవరం, విఆర్‌పురం, ఎటపాక మండలాలు
- గ్రామాలను ఖాళీ చేయిస్తున్న అధికారులు
- పునరావాస కేంద్రాలకు తరలి రావాలని అధికారుల ఆదేశాలు
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రెడ్‌క్రాస్ దళాలు



5లో



## బడ్జెట్‌పై సుందరపు హర్షం

విశాఖపట్నం, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌పై ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన విలేఖరులతో మాట్లా డుతూ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఏదైతే ఆశించారో వాటినే పొం దుపర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణానికి అధిక నిధులు కేటాయించడం శుభపరిణామమ న్నారు. అలాగే రాయలసీమ, ఉత్తరాంధ్రలోని వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించడం గర్వించదగ్గ విషయమన్నారు.

## విశాఖలో మరో దారుణం

- రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్ - పిఎంపాలెం పిఎస్ పరిధిలో యువతిపై అత్యాచారం.! - విధులు ముగించుకొని హాస్టల్‌కి వెళ్తుండగా ఘటన
- దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక పోలీస్ బృందం - గోప్యత పాటిస్తున్న పోలీసులు



9లో

## మరపడవలపై లైఫ్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించిన అధికారులు



వి.ఆర్.పురం, జూలై, 23, ప్రభాతవార్త

మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లో మంగళవారం ఫ్లడ్ డ్యూటి (వరద పర్యవేక్షణ విధులు) ల్లో మరపడవల పై ప్రయాణించి విధులు నిర్వహించిన అధికారులు రంపచోడవరం సబ్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఎటపాక సిఐ రామారావు, వి.ఆర్.పురం తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ లు పకడ్బందీగా లైఫ్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించారు. శబరి,గోదావరి నదుల సంగమ ప్రాంతమైన వి.ఆర్.పురం మండలం వద్ద గోదావరి అత్యంత ప్రమాద స్థాయిలో ప్రవహించే విషయం తీరప్రాంత వాసులకు తెలిసిందే. అంతటి ప్రమాదకరమైన గోదావరిలో మరపడవల పై కనీసం లైఫ్ జాకెట్లు సైతం ధరించకుండా, అధికారులు విధులు నిర్వహిస్తున్న విషయమై, వార్త దిన పత్రికలో మంగళవారం ఇదేమి విచిత్రమో...నేడు నిండు గోదావరిలో ప్రయాణం ఇలా...అప్పుడు అడుగంటిన గోదావరిలో ప్రయాణం అలా...అనే శీర్షికన వార్త వెలువడిన విషయం విధితమే. వార్త కథనానికి స్పందన లభించింది. వార్త కథనంలోని వాస్తవాన్ని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన గోదావరి వరద విధుల్లో ఉన్న మరపడవలకు లైఫ్ జాకెట్లు సమకూర్చారు. మరపడవల పై తిరుగుతు విధులు నిర్వహించే, అధికారులు, సిబ్బందికి లైఫ్ జాకెట్లు ధరించేలా హుకుం జారి చేశారు. దీంతో నిన్న మొన్నటి వరకు బుసలు కొడుతు ప్రవహిస్తున్న గోదావరి పై, మరపడవల్లో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా ప్రయాణించిన,వరద సహాయక అధికారులు,సిబ్బంది నేడు చాలా చోట్ల లైఫ్ జాకెట్లు ధరించి కనిపించారు.

## పోలవరం నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజ్, పునరావాసం కల్పించాలి. సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జ

చింతూరు, జూలై, 23, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు పునరావాసం, ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వడం ప్రభుత్వం మర్చిపోయిందని,వెంటనే ఇవ్వాలని చింతూరు డివిజన్ సి పి ఐ పార్టీ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వ వచ్చినా, అధికారులు వచ్చినా పోలవరం నిర్మాణం గురించి ప్రస్తావిస్తున్నారే గాని, నిర్మాణానికి తమ ఉనికిని ఫణంగా పెట్టిన నిర్వాసితులకు పునరావాసం, ప్యాకేజీ ఇవ్వడంలో ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి తాత్సరం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ప్రతి నిర్వాసితునికి రూ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ఆర్ ప్యాకేజీ రూ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సారవంతమైన భూములు కోల్పోయిన పశ్చిమగోదావరి జిల్లాలో ఎకరానికి 36 లక్షల రూపాయలు ఇచ్చి తమకు మాత్రం ఎకరానికి లక్ష 15 వేల రూపాయలు ఇచ్చి అన్యాయం చేశారని పేర్కొన్నారు. ఈ విధంగా చింతూరు ,విఆర్ పురం కూనవరం ,ఎటపాక మండలాల్లోని అనేకమంది భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ముంపుకు గురయ్యే గ్రామాలకు సమీపంలోనే ఎత్తయిన ప్రదేశాల్లో పునరావాస కాలనీలు నిర్మించాలని కోరారు. ముందు ఖమ్మం జిల్లా, విభజన తర్వాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం అల్లూరు సీతారామరాజు జిల్లా ఇలా జిల్లాలు మార్పే గాని నిర్వాసితుల బ్రతుకులతో ఆటలాడుకుంటున్నారని , ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పునరావాస చర్యలు చేపట్టి, ఆర్ఆర్ ప్యాకేజీలు వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్కే రంజాన్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గాజువాక బిజెపి కన్వీనర్ కె ఎస్ ఆర్

గాజువాక, జూలై, 23,ప్రభాతవార్త



న్యూఢిల్లీ వసంతకుంజ్ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ చీఫ్ కోఆర్డినేషన్ ఆఫీషర్ డాక్టర్ బుద్ధా చంద్రశేఖర్ ని గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన స్కిల్ ఇండియా పథకం ద్వారా విశాఖ జిల్లాలో వున్న నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటరు పెట్టి ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి బుద్ధా చంద్రశేఖర్ పలు సూచనలు చేసారని అన్నారు. ఎన్.డిఏ కూటమి ఎంపి శ్రీభరత్ గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనుల దృష్టికి తీసుకొని వెల్లి త్వరలో గాజువాకలో ఉచిత శిక్షణా కేంద్రం ప్రారంభిస్తామని అన్నారు. పదవ తరగతి చదివిన వాల్లు ,ఇంటర్ ఫెయిల్ ,డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆరు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. బుద్ధా చంద్రశేఖర్ వ్రాసిన 5జి భారత్,జి20 భారత్ ప్రాతినిధ్యం , భవిష్యత్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోయే ఉద్యోగ అవకాశాలు వంటి పలు విజ్ఞానపరమైన పుస్తకాలు కేఎస్ఆర్ కి ఇచ్చారని చెప్పారు. అనంతరం బుద్ధా చంద్రశేఖర్ ని సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బొత్స దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కసింకోట భవిత కేంద్రంలో వికలాంగులకు ఫిజియోథెరపీ సేవలు :ఎంఈఓ కే .చిట్టిబాబు



కసింకోట జూలై, 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కసింకోట లో గల నెంబర్ 2 పాఠశాల లో ఉన్న భవిత కేంద్రంలో వికలాంగులకు ఫిజియోథెరపీ సేవలు ప్రారంభించిన టు కసింకోట ఎంఈఓ కే. చి ట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కసింకోట భవిత కేంద్రంలో దివ్యంగా బాలబాలికలు ఈ సేవలో వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సేవలకు గాను ఫిజియోథెరపిస్టు పి గీతామాలికను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కేఎస్ఎన్ మూర్తి, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు రవణమ్మ, దీప, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మధ్యతరగతి భరోసాను ఇచ్చే బడ్జెట్

**పోలవరం త్వరితగతిన పూర్తి కి కేంద్రం హామీ: బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక**

పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కి నిధులు ,ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి 15వేల కోట్లు ,పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ లో ప్రకటన చేయాయడం శుభ పరిమాణం అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది అన్నారు, వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు, అని ఈ బడ్జెట్ మధ్యతరగతి కి భరోసాను ఇచ్చేది గా రవికుమార్ పెనుమాక ఉందని తెలిపారు.

## రైతులకి వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి : 'కొప్పిశెట్టి వెంకటేష్'



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

సిఆర్ జెడ్ ప్రజాభిప్రాయ సేకరణకి హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొని వారి వారి గ్రామాల పరిస్థితులపై అభిప్రాయాలను తెలియజేశారు .ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ సి ఆర్ డి పరిధి తగ్గించకుండా,ప్రజలకు ,మత్స్యకారులకి ఇబ్బంది తలెత్తకుండా పరిశ్రమలు తీసుకొని రావాలని సమావేశంలో తెలియజేశారు ,2006 నుండి ఇప్పటివరకు ఏపీసీసీ ప్రాజెక్టు పూర్తి కాలేదని, 2006లో ప్రాజెక్టు ప్రారంభిస్తే 2018లో పాయకరావుపేట ఎమ్మెల్యేగా అనిత ఉన్న సమయంలో రైతులకి 18 లక్షలు నష్ట పరిహారం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే ఇప్పటివరకు కూడా కొంతమందికి పరిహారం అందలేదని,వాళ్ళందరికీ కూడా న్యాయం చేయాలని, గతంలో ఏపీఐఐసీ భూముల్లో కొంతమందికి అన్యాయం జరిగిందని,వాటిపై సమగ్ర విచారణ జరిపించి,ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసి నియోజవర్గంలో ఉన్న యువతకి ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చందనాడలో భూములు కోల్పోయిన రైతులకి పరిహారం వెంటనే చెల్లించాలని,డియల్ పురం,మూలపర్ర,వేంపాడు, రాజయ్య పేట,బుచ్చిరాజు పేట తదితర గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని ఈ అభిప్రాయ సేకరణలో అనంతరం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు . ఆయనతోపాటు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు..ఎంపీటీసీ. కొండ్రకాసులు . పీక్కి రాంబాబు. పీక్కి గంగరాజు. పీక్కి సత్తియ్య అయినం పూడి అప్పలరాజు.అమలాపురం సర్పంచ్ శంకరావు.సూరకాసుల గోవిందరావు ఏరిపిల్లి అప్పలరాజు. శివ. గోవింద్ మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధిత లారీ డ్రైవర్లకు భోజనాలు ఏర్పాటు చేసిన జమాల్ ఖాన్..

చింతూరు, జూలై, 23, ప్రభాతవార్త



వరద బాధిత లారి డ్రైవర్లకు ప్రముఖ ఆయురు వేద వైద్యులు జమాల్ ఖాన్ అధ్వర్యం లో మంగళవారం రాత్రి భోజనాలు ఏర్పాటు చేసారు.జాతీయ రహదార్లు నీట మునగటం తో చింతూరు మండలం చట్టి వద్ద వందలాది లారీ లు ఆగిపోయినాయి .దాంతో మూడు రోజులుగా ఎటు వెళ్లే రహదారి సౌకర్యం లేక వంటలు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న లారి డ్రైవర్ల పరిస్థితిని గమనించిన చింతూరు సిఐ గజేంద్ర కుమార్ చింతూరు కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన సుమారు రెండు వందల మంది డ్రైవర్ల కు భోజనాలు ఏర్పాటు చేసి రాత్రి సమయంలో వారి లారీల వద్దకు తీసుకుని వెళ్ళి వడ్డించడం జరిగింది .ఈ కార్యక్రమం లో జమాల్ ఖాన్ తో పాటు చింతూరు సిఐ గజేంద్ర కుమార్,ఎస్ ఐ శ్రీనివాస్ , జెకే ట్రస్ట్ సభ్యులు షాజహాన్,రియాజ్ ,అజ్జీజ్,బాబు,మీడియా మిత్రులు జాని,సత్య, జీవన్,సద్దాం పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి వరాల జల్లు కురిపించిన నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు

-గాజువాక బీజేపీ కన్వినర్ కేఎస్ఆర్



గాజువాక, జూలై, 23,ప్రభాతవార్త

అమరావతి రాజధాని నిర్మాణానికి పదిహేను వేల కోట్లు, పోలవరం , విశాఖ ఉక్కు కర్మాగారానికి నిధులు కేటాయించిన దేశ ప్రధాని మోదీకి, కేంధ్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ఆంధ్ర ప్రజల తరపున గాజువాక ఉక్కు కర్మాగార ఉద్యోగులు తరపున గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్.డి.ఏ కూటమి అధికారంలో ఉండటం వలన కేంధ్ర బడ్జెట్ లో మన రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించారని అన్నారు.

## చలం పాలెం టూ కాటుకపల్లి రోడ్ మంజూరు చేయాలి....



**కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన జెడ్పిటిసి సుస్మిత ...**

ఎటపాక, జూలై, 23, ప్రభాతవార్త

గోదావరి వరదలు వచ్చినప్పుడు నందిగామ ,ఎర్రగట్టు తదితర గ్రామాలకు రహదారులు పూర్తిగా వరద నీటి లో మునిగి పోతా యి అని ఈ గ్రామాలకు పూర్తిగా రవాణా సౌకర్యం లేకపోవడంతో వరదల సమయంలో వరద బాధితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని దీనిని దృష్టి లో ఉంచుకొని రహదారి నిర్మించాలి అని కోరారు.వరదల సమయంలో రవాణా సౌకర్యం అందుబాటులో లేక వైద్య సహాయం అందక ఎంతోమంది అనారోగ్య సమస్యలు తో ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులు డీజిల్ ,టార్పాలిన్ లు అందించాలని గోదావరి వరదల సమయంలో కూడా గంగవరం రోడ్డు ద్వారానే భద్రాచలం వెళ్ళటానికి ప్రధాన మార్గంగా ఉంటుంది అని ఈ రోడ్డుకు మరమ్మతులు చేపడితే వరద బాధితులకు,వాహనదారులకు రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుంది అని కోరారు.

## మంప అదనపు ఎస్సై దేవుడు బదిలీ



కొయ్యూరు, జూలై, 23, ప్రభాతవార్త

మండలంలోని మంప అదనపు ఎస్సైగా పనిచేస్తున్న దేవుడు పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయినట్టు తెలిసింది. సార్వత్రికల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పంప పోలీస్ స్టేషన్ కు దేవుడు అదనపు ఎస్ఐగా ఏడు నెలల క్రితం నియమితులయ్యారు. ఈ ఏడు నెలల పాటు ఉత్తమ పనితీరు కనబరిచిన దేవుడు అకస్మాత్తుగా బదిలీ కావడంపై స్థానికులు కొత్త విచారం వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి స్థానికంగా పనిచేసిన దేవుడు ఇక్కడ ప్రజలకు అందరికి సుపరిచితమే. అదనపు ఎస్ఐ గా కూడా ఇదే ఏరియాలో పనిచేసి అందరి మన్ననలు పొందిన దేవుడు మరికొంత కాలం పాటు స్థానికంగా ఉంటే మంచిదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## దబ్బందలో ఆర్డీవో పర్యటన



ఆనందపురం, జూలై, 23, ప్రభాతవార్త

మండలంలోని మామిడలోవ పంచాయతీ దబ్బందలో మంగళవారం విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పర్యటించారు. అక్కడ నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని పరిశీలించారు. అక్కడ 18 వందల ప్లాట్లను నిర్మించారు. ప్రధాన రహదారి నుంచి టిడ్కో ఇళ్ల సముదాయానికి గతంలో అప్రోచ్ రోడ్డు వేసే మార్గంలో ఒక రైతుకు చెందిన జిరాయితీ స్థలం ఉండడంతో ఆటంకం ఏర్పడింది. అప్పట్లో ఆ రైతుకు భూ బదలాయింపు కింద మరో చోట ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఆ భూమిని కూడా ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ పరిశీలించారు. టిడ్కో అధికారులతో పలు విషయాలపై చర్చించారు. అయ్యన్ వెంట తహసీల్దార్ హేమంత్ కుమార్, ఆర్ఐ మణికంఠ, విఆర్ఓ ప్రవల్లిక తదితరులు ఉన్నారు.

## కూలిన శివాలయం ప్రహరీ



గాజువాక, జూలై, 23,ప్రభాతవార్త

జీవీఎంసీ 65 వ వార్డు,సంజీవిగిరి కోలనీ కొండపై వేంచేసియున్న ఉమా రామలింగేశ్వర ఆలయం ప్రహరీ కూలిపోయింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండడంతో బాగానాని మంగళవారం ఒక్కసారి కూలింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు. విషయం తెలుసుకున్న వెంటనే వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అక్కడికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రహరీ పునర్నిర్మాణానికి కావాల్సిన చర్యలు చేపడతామని తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు స్థానిక సమస్యలను ఆయనకు వివరించారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన తెదేపా కార్పొరేటర్లు



గాజువాక, జూలై, 23,ప్రభాతవార్త

జీవీఎంసీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ ను గాజువాకకు చెందిన 65, 71 వార్డుల తెదేపా కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు,రాజాన రామారావులు మర్యాద పూర్వకంగా కలిశారు. వార్డుల్లో జరిగిన పనులను,చేపట్టాల్సిన అభివృద్ధిని ఆయనకు వివరించారు.ఈ రెండు వార్డుల్లో కొండవాలు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని వాటికి తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వంలో వార్డులు మరింత ప్రగతి బాటలో నడుస్తాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## డెంకాడలో వైద్య శిబిరం.. సీజనల్ వ్యాధులపై అవగాహన

**గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలి..**

**సంపద కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం పెరగాలి.. డిపిఓ శిరీష రాణి**

గొలుగొండ జూలై, 23, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజా ఆరోగ్యం మెరుగుపడేందుకు పారిశుధ్య పనులు సమర్థవంతంగా నిర్వహించాలని డిపిఓ శిరీష రాణి సిబ్బందికి సూచించారు. కొత్త యల్లవారం పంచాయతీ డెంకాడ గ్రామం లో మలేరియా నిర్ధార్ణ కావడం తో ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు వైద్య సేవలు అందించి వ్యాధులకు గురైన వారికి రక్త పూతలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన అనంతరం డిపిఓ చీడిగుమ్మల, పాకలపాడు సంపద కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాల ద్వారా పరిశుభ్రంగా ఉండటమే కాకుండా సేకరించిన ద్వారా సంపద సృష్టించాలని తద్వారా పంచాయతీలకు ఆదాయం పెంచాలన్నారు. పాకలపాడు లో సంపాదనతో కేంద్ర నిర్వహణ మెరుగ్గా ఉందని మిగిలిన పంచాయతీల్లో కూడా నిర్వహణ మెరుగుపడాలని కార్యదర్శిలకు సూచనలు చేశారు. డెంకాడ గ్రామనికి జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు ట్రాక్టర్లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, ఎంపీడీవో రత్నకుమారి, డాక్టర్లు బుద్ధ ధనుంజయి, మధుసూధనరావు, హెచ్ఏ శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌పీ వెంకట లక్ష్మి, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, రఘురాం, ఆర్ వి సత్యనారాయణ, ఎల్ కృష్ణ, తోపాటు ఆరోగ్యశాఖ సహాయక సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



భీమునిపట్నం జూలై, 23, ప్రభాతవార్త

జీవీఎంసీ మూడవ వార్డు బోయవీధికి చెందిన కొక్కిరి.ఎల్లాజీ(24) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు, స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం...బోయవీధి లో కొక్కిరి పోతురాజు కుటుంబం నివసిస్తోంది వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. 3వ కుమారుడైన కొక్కిరి ఎల్లాజీ అదే ప్రాంతానికి చెందిన లావణ్య(20)ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.వీళ్లకు 7 నెలల కుమార్తె ఉంది. భార్య రెండో కాన్పు కోసం పుట్టింట్లో ఉంటుంది. ఎల్లాజీ ప్రతిరోజు భార్య,కుమార్తె ను చూడటానికి వెళ్లేవాడు.ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కూడా కుమార్తెతో సరదాగా ఆడుకున్న తర్వాత ఇంటికి వెళ్లారు.గ్రామ దేవత సమావేశం ఉందని బావమరిది ఫోన్ చెయ్యగా తాను మద్యం తాగి ఉన్నందున హాజరు కాలేనని చెప్పాడు. సాయంత్రమైనా రాకపోవడంతో అక్కడకు వెళ్లి చూడగా గదిలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని కనిపించారు.కొన ఊపిరితో ఉన్నాడనుకుని చుట్టుపక్కల వారి సహాయంతో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు.డాక్టర్లు పరిశీలించి మృతి చెందాడని నిర్ధారించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ.డి.రమేష్ తెలిపారు.

## గోదావరి వరదలో నిండా మునిగిన శ్రీరామగిరి గ్రామం

**మూడు రోజులుగా గుట్టపైనే బాధిత కుటుంభలు**



వి.ఆర్.పురం, జూలై, 23, ప్రభాతవార్త

శబరి,గోదావరి రెండు నదుల సంగమమ ప్రాంతంలో కొండ దిగువన ఉన్న శ్రీరామగిరి గ్రామం,గోదావరి వరదలో నిండా మునిగింది. గ్రామంలోని 260. కుటుంభలకు చెందిన సుమారు వెయ్యి మంది పిల్లలు, పెద్దలు,వృద్దులు గత మూడు రోజులుగా కొండ పైనే గుడారాలు వేసుకొని తలదాచుకుంటున్నారు. మంగళవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎటపాక సిఐ రామారావు తదితర అధికారులతో కూడిన బృందం గ్రామాన్ని సందర్శించారు. వరద బాధితులను పరామర్శించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న సహాయ సహకారాలను పరిశీలించారు. గోదావరి అత్యంత ప్రమాదకరంగా ప్రవహిస్తున్నందున, ఎవరు గోదావరి దరిదాపులకు వెళ్లవద్దని ఆదేశించారు.

**ఇళ్ళు మునకతో శ్రీరామగిరి వాసుల్లో నిరాశ మొదలు**

గోదావరి వరదకు శ్రీరామగిరి గ్రామం పూర్తిగా నీట మునిగింది. వర్షాకాలం సగమైన గడిచిపోలేదు.గోదావరి వరదల భయం ఇంకా వెంటాడుతూనే ఉంది. మొదటి సారిగా వచ్చిన వరదలకే ఊరు ఊరంతా మునిగింది. ఇంకా ముంపు వెంటాడుతూనే ఉంది. ఒక్కసారి ఇల్లు వరద ముంపుకు గురైతే, ఆ నష్టం, ఆ కష్టం అనుభగించే వారికే తెలుస్తుంది. ప్రస్తుతం శ్రీరామగిరి గ్రామస్తుల పరిస్థితి ఇదే. పోలవరం ప్రాజెక్ట్ ముంపు మొదటి జాబితాలోనే ఉన్న ఈ గ్రామంలోని చాలా మందికి ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ అందలేదు. వ్యవసాయ భూములకు సంభందించిన నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదు.

**పునరావాస కాలనీల నిర్మాణం నత్తనడకన**

శ్రీరామగిరి గ్రామంలోని నిర్వాసితుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస కాలనీల నిర్మాణం ఇన్నేళ్లుగా నత్త నడకనే సాగుతుంది. గిరిజన కుటుంభలకు ఎటపాక మండలం, రాంగోపాలపురం గ్రామంలో కేటాయించిన పునరావాస కాలనీలు ఇంకా పూర్తి కాలేదు. అదే విధంగా గ్రామంలోని గిరిజనేతర కుటుంభలకు జంగారెడ్డిగూడెం మండలం, తాడ్వాయి గ్రామంలో కేటాయించిన కాలనీల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉంది. ఈ నేపథ్యంలో శ్రీరామగిరి గ్రామస్తులు, తమకు అందాల్సిన పరిహారాలు పూర్తిగా అందక, తమకు ప్రభుత్వం పునరావాసం కోసం కేటాయించిన కాలనీలు పూర్తి కాక, ప్రతీ ఏటా రెండు,మూడు దఫాలుగా ఇళ్ళు వరద ముంపుకు గురవుతు కష్టాలతో, కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## విద్యుత్‌ఘాతానికి సూలు గేదె మృతి: నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి



పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త

ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా భారీగా వర్షాలు కురుస్తున్నాయి.ఈదురుగాలులు తో కూడిన వర్షాలు కురవడం తో చెట్లు,చెట్టు కొమ్మలు,విద్యుత్ స్తంభాలు,విద్యుత్ వై తెగిపడుతున్నాయి.పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన చిన్నం దేముడమ్మ కు చెందిన స్ములు తో ఉన్న గేదే పంట పొలం లో గడ్డి మేస్తుండగా విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ వైరు తెగి పడి గేదె పై పడింది.దీంతో సూలు తో ఉన్న గేదె విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. సూలు తో ఉన్న గేదె విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందటం అందరినీ కలిచి వేసింది.ఇదే గేదెను వారం రోజులు క్రిందట 70 వేల రూపాయలు కొనుగోలు చేయడానికి వస్తే అమ్మలేదని యజమానురాలు చిన్నం దేముడమ్మ ఆవేదన వ్యక్తం చేసింది.విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన పాడిగేదెను కోల్పోయిన దేముడమ్మ ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి న్యాయం చేయాలని కోరింది.ఇదిలా ఉండగా ఇదే ప్రదేశం సమీపంలో ప్రైవేటు వ్యాన్ అగివుండగా విద్యుత్ వైరు వ్యాన్ పై పడిఉండటం తో విద్యుత్ సిబ్బంది అప్రమత్తం ఐవ్యాన్ పై పది ఉన్న వైర్ ను తొలగించారు.విద్యుత్ వైర్ వ్యాన్ పై పడిన సమయంలో వ్యాన్ లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైందని నక్కలపుట్టు గ్రామస్తులు తెలిపారు.ఇదే ప్రదేశంలో కొన్నేళ్ల కృత విద్యుత్ వైరు తెగిపడి ఒక వ్యక్తి విద్యుత్ ఘాతానికి మృతి చెందగా ఇదే ప్రదేశంలో విద్యుత్ వైరు తెగిపడి సూలు తో ఉన్న గేదె మృతి చెందటం గమనార్హం.విద్యుత్ అధికారులు ఈ ప్రదేశం లో ఉన్న ఉన్న విద్యుత్ స్తంభాలు వైర్లను సరిచేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసు కోవాలని నక్కలపుట్టు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఢిల్లీలో మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అరకు ఎంపి దంపతులు

అరకులోయ, జూలై, 23, ప్రభాతవార్త



దేశ రాజధాని ఢిల్లీ లో మంగళవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ దంపతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఏపీలో తెలుగుదేశం (కూటమి) ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతుందని నిరసిస్తూ నేడు ఢిల్లీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ధర్నాకు పిలుపునిచ్చిన సంగతి విదితమే. ఈ మేరకు ఢిల్లీ చేరుకున్న వైయస్ జగన్ కు విమానాశ్రయంలో అరకు ఎంపీ దంపతులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. కాగా నేడు ఢిల్లీలో జరగనున్న ధర్నాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటున్నట్లు అరకు ఎంపీ గుమ్మ తనుజారాణి విలేకరులకు తెలిపారు.

## ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తున్నాం గ్రామాల్లో ఏర్పాటు చేయాలి : కలెక్టర్‌కు మేడేటి వినతి..



నక్కపల్లి, జూలై, 23, ప్రభాతవార్త

సి ఆర్ డి పరిధిని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విషయమై ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ ను వ్యతిరేకిస్తున్నామని ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఎంపికైన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కు హాజరైన కలెక్టర్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు కాదని ఎంపిక చేసిన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు వినతిపత్రం అందజేశారు. సీఆర్ డి పరిధిలో నోటిఫికేషన్ లో నీవనిబంధనలు ఏ విధంగా ఉండబోతున్నాయి అనేది పొందుపరచలేదని ఒక గ్రామానికి మరో గ్రామానికి సంబంధం లేదని, ఇది నోటిఫైడ్ అయితే గ్రామీణ ప్రాంతాలు ప్రజలు ఇబ్బందులు పడతారని, తక్షణమే దీనిపై పునః పరిశీలన చేయాలని, నేరుగా ప్రజల అభిప్రాయాలు తీసుకోవాలని ఆ అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## పప్పుశెట్టిపాలెం రంగు రాళ్లు క్వారీ పర్యవేక్షణకు..

## పోలీస్ రెవెన్యూ జాయింట్ యాక్షన్

గొలుగొండ జూలై, 23, ప్రభాతవార్త




పప్పుశెట్టిపాలెం రంగు రాళ్లు క్వారీ పర్యవేక్షణకు పోలీస్ శాఖ తో పాటు రెవెన్యూ శాఖ కూడా జాయింట్ యాక్షన్ ప్లాన్ తో కాపలాకు సిబ్బందిని నియమించినట్లు ఎస్సై కృష్ణారావు తెలిపారు. రెవెన్యూ శాఖ నుండి వీఆర్ఏ ను మంగళవారం నుండి క్వారీ వద్ద సిబ్బందితో కలిసి కాపలాగా ఏర్పాటు చేశారని అన్నారు. రెండు శాఖలు సమన్వయంతో క్వారీ పరిరక్షణకు పాటుపడతాయని ఎస్సై తెలియజేశారు. ఈ విషయంపై డిప్యూటీ తాసిల్దార్ భరత్ ను సంప్రదించగా మంగళవారం నుండి పప్పుశెట్టిపాలెం బిఆర్ఏను క్వారీ వద్ద పాటు కాపలాగా నియమించామని అన్నారు. రాత్రిపూట ఒక్కరు, పగటిపూట ఒక్కరు వీఆర్ఏలను కేటాయించడం జరిగిందన్నారు. వీరు పోలీస్ శాఖను అనుసంధానం చేసుకొని జాయింట్ గా పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు.

## పునరావాస కేంద్రాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించండి:

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**

పాడేరు, జూలై, 23, ప్రభాతవార్త




పునరావాస కేంద్రాలలో ఉన్న నిర్వాసితులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. చింతూరు ఐటిడి ఏ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిర్వహించారు. అధికారులతో మంగళవారం టెలీ కాన్ఫరెన్స్. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో జరుగుతున్న సంఘటనల పూర్తి సమాచారాన్ని కంట్రోల్ రూం లో పొందు పరచాలని సూచించారు. గోదావరి మూడవ హెచ్చరికకు ముందుగానే వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడం శుభపరిణామమని చెప్పారు. శబరి వరద పెరుగుతోందని తెగ్గుముఖం పెట్టడానికి మరి కొంత సమయం పడుతుందని అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నెల్లిపాక దగ్గరం రోడ్డు తెగిపోయిందన్నారు. ఎన్ని గృహాలు. దెబ్బతిన్నాయో కేటగిరీల వారీగా ఎన్యూమరేషన్ చేయించి తాహశీల్దారులు సమాచారం అందించాలని ఆదేశించాడు. ఎంత మంది పునరావాస కేంద్రాలకు తరలించారో పూర్తి డేటా సిద్ధంగా ఉండాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలనుండి పిల్లలకు బాలామృతం, సాలు పరిఫతా వేయాలని ఐసిడి ఎస్ అధికారులను ఆదేశించారు. గర్భవతులను గుర్తించి ఏరియా అసుపత్రులకు తరలించారని ఇంకా ఎక్కడైన మిగిలి ఉంటే గుర్తించి ఆసుపత్రులకు తరలింపు చర్యలు వేపట్టాలన్నారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన గ్రామాలకు పారిశుద్ధ్య సామగ్రి చేరవేసి పారిశుద్ధపు పనులు చేయాలని చెప్పారు. ఎక్కడై అంతువులు కళేబరాలు ఉంటే వెంటనే నిర్మూలనా పర్యలు వేయాలన్నారు. రోడ్డులపై నీడు, మురుగు ఉంటే స్వత్వరంగా తొలగించాలని అన్నారు. బోరు వెల్స్ ఫ్లషింగ్ వేయాల్సి వస్తే వెంటనే పనులు చేయాలన్నారు. కాంట్రాక్టర్లను ఇంజనీరింగ్ పనులు చేయడానికి సన్నద్ధం చేయాలన్నారు. రానున్న 24 గంటల్లో సహాయక చర్యలు పూర్తి వేయాలని చెప్పారు. విద్యుత్తు, తాగునీటి సమస్యలు తిలెత్తకుండా తగిన ఏర్పాట్లు వేయాలని పేర్కొన్నాడు. వైద్య సేవలు అందించడానికి పూర్తి స్థాయిలో మందులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పాడు. బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. సివియర్ పార్సియల్ డ్యామేజ్ జరిగిన గృహాలకు కుటుంబాలకు నిబంధనల మేరకు నిత్యావసర సరుకులు సరఫగా వేయాలని పేర్కొన్నారు. 2022 లో జరిగిన పరద సష్టాలు దృష్టిలో పెట్టుకుని ఎన్యూమరేషన్ జరగాలని అన్నారు. అన్ని రకాల పరిహారం అందించడానికి పర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. తాహశీల్దారులు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాలకు నిబంధల మేరకు పరిహారం నెల్లింపుకు ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా . ఎం.జె.అభిషేక్. రంపచోడవరం, పాడేరు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు సూరజ్ గనోరే, వి. అభిషేక్, కావూరి చైతన్య, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరద ఉధృతికి కొట్టుకుపోయిన కల్వర్టు

**మూడు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలుు-**

ముంచంగిపుట్టు, జూలై, 23, ప్రభాతవార్త



మండలంలో గల మారుమూల బుంగాపుట్టు పంచాయతీ కేంద్రం నుండి చుట్టుగుంది గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న కల్వర్టు గడిచిన వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో చుట్టుకొంది గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఏకధాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు కల్వర్టుపై నుండి ప్రవహించడంతో కల్వర్టు ఇరువైపులా కోతకు గురికావడంతో మంగళవారం ఉదయం కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోయింది. కల్వర్టు కొట్టుకుపోవడంతో చుట్టుగొంది గ్రామం తో పాటు కోడాగూడ, ములుగు రాయి గ్రామాలకు చెందిన 235 కుటుంబాలకు చెందిన 387 మంది గిరిజనులకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టు కొట్టుకుపోవడంతో బుంగాపుట్టు పంచాయతీ కేంద్రానికి ప్రజలు రాలేని పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే నూతన కల్వర్టును మంజూరు చేయాలని అంతవరకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు చేసి తమ గ్రామానికి రాకపోకలు పునరుద్ధరణ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి మేలు

## విశాఖపట్నం జోన్ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి ప్రకటన

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త

ఎపి చాంబర్స్ ఉద్యోగాలు, నైపుణ్యం అభివృద్ధి, మౌళిక సదుపాయాలను సూచించే నూతన భారతదేశం కోసం యూనియన్ బడ్జెట్-2024ని స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌కు 2024-2025 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం 15,000కోట్ల ఆర్థిక సహాయం, పోలవం నీటిపారుదల ప్రాజెక్టును పూర్తిచేయడం,విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లోని కొప్పర్తి నోడ్‌లో అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించడం, హైదరాబాద్-బెంగుళూర్‌లోని ఓర్వకల్ నోడ్ మొత్తం రూ.వ్యవసాయం, అనుబంధం రంగాలకు కోటి ఊపాయలు, స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,00,000లకు పెంచడం ప్రధాన సానుకూలాంశాలు బడ్జెట్ ప్రతిపాదనలపై స్పందిస్తూ చైర్మన్ శ్రీనాథ్ చిట్టూరి అన్నారు. మౌళిక సదుపాయాల అభివృద్ధికి 11.1లక్షల కోట్ల కేటాయింపుతో మూలధన వ్యయంపై దృష్టిపెట్టడం ముఖ్యంగా స్వాగతించదగినదన్నారు. ఎందుకంటే ఇది ఉద్యోగాలను సృష్టిస్తుం దని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటును జిడిపిలో 4.9శాతం వద్ద ఉంచడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణ ను కొనసాగించడానికి ఎఫ్ఎం చక్కటి బ్యాలెన్సింగ్ చర్యను నిర్వహించిందని ఆయన తెలిపారు.

### బ్యాంకింగ్ అండ్ టాక్సేషన్ సబ్-కమిటి చైర్మన్ ఎం.రామారావు ప్రకటన

మొత్తం మీద ఇది వృద్ధి ఆధారిత బడ్జెట్, ఇది ఉపాధికల్పన, పారిశ్రామిక అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిని కవర్ చేస్తుంది. ముద్రారుణాల పరిమితిని 20.00లక్షలకు పెంచడం, గ్రామీణాభివృద్ధికి 2.66 లక్షల కోట్లతో కేట ాయింపు, ఆలయ కారిడార్‌లను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక అభివృద్ధికి, 3శాతం వరకు వడ్డీ రాయతీ తో 7.50 లక్షల వకు తాకట్టులేకుండా విద్యారుణాల పరిమితిని అందించడం, కొత్త అధిక దిగుబడి రకాల విత్తనాలు సహజవ్యవసాయాన్ని ప్రోత్సహించడం అభినందనీయం. డా.వై.గీతాశ్రీకాంత్, మహిళా విభాగం చైర్‌పర్సన్ మాట్లాడుతూ 2024 బడ్జెట్‌లో ఎంఎస్ఎంఇలు, యువత, వ్యవసాయం, మహిళలకు అనేక కేటా యింపులున్నాయి. ఎంఎస్ఎంఇ క్రెడిట్ కోసం కొత్త అసెస్‌మెంట్ మోడల్, ఐదు సంవత్సరాల వ్యవధిలో 4.1 కోట్ల మంది యువత ఉపాధి, నైపుణ్యం కోసం ప్రధానమంత్రి ప్యాకేజి, హాస్టళ్ళు, క్రెచ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా శ్రామికశక్తిలో మహిళల అధిక భాగస్వామ్యాన్ని సులభతరం చేస్తుంది. సోలార్ ప్యానెల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడం ద్వారా రూఫ్‌టాప్ సోలార్‌కు బడ్జెట్ కూడా ప్రాముఖ్యతనిచ్చిందన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత, అనకాపల్లి జిల్లా దేవరపల్లి మండల పరిధిలో శారదా నది పరివాహక ప్రాంతంలో సోమవారం రాత్రి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న సమాచారం ఎస్సై డి.నాగేంద్రకు అందడంతో సిబ్బందితో దాడి చేసి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు అదుపులోకి తీసుకున్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి, జూలై 23, ప్రభాతవార్త

జిల్లాలోని సబ్బవరం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్లు ప్రాంగణంలోగల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి ఎందుకు స్టేషన్లు ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అక్కడ స్బిబందిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. స్టేషన్ రిసెప్షన్ పుస్తకం మెయింటైన్ చేయాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. తరుచు రిపోర్ట్ అవతున్న నేరాలు గురించి ఆరా తీశారు. రౌడీ షీటర్స్ చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు అక్రమ రవాణా కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. గంజాయి అక్రమ అరెస్ట్ చేయాలన్నారు. స్టేషను పరిధిలో గతంలో పట్టుబడిన గంజాయి కేసుల సీడీ ఫైల్స్ తీవ్రమైన కేసుల పురోగతిన తెలుసుకుని సూచనలు ఇచ్చారు. విజిబుల్ పోలీసింగ్ చేయాలని నేర నియంత్రణకు రోడ్డు ప్రమాదాలనివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కెవి సత్యనారాయణ సబ్బవరం ఇన్స్పెక్టర్ పి రమణ, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు కలిసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి, జూలై 23, ప్రభాతవార్త

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మంగళవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు కలిసి ఎలమంచిలి నియోజకవర్గంలోని వ్యవసాయం సంబంధించిన లోట్లు పాట్లుపై గత ప్రభుత్వంలో వ్యవసాయం కంటుపడిందని వ్యవసాయ పనిముట్లు లేక ట్రాక్టర్స్ ఆధునిక పనిముట్లు రైతు లకు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ఆర్టికల్చర్‌పై రైతులకు సబ్సిడీలు బకాయిలు ఉన్నందున వెంటనే వాటిని చెల్లించే విధంగా పరిష్కరించాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎలమంచిలి ప్రాంత ప్రజలు ఎక్స్ప్రెస్ బస్సులు ఎలమంచిలి పట్టణంలోకి రాకుండా హైవే మీద నుంచే వెళ్లడంతో గత ఎన్నికల్లో సుందరపు విజయకుమార్ ప్రజలకు ఇచ్చిన హామీనీ త్వరలోనే నెరవేర్చబోతున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఎలమంచిలి బస్టాండ్కు గతంలో దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన బస్సులను తప్పనిసరిగా ఎలమంచిలి బస్టాండ్‌కు వచ్చి తిరిగి హైవే వైపు వెళ్ళే విధంగా ఉండేది రోడ్డు సరిగా లేక డైరెక్టగా హైవే వైపే మీద నుంచే వెళ్లడంతో గత ఎన్నికల్లో సుందరపు విజయకుమార్ ఎలమంచిలి బస్టాండ్‌కు గతంలో దూర ప్రాంతాలకు వెళ్లవలసిన బస్సులను తపపనిసరిగా ఎలమంచిలి బస్టాండ్‌కు వచ్చి తిరిగి హైవే వైపు వెళ్ళే విధంగా ఉండేది రోడ్డు సరిగా లేక డైరెక్టగా హైవే వైపే వెళ్లిఒతున్న బస్సులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి వారిఇ లెటర్ పూర్వకంగా తెలియజేసి ఎలమంచిలి పట్టణంలోకి బస్సులన్నీ తప్పని సరిగా బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లాలని కోరగా సంబందిత అధికారులు ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంబందిత సిబ్బందికి లేఖ రూపంలో ఆదేశాలు ఇవ్వడం ఎమ్మెల్యే చొరవతో రెండు రోజుల్లో బస్సులన్నీ ఎలమంచిలి బస్టాండ్ మీదుగా రాకపోకలు సాగిస్తాయని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలియజేశారు.

# మూత్రంలో రక్తం హెచ్చరిక గుర్తులను విస్మరించవద్దు : డా.విజయ్ ఆదిత్య యాదరాజు వెల్లడి

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

కొన్ని పరిశోధనలు తీవ్రమైన అనారోగ్యం గురించి ఆందోళన కలిగించవచ్చు అయితే అనేక రకాల వివరణలు ఉన్నప్పటికీ కొన్ని ఇతర అంశాల కన్నా ఎక్కువగా ఉండవచ్చని గుర్తుంచుకోవడం ముఖ్యం అని నగరంలోని హెచ్సీజీ క్యాన్సర్ సెంటర్ రేడియోషన్ అంకాలజీ డా.విజయ్ ఆదిత్య మాదరాజు తెలిపారు. వైద్యపరంగా హెమటూరియా అని పిలిచే మూత్రంలో రక్తం పడటం ఆవిష్కరణ కావచ్చు టాయిలెట్ బౌల్‌లో ఎరుపు రంగు కనిపించడం క్యాన్సర్ గురించి ఆందోళన కలిగిస్తుంది అయితే మూత్రంలో రక్తం అనేక ఇతర కారణాలను కూడా కలిగి ఉంటుందని గుర్తుంచుకోవడం ముఖ్యం అయితే దీనిని ఎప్పుడూ విస్మరించకూడదు మూత్రంలో రక్తం మూత్రాశయ క్యాన్సర్‌కు సంకేతం కావచ్చు ఇది రక్తం పడినపప్పుడల్లా వైద్య పరీక్షలను కోరడం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. ఇమేజింగ్ పరీక్షలు వంటి తదుపరి పరిశోధనలు సిఫార్సు చేయబవచ్చునన్నారు. మీ ప్రమా దాన్ని తగ్గించడం ఆరోగ్యకరమైన అలవాట్లను అభ్యసించడం వల్ల మూత్రంలో రక్తాన్ని కలిగించే పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు టాక్సిన్స్ ఇతర సమస్యలను బయటకు పంపడానికి అధికంగా నీటి తాగాలి అని అన్నారు. సమతుల్య ఆహారం, ధూమపానానికి దూరం, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు సమద్ధిగా ఉండేవి అని వివరించారు. క్యాన్సర్‌కు ప్రమాద కారకం కావోచ్చు ముందస్తు గుర్తింపు కీలకం మూత్రంలో రక్తం ఆందోళనకు కారణం కావచ్చునని చెప్పారు.

# రెనో 12 5జి సిరీస్‌ను విడుదల చేసిన ఒప్పో ఇండియా

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త




రెనో 12 సిరీస్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించి దేశంలో ఏఐ ఫోన్‌ల లభ్యతను వేగవంతం చేసే దిశగా తొలి అడుగు వేసింది. రెనో 12సిరీస్ నిత్యం మీకు తోడుండే ఏఐ ఇది క్లిష్టమైన ఇమేజ్‌లను ఎడిటింగ్ లేకుండా ఫన్నీ ఫోటోలు, స్మార్ట్ ఇమేజ్ మ్యాటింగ్ 2.0వంటి ఫీచర్లను కలిగి ఉంది. రెండు వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది. జూలై 18నుంచి విక్రయాలకు అందుబాటులోకి వస్తుంది. ఒప్పో ప్రొడక్ట్ స్ట్రాటజీ హెడ పీటర్ డోహ్యుంగ్ లీ లాంచ్ మాట్లాడుతూ ఒప్పో అధునాతన జెన్ఏఐ సామర్థ్యాలు, ఫ్యూచరిస్టిక్ ఫ్లూయిడ్ డిజైన్ అసమానమైన శక్తి సామర్థ్యాన్ని సహజంగా మారుస్తుందని అన్నారు.

# తన మాన్‌సూన్ సర్వీస్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిన బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

రుతుపవనాల సమయంలో సిద్దంగా ఉండేందుకు భారతదేశం వ్యాప్తంగా ప్రత్యేక సేవా శిబిరాలను నిర్వ హిస్తోంది. వేగవంతంమైన సర్వీస్‌ను అందించేందుకు బిఎండబ్ల్యుఎంఐఎన్ఐ ఒరిజినల స్పేర్ పార్ట్‌ల అదనపు ఇన్వెంటరీ గురుగ్రామ్ తన డీలర్ నెట్‌వర్క్ ద్వారా మాన్‌సూన్ సర్వీస్ క్యాంపెయిన్ ను ప్రారంభిం చామని బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రకటించింది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని భారతదేశం వ్యాప్తంగా నిర్వహిస్తుండగా రాబోయే వర్షాలాల సీజన్‌లో కారు పూర్తిగా సంసిద్ధతను ఇది నిర్ధారిస్తుంది. ప్రెసిడెంట్ విక్రమ్ పవాహ్ మాట్లా డుతూ విశిష్ట వాతావరణ సవాళ్లను ఎదుర్కొనుందుకు మా వినియోగదారుల వాహనాలు అత్యుత్తమ స్థితిలో ఉన్నాయని నిర్ధారించేందుకు బిఎండబ్ల్యు గ్రూప్ కట్టుబడి ఉంది మామాన్‌సూన్ సర్వీస్ క్యాంపెయిన్ మిని కార్ల భద్రతను పనితీరును మెరుగుపరడానికి క్షుణమైన ఇన్‌స్పెక్షన్ లు మెయింటెయినెన్స్ అవసరమైన అప్‌డ్రేడ్ లను అందించేలా రూపొందించాము. మా వినియోగదారులుకు విశ్వసనీయత, అర్థం చేసుకున్నాము. ఈక్యా పెయిన్ అసాధారణమైన సేవ మద్దతును అందించడంలో మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది ఆస్వాదించ వచ్చని నిర్ధారిస్తాము అని తెలిపారు.భారతదేశానికి విలాసవంతమైన డీలర్‌షిప్‌లను తీసుకురావడంలో గ్రూప్ ఇండియా అగ్రగామిగా ఉంది దేశవ్యాప్తంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో డీలర్‌షిప్‌లను ఏర్పాటు చేయడం నిర్ణయాత్మక ప్రమాణాలను నెలకొల్పింది.

# మధ్యతరగతికి ఊరట

జ్ఞానాపురం, జూలై 23, ప్రభాతవార్త

బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా ఉంది. బంగారం, వెండి, క్యాన్సర్ మందులు, పెన్సనర్‌లు, వేతన జీవులకు ఇన్‌కం టాక్స్ పరిమితి పెంపు వంటి అంశాలతో ప్రజలకు కేంద్ర బడ్జెట్ చేరువైంది. బడ్జెట్ ప్రదానంగా ఎంప్లాయిమెంట్, సిల్క్ డెవలప్‌మెంట్, ఎంఎస్ఎంఇల వంటి పథకాలకు అత్యంత ప్రాదాన్యత కల్పించారు.విశాఖలో వేలాది మంది పెన్సనర్‌లు, ఉద్యోగులు ఇన్‌కంటాక్స్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ళుగా ఇన్‌కం టాక్స్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, తాజా బడ్జెట్‌లో కొంత ఊరట లభించిందని వారు అంటున్నారు. విశాఖ నుంచి చెనైకు ప్రతిష్టాత్మకంగా కారిడార్ ఏర్పాటుకు కేంద్రం ఆమెద ముద్రవేసింది. దీంతో విశాఖలో సాంకేతిక విప్లవం పరుగులు పెట్టనుంది. కేంద్ర బడ్జెట్‌పై నిపుణులు, పార్టీలు కొంత ఊరటనిచ్చే బడ్జెట్‌గానే అబివర్ణిస్తున్నారు. కేంద్రంలో మోది సర్కార్ తన 2024-25 బడ్జెట్‌ను విత్త మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో వెల్లడించారు. ఈ బడ్జెట్ అన్ని తరగతుల వారికి ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందిని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనాలు చేకూర్చుతుం దన్నారు. పేదల గృహాలు, వ్యవసాయం, ఇరిగేషన్, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలను దృష్టిలో ఉంచు కుని బడ్జెట్‌ను కేటాయించినట్టు మంత్రి పేర్కొన్నారు. మహిళలు బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంటున్న తరుణంలో బంగారంపై 6 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గించారు. అలాగే ప్లాటినంపై 6.4 శాతం వరకు కస్టమ్ డ్యూటీని తగ్గించారు. దీంతో దేశ వ్యాప్తంగా బంగారం ధరలు తగ్గే అవకాశాలున్నాయి. 10 గ్రాముల బంగారం ధర సుమారు 3వేల నుంచి 4వేల వరకు తగ్గేఅవకాశాలున్నాయని బంగారం వర్తకులు చెబుతున్నారు.

### వేతన జీవులకు టాక్స్‌లో కొంత ఊరట ...

| | |
|---|---|
| 0-3 | లక్షల వరకు టాక్స్ లేదు |
| 3-7 | లక్షల వరకు 5 శాతం టాక్స్ |
| 7-10 | లక్షల వరకు 10 శాతం టాక్స్ |
| 10-12 | లక్షల వరకు 15 శాతం టాక్స్ |
| 12-15 | లక్షల వరకు 20 శాతం టాక్స్ |

15 లక్షలు దాటితే 30 శాతం టాక్స్‌ను ఉద్యోగుల నుంచి వసూలు చేయనున్నారు.

తాజా బడ్జెట్ 2024-25లో స్టాండర్డ్ డిడక్షన్‌గా ఉన్న రూ. 50వేలను 75వేలకు పెంపు చేశారు. ఇప్పటి వరకు ప్రతి ఉద్యోగి తన వేతనంలో రూ.50 వేల వరకు డిడక్షన్ వుండేది, భవిష్యత్‌లో ఇది రూ.75వేలకు పెంపే చేసి ఇన్ కంటాక్స్ లెక్కగడతారు. అలాగే వేతన జీవుల ఆదా యం 0-3 లక్షల వరకు ఎలాంటి టాక్స్ ఉండదు. 3 నుంచి 7 లక్షల మధ్య 5 శాతం, 7 -10 లక్షల వరకు 10 శాతం, 10-12 లక్షల వరకు 15శాతం, 12-15 వరకు 20 శాతం, 15 లక్షలు వేతనం దాటితే వారికి 30 శాతం టాక్స్‌ను వసూలు చేయనున్నారు. ఇదే విదంగా పెన్సనర్ లకు కూడా టాక్స్‌లో ఇప్పటి వరకు ఉన్న రూ. 15వేలను 25వేలకు పెంపు చేశారు. దీని ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు 4 కోట్ల మందికి లబ్ది చేకూరనున్నట్టు విత్త మంత్రి నిర్మల తెలిపారు. పేద విద్యార్థులు ప్రతిభ కన బరిచిన వారు ఉన్నత చదువులకు అవసరమైన లోన్‌ను రూ.10లక్షలకు పెంపు చేసింది. పేద, మధ్యతరగతి నిరుద్యోగులకు ఇస్తున్న ముద్ర రుణాలు పరిమితి రూ.10 లక్షల నుంచి 20లక్షలకు పెంపు చేశారు. ఎంఎస్ ఎంఇ పథకానికి భారీగా నిధులు కేటాయించారు. ఈ పథకం ద్వారా దేశంలో 500 మల్టీ ప్రొడక్ట్స్ ఫుడ్ యూని ట్లను ఏర్పాటు చేయనున్నారు. ట్రాన్సిట్ ఓరియంటేషన్ డెవలప్ మెంట్‌లో భాగంగా దేశంలో 30 లక్షల జనా భా దాటిన నగరాలకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం అందించ నున్నారు. పిఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదల ఇళ్ళ కోసం కేంద్ర బడ్జెట్‌లో 10లక్షల కోట్లు వెచ్చించనున్నట్టు మంత్రి నిర్మలాసీతారామన్ తెలిపారు. రానున్న 5సం.ల్లో పేదలకు నాణ్యమైన గృహనిర్మాణాలు చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు. గ్రామాల అబివృద్ధి కోసం ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పిఎంజిఎస్‌వై) పథకం ద్వారా 25వేల రూరల్ రీహాబిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇరిగేషన్ రంగాన్ని ఊతమిచ్చేందుకు 11వేల 500 కోట్లు వెచ్చించనున్నారు.

### క్యాన్సర్ మందులకు ఊరట ..

దేశంలో క్యాన్సర్ మందులు అత్యంత ఖరీదుతో రోగులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. పేదలు, మధ్య తరగతి రోగులు మందులు కొనలేక నానా తిప్పలు పడుతున్నారు. ఎప్పటి నుంచో క్యాన్సర్ ముందలపై సుంకం తొలగించాలన్న డిమాండ్‌కు అనుకూలంగా తాజా బడ్జెట్‌లో మూడు రకాలైన క్యాన్సర్ మందులైన ట్రాస్టోజుంబో డ్రోక్సిటెన్, ఓసిమెర్టినిబ్, డ్యువలుంబో మందులపై పూర్తిగా కస్టమ్స్ పన్నును తొలగించారు. అదేవిదంగా ఎక్స్‌రే మిషన్‌కు వినియోగించే ఎక్స్‌రే టూబ్స్, ఫ్లాట్ ప్యానల్, డికోటర్స్‌లకు కస్టమ్స్ డ్యూటీలో మార్పులు చేశారు. దీంతో రోగులకు చాలా ఊపసమనం కలుగనుంది.

### మరింత చౌకగా మొబైల్స్...

2024-25 బడ్జెట్‌లో మోబైల్స్‌కు అవసరమైన మొబైల్ సర్క్యూట్ బోర్డు అసెంబ్లీ, మొబైల్ ఛార్జర్లపై 15 శాతం మాత్రమే బేసిక్ కస్టమ్ డ్యూటీని విదించనున్నారు. దీనితో మొబైల్స్ మరింత చౌకగా మార్కెట్‌లో లబించనున్నాయి.

### బేసిక్ కస్టమ్ డ్యూటీ తగ్గింపు ...

ఫెర్రో నికెల్, బ్లాస్టిక్ కాపర్‌పై బేసిక్ కస్టమ్ డ్యూటీని (బిసిడి) పూర్తిగా తొలగించారు. ఫెర్రో స్క్రాప్, నికెల్ కేథోడ్‌లపై కూడా డ్యూటీ పూర్తిగా తొలగించారు.కాపర్ స్రాప్‌పై 2.5శాతం బిసిడి విధించారు. ఆక్సిజన్ ఫ్రీ కాపర్‌పై బిసిడి తొలగించారు. బిసిడిని అమ్మోనియం నైట్రేట్‌పై 7.5శాతం నుంచి 10 శాతంకు పన్ను పెంపు చేశారు. బిసిడిని పివిసి ఫ్లక్స్‌బ్యానర్‌లపై సుంకాన్ని 10 శాతం నుంచి 25 శాతంకు పెంపు చేశారు. దీంతో ఫ్లక్సీలు ధరలు ప్రియం కానున్నాయి.

### సోలార్ ఎనర్జీకి పెద్ద పీట ...

సోలార్ ఎనర్జీ వినియోగాన్ని దేశంలో పెంచాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర బడ్జెట్‌లో నిధులు భారీగానే కేటాయిం చారు. వాటిలో సోలార్ సెల్స్, సోలార్ పేనల్స్ తయారీ రంగానికి కస్టమ్స్ డ్యూటీని బారీగా తగ్గించారు. వీటి తయారీకి వినియోగించే ప్రధాన వస్తువుల దరలు కూడా అందుబాటులోకి రానున్నాయి. చారిటీలకు ఉండే రెండు రకాలైన టాక్స్‌లను కలిపేసి ఒకే పన్ను కిందకి తీసుకొచ్చారు. అన్ని తరగతుల వారికి ఉపయోగపడేలా ఏంజిల్ టాక్స్‌ను మదుపరులకు పూర్తిగా రద్దు చేశారు. ఇలా అన్ని రంగాలకు ఊతమిస్తూనే ఉద్యోగ కల్పన, మహిళాసా ధికారిత, ఎంఎల్ఎంఇలో యువతకు మిషనరీ, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కేంద్రం బడ్జెట్‌ను కేటాయించింది.

# తొలి ప్రసంగంలోనే పలు సమస్యలపై ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

## రోడ్లు, యుజీడీ వ్యవస్థను గత ప్రభుత్వం సర్వనాశనం చేసింది -డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి -యుజీడీ పనులపై సమీక్ష నిర్వహించాలి

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ తొలి ప్రసంగంలోనే నగర పరిధికి సంబందించిన దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారు. గత ప్రభుత్వ కాలంలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను నాశనం చేసిందని వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్య పరిష్కరించాలని అదేవిధంగా యూజీడీ సమీక్ష నిర్వహించాలని పుశాఖ మంత్రిని కోరారు. వర్షా కాలం రావడంతో దక్షిణ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలు పునరావృత్తం అవుతున్నాయని ఈసందర్భంగా తెలియజేశారు. చిన్న చిన్న వర్షాలకి దక్షిణ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలు మునిగిపోతున్నాయని డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించడాలని ఈసందర్భంగా కోరారు.

# తీరప్రాంత నియంత్రణ జోన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

## -ప్రజాసంఘాల నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న కలెక్టర్

అనకాపల్లి, జూలై 23, ప్రభాతవార్త

జిల్లాలో సముద్ర తీర ప్రాంతానికి సంబంధించి తీర ప్రాంత నియంత్రణ జోన్ నోటిఫికేషన్ ప్రకారం డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ 2019అమలకు సంబందించి వివిధ అంశాలపై ప్రజభిప్రాయ సేకరణ కార్యక్ర మాన్ని మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఏపిపిసిబి, సీఆర్జ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ 2019పై అవగాహన కలిగించారు. అదేవిధంగా వివిధ సంఘాల నాయ కులతో చర్చించి వారి వారి అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డ్రాఫ్ట్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ ప్లాన్ (సిజెడ్ఎంపి) 2019అమలు చేయడం పట్ల వివిధ సంఘాల నాయకులు తెలియజేసిన అంశాలను పరిశీలిస్తామని జిల్లాకలెక్టర్ స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాస రావు, ఉమ్మడి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు టూరిజం అధికారులు జెడ్‌పిటిసి ఎమ్‌పిటిసిలు సర్పంచ్‌లు వివిధ మత్స్యకార సంఘం నాయకులు వివిధ మత్స్యకార సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు రైతు సంఘం నాయకులు రైతు సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతు సంఘం నాయకులు ఎన్‌జిఓ నాయకులు, ఇతర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి : వంశీకృష్ణ

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

అందమైన విశాఖ సిటీని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. రోడ్లు యూజీడీని సర్వ నాశనం చేశారని ఆరోపించారు. విశాఖ సౌత్ నియోజకవర్గంలో బ్రిటీష్ కాలంనాటి డ్రైనేజీ వ్యవస్థ ఉందని చిన్న వర్షాలకే ఇళ్లల్లో నీరు చేరుతుం దని అన్నారు. సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో పురపాలక మంత్రిని కోరారు. యూజీడీ పనులపై సమీక్ష నిర్వహించి ఎన్ని రోజుల్లో పూర్తవుతాయో తెలపాలన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ దోహదం

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ 2024 -25లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ప్రత్యేక ఆర్థిక మద్దతుగా రూ.15వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపుపై అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం కోసం బహుళ సంస్థల ద్వారా నిధులు సమకూర్చడానికి కావల సిన సహాయం అందించడానికి కావలసిన సహాయం అందించడానికి కేంద్రం మద్దతునిస్తుందన్నారు. ఏపీలో సూక్ష్మ భారీ పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందించనున్నట్లు కేంద్రం ప్రకటించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ విశాఖపట్నం నుంచి చెన్నై వరకు పారిశ్రామిక కారిడార్‌కు ప్రత్యేక నిధులు కేటాయింపు చేయబడ్డా యన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్రం సాయం చేస్తుందని అవసరాన్ని బట్టి అదనపు నిధులు కేటా యింపు చేయబడ్డాయన్నారు.పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కేంద్రం సాయం చేస్తుందని అవసరాన్ని బట్టి అదనపు నిదులు కేటాయిస్తామని హామీ ఇచ్చారందని ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్రతో పాటు వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయింపు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల కూడా రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. వాటర్ పవర్ రైల్వే, రోడ్ల, రంగంలో ఏపీకి అండగా నిలుస్తామని ప్రకటన చేశారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో 9రకాలుగా ప్రాధాన్యత కల్పించబడ్డాయన్నారు గ్రామీణాభివృద్ధికి బడ్జెట్ రూపొందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు. ముద్ర ఋణాలు 10లక్షల నుంచి 20లక్షల వరకు పెంచారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏపీలో ఎన్నికల పర్యటనలో భాగంగా చెప్పిన విధంగా ఏపీ అభివృద్ధికి దోహదపడే లా బడ్జెట్ ఉందని సీఎం రమేష్ పేర్కొ న్నారు. దేశ ప్రజల్లో విశ్వాసం కల్పించే విధంగా కేంద్ర బడ్జెట్ 2024-25ను రూపొందించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్ కుఎంపి రమేష్ ఆ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

# 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేస్తా..

## సిబ్బంది పనితీరును స్వయంగా పర్యవేక్షిస్తా
## విశాఖ అభివృద్ధికి మరింత కృషి చేస్తా
## జివిఎంసి నూతన కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం, జూలై, 23, ప్రభాతవార్త

వంద రోజుల ప్రత్యేక ప్రణాళికతో జీవీఎంసీ పరిపాలన చేపట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తానని కొత్తగా బాధ్యతలు చేపట్టిన జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు..సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరును స్వయంగా పరిశీలిస్తామన్నారు. విశాఖపట్నం నగర ప్రజల ఆకాంక్షకు, నగర అభివృద్ధికి అనుగుణంగా పనిచేస్తానని ఆయన వెల్లడించారు.రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పోరేషన్ కు కమిషనర్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నగరం ఎంతో సుందరమైనదని, ఇక్కడ ప్రజలు చాలా సౌమ్యులని, 25 లక్షల జనాభా కలిగిన మహా విశాఖ నగరానికి జివిఎంసి కమిషనర్ గా నాకు మంచి అవకాశం వచ్చిందని, దీనిని నేను సద్వినియోగం చేసుకుంటానన్నారు. ఇక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తానని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ మిషన్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో విశాఖ నగరంలో పర్యటించడం జరిగినదని, నగరంలో లెగసీ వేస్ట్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరాన్ని మొదటి ర్యాంకులో నిలిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. విశాఖ సమస్యలు ఒక్కొక్కటి తెలుసుకొని వాటిని ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రాజెక్టులను ముందుగా తెలుసుకొని వాటిని పూర్తి చేసేలా కృషి చేస్తానని, విశాఖ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా, తనకున్న ఒకే ఒక లక్ష్యం – రెస్పాన్స్ సివిక్ బాడిగా విశాఖ నగర మార్పుకు 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులను పూర్తి చేస్తామన్నారు. ఉద్యోగులు, అధికారులను క్రమశిక్షణతో నడిపిస్తానన్నారు. ప్రతి నెలలో రెండు, మూడు రోజులు ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించి ఉద్యోగులకు సమయం కేటాయిస్తానని తెలిపారు. తద్వారా వారి సమస్యలను వీలైనంతవరకు వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. అంతేకాకుండా మీడియా ప్రతినిధులు తీసుకొచ్చిన ప్రతి సమస్యను, మీడియా యొక్క ఫీడ్ బ్యాక్ ను తెలుసుకుంటానని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు పూర్తి సమాచారం అందేలా చూస్తానని కమీషనర్ తెలిపారు. తొలుత కమీషనర్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. అనంతరం జివిఎంసి డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పోరేటర్లు, జివిఎంసి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పత్రికా ప్రతినిధులు కమీషనర్ ను కలసి పుష్ప గుచ్ఛాలను అందించారు . ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ సన్యాసిరావు, యాదగిరి శ్రీనివాసరావు, సీసీపీ సురేష్ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు

# విధుల్లో అలసత్వం వద్దు

## రిజిస్టర్లను అప్డేట్ గా ఉంచాలి
## అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలే
## డిపో ను సందర్శించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

విశాఖ క్రైమ్, జూలై, 23, ప్రభాతవార్త

విధుల్లో అలసత్వం వహించినా , అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మంగళవారం కమీషనర్ కార్యాలయంలో డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని సెక్షన్లను నిశితంగా పరిశీలించారు, ప్రతీ సెక్షన్ సిబ్బంది ఏయే విధులు నిర్వహిస్తున్నారో స్వయంగా పరిశీలించి , రికార్డులను భద్ర పరుస్తున్న విధానాన్ని గమనించారు. ఆడిట్ ఏ,బి , హెూం గార్డు , జనరల్ , ఆడిట్ పి విభాగా లలో రిజిస్టర్లను పరిశీలించారు. ఎల్లవేళలా రిజిస్టర్లు అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. డిపో స్టాఫ్ విని యోగిస్తున్న మరుగు దొడ్లు అన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ తెలిపారు. పెండింగ్ వర్క్ ఉండరాదని, ఏ రోజుకారోజు సెక్షన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశాలు జారీచేశారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సమస్యలు ఉంటే 7995095799 నెంబరుకు సమాచారం ఇచ్చి తమ దృష్టికి తీసుకొని రావాలని చెప్పారు. సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు.

# సమతుల అభివృద్ధి కి పెద్ద పీట : టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి

విశాఖపట్నం, జూలై, 23, ప్రభాతవార్త

సమతుల అభివృద్ధి కి పెద్ద పీట వేసారు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు కేంద్రం బడ్జెట్ విడుదల చేసిన సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన చేశారు ఏపీకి నిధుల వర్షం. అమరావతి, పోలవరం కు సాయం చేస్తమనడం హర్శదాయకం. సిఎం చంద్రబాబు నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది. యువత శిక్షణ, నైపుణ్య అభవృద్ధి కి ప్రత్యేక కేటాయింపులు చేయడం రాష్ట్రంలో ఎంతో మందికి ఉపయోగపడనుంది. విద్యార్థులకు రూ 10 లక్షల రుణాలు మంజూరు, కొత్త ఉద్యోగాలు పథకాలు, అదనంగా 3కోట్ల ఇళ్ల కు బడ్జెట్ కేటాయిచడం వంటివి రాష్ట్రానికి మేలు చేకూర్చనున్నాయి అని తెలిపారు

# విశాఖలో మరో దారుణం

## రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్
## పిఎంపాలెం పీఎస్ పరిధిలో యువతిపై అత్యాచారం..!
## ఉద్యోగం ముగించుకుని హాస్టల్ కి వెళ్తుండగా ఘటన
## దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక పోలీస్ బృందం
## గోప్యత పాటిస్తున్న పోలీసులు

విశాఖ క్రైమ్, జూలై, 23, ప్రభాతవార్త

విశాఖలో గంజాయి గ్యాంగులు పెట్రేగిపోతున్నాయి. గంజాయి మత్తులో తూలుతూ గంజాయి గ్యాంగులు చేసే అరాచకాలకు హద్దు లేకుండా పోతుంది. ఎక్కడ చూసినా నేరగాళ్లను మించిపోయేలా ఈ గంజాయి గ్యాంగుల పాశవికత్వం కనిపిస్తోంది. దాడుల నుంచి కిడ్నాప్?ల వరకు వీరు చేయని నేరాలు లేవు.ఇలా ఒకటేమిటి, కరుడుగట్టిన నేరగాళ్ల మురాలను తలదన్నేలా విశాఖలో గంజాయి గ్యాంగులు పేట్రేగిపోతున్నాయి.తాజాగా పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి బ్యాచ్ ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడినట్టు తెలుస్తుంది .. స్థానికుల సమాచారం మేరకు చోడవరంకు చెందిన ఓ యువతి పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మాది దగ్గర ఉన్న ఓ డిఫెన్స్ అకాడమీ ఇన్స్ ట్యూట్ లో ఆర్మీ ట్రయినింగ్ తీసుకొంటూ ఓ బ్యాకరిలో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ ఆ ప్రాంతంలోనే ఓ హాస్టల్ లో ఉంటుంది . ప్రతీ రోజు సాయంత్రం 4 గంటలకు రాత్రి 10 గంటల వరకు విధులు నిర్వహించి హాస్టల్ కి వెళ్తూ ఉంటుందని తెలిసింది.. ఎప్పటి లాగానే సోమవారం రాత్రి 10. 30 గంటలకు డ్యూటీ ముగించుకొని కొమ్మాది ,పెట్రోల్ బంక్ పక్క నుండి హాస్టల్ కి వెళ్తున్న సమయంలో గంజాయి బ్యాచ్ యువతిపై దాడి చేసి అత్యాచారానికి పాల్పడినట్టు తెలుస్తుంది .. తర్వాత దెబ్బలతో హాస్టల్ కి వెళ్లడంతో వార్డెన్ గమనించి స్థానిక గాయత్రీ ఆసుపత్రిలో చేర్పించి అనంతరం 112 సమాచారం అందించినట్టు తెలుస్తుంది .. సమాచారం అందుకున్న పోలీసులు బాధితురాలిని చికిత్స నిమిత్త కేజీహెచ్ కు తరలించినట్టు సమాచారం .. కానీ పోలీసులు మాత్రం గోప్యత పాటిస్తున్నారు .. ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తునట్టు తెలుస్తుంది.. ఈ ఘటనపై డీసీపీ -1 అజిత వేజెండ్ల ను వివరణ అడుగగా అత్యాచారం , గంజాయి బ్యాచ్ అంటూ ఏమీ లేదని తర్వాత వెల్లడిస్తామని ప్రభాత వార్త కు చెప్పారు . అయితే పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి కొమ్మాది పెట్రోల్ బంక్ , బిఎస్ఎన్ ఎల్ ఆఫీసు కు మధ్య నుండే రహదారి లో నిత్యం గంజాయి బ్యాచ్ హడావిడి ఉంటుందని స్థానికులు అంటున్నారు..వాళ్ళే గంజాయి మత్తులో యువతిపై దాడి చేసి బలాత్కారానికి ప్రయత్నించి ఉండొచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. విశాఖను గంజాయి రహిత నగరంగా మారుస్తామని ప్రకటనలు చేసే ప్రజా ప్రతినిధులు ,పోలీస్ అధికారులు ఈ ఘటన నేపథ్యంలోనైనా కళ్ళు తెరవాలని ప్రజలు సూచిస్తున్నారు.. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ మధ్య గంజాయి బ్యాచ్ ల వీరంగం ఎక్కువ అవుతున్నా పోలీసులకు పని ఒత్తిడి కారణంగా దృష్టి సారించలేకపోతున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు .. గంజాయి బ్యాచ్ లతో పెట్టుకొంటే పగతో ప్రతీకారం తీర్చుకుంటారనే భయంలో బాధితులు ,ప్రజలు ఉంటున్నారు..

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

విశాఖ క్రైమ్, జూలై, 23, ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష,రూ.17 వేల జరిమానాతో పాటుగా బాధితురాలికి రూ.4 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది.భీమిలి పోలీసు స్టేషన్ లో 376,506(II) ఐపిసర్ సెక్షన్ 5(జే)(II)(i)(ఎన్)(క్యు) రెడ్ విత్ 6 ఆఫ్ పోక్సో చట్టం కింద నమోదు కాబడిన కేసు విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి ఏలూరి శ్రీను అలియాస్ గజనీకు శిక్ష విధిస్తూ మంగళవారం పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది..

# 25 నుండి అమెజాన్ బ్యూటీలో 'ద బ్యూటీ సేల్'

ఆరిలోవ, జూలై 23, ప్రభాతవార్త

బ్యూటీ కార్యక్రమంగా, లోరియల్ ప్రొఫెషనల్ లవ్ బ్యూటీ అండ్ ప్లానెట్‌తో కలిసి అమెజాన్ బ్యూటీ లోరియల్ పారిస్ సమర్పించిన 'ది బ్యూటీ సేల్' మళ్లీ వచ్చిందని మీడియా ప్రతినిధి తెలిపారు. జూలై 25 నుండి 29 వరకు అమలు చేయడానికి నిర్ణయించబడిందని, ఈ షాపింగ్ కార్యక్రమం యొక్క నాల్గవ ఎడిషన్ ప్రముఖ బ్రాండ్‌ల ఎంపిక, ట్రెండింగ్ స్కిన్‌కేర్ పదార్థాలు, కొత్త ఉత్పత్తి విడుదలలు, ప్రత్యేకమైన అన్వేషణలతో మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇవన్నీ అమేజాన్ వారి వేగవంతమైన డెలివరీ సౌలభ్యంతో గొప్ప విలువతో, విశ్వసనీయ షాపింగ్ అనుభవంతో ఉంటాయి. లోరియల్ ప్రొఫెషనల్, లవ్ బ్యూటీ అండ్ ప్లానెట్‌తో కలిసి లోరియల్ పారిస్ సమర్పించిన 'ది బ్యూటీ సేల్' లోరియల్ పారిస్, లోరియల్ ప్రొఫెషనల్, లవ్ బ్యూటీ వంటి ప్రముఖ బ్యూటీ బ్రాండ్‌లపై ప్లానెట్, మేబిలైన్, లాక్మే, షుగర్ కాస్మెటిక్స్, రూమ్ అండ్ అన్ని, కలర్ బార్, ఇన్నిస్ ఫ్రీ, సెరావే, జగువార్, ఫారెస్ట్ ఎసన్షియల్స్, కామా ఆయుర్వేద, 03 ప్లస్, ఆక్సిస్-వై, ల్యాన్ఈజిప్, టిప్సీ బ్యూటీ మరిన్నింటిపై 60%వరకు తగ్గింపును ఇస్తుందన్నారు. ప్రైమ్ సభ్యులు కూపన్‌లతో 10% వరకు అదనపు తగ్గింపును పొందవచ్చునని, కూపన్‌లతో అదనంగా ఆదా చేసుకొని 15% తగ్గింపు, ప్రతి కొనుగోలుపై ఉచిత బహుమతి అమెజాన్ బ్యూటీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ప్రజలు తిరస్కరించినా జగన్మోహన్‌కి ఇంకా బుద్ధి రాలేదు



చీపురుపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ళు అరాచకాలు సృష్టించడంలో ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఆయన చీపురుపల్లిలో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరిదిద్దుతూ, సామరస్య పాలన అందిస్తున్నారు. అయినప్పటికీ జగన్మోహన్‌రెడ్డి అరాచకాలు చేయించడానికి ఇంకా కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జగన్మోహన్ రెడ్డికి నేర సంస్కృతి ఇంకా పోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రానివ్వకుండా విధ్వంసాలు సృష్టించాలని జగన్మోహన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పోలవరం, రాజధాని నిర్మాణం చేయడం జగన్‌కి ఏ మాత్రం ఇష్టం లేదన్నారు. అసెంబ్లీకి వెళ్ళడానికి ఇష్టం లేక జగన్ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తన వెనుక ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాపాడుకోవడానికి జగన్ ఇలా నిరసనలు అంటూ హడావుడి చేస్తున్నారన్నారు. ఓటర్లు తమ ఓటుతో జగన్మోహన్‌రెడ్డికి సరైన గుణపాఠం చెప్పినప్పటికీ అతనిలో మార్పు రాకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## ఉపాధి హామీ పనులు కల్పిస్తాం



రామభద్రపురం, జూలై 23 ప్రభాతవార్త :

రామభద్రపురం మేజర్ పంచాయతీలో ఉపాధి పనులు కల్పిస్తామని ఉపాధి పథకం సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ మన్మథరావు అన్నారు. రామభద్రపురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనిలో లోపాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అందరికీ పని కల్పిపిస్తామని జాబ్‌కార్డు లేని వారందరికీ అందిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధి అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

## ఎంపిపి చేతుల మీదుగా విద్యార్థులకు కిట్లు పంపిణీ



గుర్ల, జూలై 23 ప్రభాతవార్త :

మండలంలో పాలవలస పాఠశాలలో విద్యార్థులకు విద్యా కిట్లు ఎంపిపి ప్రమీల పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు పోటీతత్వం అలవరుచుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. ఇలాగే జమ్ము పాఠశాలలో గ్రామ సర్పంచ్ నరసింహమూర్తి, ఎంపిటిసి దుర్గాశి కోటేశ్వరరావు కలిసి విద్యార్థులు విద్య కిట్లు పంపిణీ చేశారు. అలాగే గుర్ల పాఠశాలలో గ్రామ సర్పంచ్ ప్రసాద్ విద్యార్థులకు విద్య కిట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యార్థులు విద్యాస్ఫూర్తిని తీసుకుని ఉనంత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవికి పదవి పట్ల ఎం.ఎం.నాయుడు హర్షం



నెల్లిమర్ల, జూలై 23 ప్రభాతవార్త :

నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవికి జనసేన పార్టీ చీఫ్ విప్‌గా పదవి లభించడం పట్ల ఆ పార్టీ నెల్లిమర్ల మండల నాయకుడు ఎంఎంనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆమె అన్ని విధాలుగా సమర్థత నాయకురాలు అని ఆయన కొనియాడారు. ఎన్నికలకు ముందు నుంచే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమై సమస్యలపై అవగా హన పెంచుకున్నారని నాయుడు అన్నారు. ఎన్నికల్లో ప్రజాదరణ, ప్రజామోదం పొంది సుమారు 40 వేల ఓట్ల అనూహ్యమైన మెజార్టీ సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారని అన్నారు. విజ్ఞాన వంతురాలైన లోకం నాగమాధవి మంత్రి పదవికైనా న్యాయం చేయగల సమర్థత ఉందని నాయుడు పేర్కొన్నారు. జనసేన చీఫ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆమె సమర్థతను, నాయకత్వ పటిమను గుర్తించి పార్టీ చీఫ్ విప్‌గా నియమించారని ఎం.ఎం.నాయుడు అన్నారు. ఎంఎల్‌ఏగా నాగమాధవి సక్సెస్ అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజక వర్గంలో తన మార్కు పాలన చూపించేందుకు ఎంఎల్ఎ నాగమాధవి ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నారని నాయుడు పేర్కొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి



పాచిపెంట, జూలై 23 ప్రభాతవార్త :

వాతావరణంలో మార్పులు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా పలు రకాల రోగాలు ప్రబలే అవకాశం ఉందని గర్భిణీలు, బాలింతలు, అప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ అనంతలక్ష్మి తెలిపారు. అలాగే చిన్న పిల్లలు తగు జాగ్రత్త వహించాలని పాచిపెంట ఐసిడిఎస్ పి.ఒ అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. మంగళవారం ఆమె పాచిపెంట మండలం కుంతాం, ఊబిగుడ్డి, ఇప్పలగుడ్డి బుచ్చంపాడు, ఆడారిపాడు గిరిజన గ్రామాల్లో గల అంగన్వాడీ సెంటర్లను పర్యవేక్షించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చేతులు పరిశుభ్రతతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ సెంటర్లో కార్యకర్తలు సమయపాలన పాటించాలని కోరారు. సెంటర్లో గల గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆమెతో పాటు సూపర్‌వైజర్ పార్వతి, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి పెద్దపీట : రెడ్డి పావని



గజపతినగరం, జూలై 23 ప్రభాతవార్త :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి పెద్దపీట వేశారని, ఇది ఎంతో హర్షణీయమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని అన్నారు. మంగళవారం ఈ ఏరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి 15వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం శుభ పరినామమన్నారు. ముఖ్యంగా విద్య, ఉపాధికి బడ్జెట్లఓ బారీ కేటాయింపులు చేశారని, రైతులు, మహిళలు, యువత సమిష్టి అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించాలని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రానికి ఇన్ని వరాలు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామీణ వైద్యులకు వ్యాధులపై అవగాహన సదస్సు



శృంగవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త :

ఎస్.కోటలోని సంజీవిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎస్‌కోట నియోజక వర్గ స్థాయి సామాజిక గ్రామీణ (ఆర్‌ఎంపి) వైద్యులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధక్షుడు ఐ.గోపాల రావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో గల సుమారు 75 మంది గ్రామీణ వైద్యులకు ప్రస్తుత అత్యాధునిక వైద్యం, సీజనల్ వ్యాధులపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్ల వేణు, గైనకాలజిస్టు డాక్టకర్ మధుబాల, జనరల్ వైద్యులు రవికిరణ్, ప్రముఖ చిన్న పిల్ల వైద్యులు చంద్రశేఖర్ వీరందరికీ ప్రస్తుత కాలంలో వస్తున్న వ్యాధులపై తగు వైద్యంపై అవగాహన గ్రామాలలో ప్రథమ చికిత్స కోసం ఎలా చేయాలని వాటిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డయేరియా వ్యాధిపై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో జిలా అధ్యక్షుడు పి.కనకాచారి, నియోజకవర్గ అధ్యక్షుడు వి.ఆనంద్, కోశాధికారి సోమేశ్‌తో పాటు సుమారు 75 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



మక్కువ, జూలై 23 ప్రభాతవార్త :

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మక్కువ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ అనసభద్రలో ఇఎంఆర్ఎస్ భవన నిర్మాణ పనులు, పనసభద్రలో జరుగుతున్న ఎంఆర్ఎస్ తరగతులను పరిశీలించారు. పనసభద్రలో ఆయిల్‌ఫాం క్షేత్రాలను పరిశీలించారు. పాఠశాల భవన నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. వంటగది, మరుగుదొడ్లు, డార్మిటరీ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యాన్ని గుర్తించి తదనుగుణంగా మంచాలు, ఫ్యాన్‌లు, కబోర్డులు ఏర్పాటు చేయాని ఆయన ఆదేశించారు. మరగుదొడ్లకు రన్నింగ్ వాటర్ విధిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని విపులంగా పరిఓఇంచి విద్యార్థుల భద్ర, రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులకు సూచించాచరు. పనసభద్రలో జరుగుతున్న ఇఎంఆర్ఎస్ తరగతులను, వంట గదిని పరిశీలించిన కలెక్టర్ ఆహార పదార్థాలు తయారీలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వంటకు తాగునీటికి కలుషితం లేని నీటిని వినిఓగించాలని ఆయన సూచించారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు చక్కని బోధన అందించాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో విద్యార్థులు విజయాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. పనసభద్రలో ఆయిల్‌ఫాం క్షేత్రాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. చల్లార్చిన వడపోసిన నీటిని తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారి జి.శాంతేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎం.రుక్మాంగదయ, తహశీల్దార్ ఆనంద్‌బాబు, ఎంపిడిఓ దేవకుమార్, ఏపీవో ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మితా సబర్వాల్ క్షమాపణలు చెప్పాలి

### - ఎపి డిజేబుల్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ రామారావు డిమాండ్



నెల్లిమర్ల, జూలై 23 ప్రబాతవార్త :

ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లో దివ్యాంగుల రిజర్వేషన్ కోటాపై తెలంగాణ సీనియర్ ఐఎఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎపి డిజేబుల్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ నడిపేన రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, వారిలో ఆత్మ న్యూనతా భావాన్ని తొలగించేందుకు అవిరళ కృషి చేస్తున్న సిఎస్‌బి ఐఎఎస అకాడమీ చైర్‌పర్సన్ బాలలత చేస్తున్న పోరాటానికి తాము మద్దతిస్తున్నట్లు రామారావు తెలిపారు. తక్షణమే దివ్యాంగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వారి రిజర్వేషన్‌ల విషయంలో ఎంతో అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని ,సమస్త దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని రామారావు ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికలాంగుల చట్టం ప్రకారం ఆమెపై చర్యలు చేపట్టాలని రామారావు పేర్కొన్నారు. స్వతహాగా దివ్యాంగురాలైన బాలలత ఈ దేశానికి తమ అకాడమీ ద్వారా ఎంతో మంది ఐఎఎస్‌లను అందించడమే కాకుండా భారత రాజ్యాంగం ప్రసాదించిన దివ్యాంగుల హక్కుల పరిరక్షణకై చేస్తున్న పోరాటాలను, కృషిని అభినందిస్తున్నామని రామారావు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ



దత్తిరాజేరు, జూలై 23 ప్రభాతవార్త :

మండలంలోని పాచలవలస, షికారు గంజి, రామచంద్రపురం, నీలకంఠరాజపురం అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ నాగమణి తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణ రాణి మంగళవారం కేంద్రాలను తనిఖీ చేశారు. ముందుగా సెంటర్లో ఉన్న పిల్లలు హాజరు ఎత్తులు, బరువులు గర్భిణీ, బాలింతలకు ఇస్తున్న సరుకులు రికార్డులను పరిశీలించారు. పిల్లలు పరిశుభ్రత చూసి సంతృప్తి చెందారు.

## రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్ : అయ్యలు



విజయనగరం, జూలై 23 ప్రభాతవార్త ప్రతినిధి :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపట్టిన బడ్జెట్ చాలా గొప్పదని, అన్ని వర్గాలకూ మేలు చేసేలా ఉందని జనసేన నేత గురాన అయ్యలు ప్రశంసించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి, జీవనాడీ పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్లో రూ.15 వేల కోట్లు కేటాయించి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి కట్టుబడిన ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి కింద నిధులు విడుదల చేస్తామనే ప్రకటన కూడా శుభపరిణామన్నారు. యువత ఆకాంక్షలు అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు.

## ప్రత్యేక కేటాయింపులు అభినందనీయం



చీపురుపల్లి, జూలై 23 ప్రభాతవార్త :

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభవృద్ధికి కేంద్రం చేసిన ప్రత్యేక కేటాయింపులపై బిజెపి చీపురుపల్లి అసెంబీల్లో కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రత్యేక కేటాయింపులకు గాను ప్రదాని నరేంద్ర మోడీకి ఆన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బడ్జెట్ అమరావత్తి కేంద్ర ప్రభుత్వం రూ.15వేల కోట్ల బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ఆర్థిక సాయం, భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయింపు హామీ వల్ల ఆంధ్రప్రదేశ్ ఆధునిక రాజధాని నగర కల సాకారం కానుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా మన్నెపూరి శ్రీనివాసరావు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విభజనలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం గత పది సంవత్సరాల్లో అన్ని రకాల సాయం అందించిందని, కానీ ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ పట్ల ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సందర్భంగా మన్నెపూరి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొట్యాడ జడ్పీ పాఠశాలలో బోధన సామాగ్రి ప్రదర్శన



లక్కవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త :

మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానం నేప్ 2020 నాల్గవ వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 22 నుంచి 28 వరకు నిర్వహించే శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు బోదన సామాగ్రి ప్రదర్శన నిర్వహించినట్లు హెచ్.ఎం పద్మావతి తెలిపారు. అలాగే ఇంగ్లీష్ క్లబ్ రామానుజ గణిత క్లబ్ ఆధ్వర్యంలో టిఎల్ఎం ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఎఫ్ఎల్ఎం ఫండమెంటల్ లిటరసీ న్యూమరికల్స్‌పై కనీస అభ్యసన స్థాయిపై పిల్లలకు తెలుగు ఆంగ్లం లెక్కలపై వివిధ కృత్యాలు స్టోరీ స్టల్లింగ్ సంబాషణలు తదితర వాటిని పిల్లలతో చేయించినట్లు హెచ్ఎం తెలిపారు.

## కేంద్ర బడ్జెట్‌పై సిఐటియు ధ్వజం

గరివిడి, జూలై 23 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు విమర్శించారు. పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయక పోవడం దారుణమన్నారు. ప్రత్యేక హోదా ఊసే లేదని ధ్వజమెత్తారు. వెనుకబడిన ప్రాంతాలను ఆదుకుంటామని పేర్కొనడమే తప్ప నిర్ధిష్ట కేటాయింపులు లేవని ఆయన ఆక్షేపించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

### గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు

## కఠినంగా వ్యవహరించాలి : ఎస్పీ వకుల్ జిందాల్



విజయనగరం, జూలై 23 ప్రభాతవార్త ప్రతినిధి :

పట్టణ టూటౌన్ పోలీస్టేషన్‌ని మంగళవారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ టూటౌన్ ప్రాంగణంలో సీజ్ చేసిన వాహనాలు ఏఏ కేసులోనిది అన్న విషయం తెలిసే విధంగా ట్యాగ్ చేయాలని, రికార్డు మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్టేషన్‌లో పని చేస్తున్న పోలీస్ సిబ్బందతో మమేకమై వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్.ఐలను ఎప్పటి నుంచి టూటౌన్ పరిధిలో పనిచేస్తున్నది, గతంలో ఎక్కడ పని చేసింది అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లోని క్రైమ్ చార్జ్‌ను పరిశీలించి రెండవ పట్టణ పోలీస్టేషన్ పరిధిలో ఏ తరహ నేరాలు జరుగుతున్నది, ఏ ప్రాంతంలో జరుగుతున్నది నేరాల నియంత్రణకు రెండవ పట్టణ పోలీసులు తీసుకున్న చర్యలను అధికారులను అడిగి జిలా ఎస్పీ తెలుసుకున్నారు. గంజాయి వినియోగదారులు ఎక్కువగా పట్టణ శివార్లలో నివసిస్తున్నారని, వారిని అదుపు చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని, గంజాఇ సేవించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపి వ్యక్తులను, గంజాయి వినియోగించే వారిని గుర్తించి, వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నింత్రణకు దాడులు ముమ్మరం చేయాలని ఆకస్మికంగా లాడ్జిలు వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి తాత్కాలికంగా నివాసం ఏర్పరుచుకునే వ్యాపారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారు చేసే వ్యాపారం, తీసుకొస్తున్న సరుకులు, వాటిని స్టోర్ చేసే గొడౌన్‌లను తనిఖీ చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌లో చెడు నడత కలిగిన వ్యక్తుల హిస్టరీ షీట్లను జిల్లా ఎస్పీ పరిశీలించి వారిపై హిస్టరీ షీటు నమోదు చేసే కారణాలను, ప్రస్తుతం సదరు వ్యక్తి స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లంకాపట్నం, వైఎస్సార్‌నగర్, దాసన్నపేట, గాజులరేగ ప్రాంతాల్లో యువతను చైతన్యపరిచి మంచి ప్రవర్తనతో నడుకునే విధంగా అధికారులు కౌన్సెలింగ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం,పోలీస్‌స్టేషన్‌కు సంబందించిన జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్ రెసెప్షన్ రిజిస్టర్, బీటు బుక్‌లను తనిఖీ చేసి దిశానిర్దేశం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఆర్.గోవిందరావు, సి.ఐ కె.రామారావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ కె.వి.విజయనాథ్, టూటౌన్ ఎస్.ఐలు జి.దుర్గాప్రసాద్. రాజేష్, ఉరళి, ఇతర అధికారులు సిబ్బంది ఉన్నారు.

## పోలమాంబకు కూరగాయలతో ప్రత్యేక అలంకరణ



మక్కువ, జూలై 23 ప్రభాతవార్త :

మండలంలోని శంబర గ్రామంలో వేంచేసి ఉన్న పోలమాంబ అమ్మవారికి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా ముగ్గురు అమ్మవార్లకు పెద్దమ్మతల్లి అమ్మవారు, చదువుగుడి, వనంగుడి అమ్మవారులకు అమ్మవారికి ప్రతీకరమైన మంగళవారం ఉదయం 9.30 గంటలకు శాఖంబరి ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ముగ్గురు అమ్మవార్లకు సుమారు యాభై రకాల కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడమైంది. విజయనగరం వాస్తువ్యులు కప్పగంతుల శ్రీనివాసశర్మ శాకంబరీ దేవి పూజలు ఘనంగా జరిపించారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ, తీళ్ల పోలినాయుడు, అల్లు వెంకటరమణ, అక్కేన తిరుపతిరావు, నైదాన తిరుపతిరావు, గంజి కాశినాయుడు, నైదాన సూర్యనారాయణ, గ్రంధి గున్నరాజు, మద్ది రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్



దత్తిరాజేరు, జూలై 23 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ చాలా గొప్పదని మండల తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వర అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి దన్యవాదాలు తెలియజేసిన ఎన్డీఏ ప్రభుత్వానికి ఆంధ్ర నిర్మాణ ఆంధ్ర అభిమానం చురగొన్నది విభజన చట్టంలో చాలా అవసరాలు నెరవేర్చిన దిశగా అడుగులు వేయడం శుభపరిణామమని ఇందులో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ రాష్ట్ర బిజెపి నాయకులు కృషి ఫలితమే యువతకు ప్రయోజనం చేకూరాలని బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ పోటీలకు లాస్య ఎంపిక




శృంగవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయి అండర్ 17 సింగల్ బాడ్మింటన్ పోటీలకు మండలంలోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూలో 8వ తరగతి చదువుతున్న లాస్య ఎంపికైంది. ఇటీవల విజయనగరం జిల్లాస్థాయిలో నిర్వహించిన అండర్ -15 డబుల్ బాడ్మింటన్‌లో విన్నర్‌గాను అలాగే అండర్ 17 బాడ్మింటన్ సింగిల్స్‌లో రన్నర్‌గాను లాస్య విజయం సాధించి రాష్ట్ర స్థాయి అండర్ 17 సింగిల్ బాడ్మింటన్ పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి బాడ్మింటన్ అండర్ -17 విభాగంలో అర్హత సాధించిన లాస్యను డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్‌స్కూల్ యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మి కొలపర్తి రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ వై.జానకిదేవి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గొర్లె రాముని ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థిని లాస్యను అభినందించారు.

## సెంచూరియన్‌లో కోర్సులు భేష్

### - విశాఖ ప్రముఖుల ప్రశంసలు



నెల్లిమర్ల, జూలై 23 ప్రభాతవార్త :

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఉపాధికి దోహదపడే కోర్సులు నిర్వహించడంతో పాటు అద్భుతమైన ప్రయోగశాలలు ఉన్నాయని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్నానికి చెందిన ప్రముఖులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వారికి విశ్వవిద్యాలయంలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. తర్వాత ఐక్యూ ఎసి డీన్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ మురళి, డీన్ సన్నిదయోళ్,ఎంఎల్ఎన్ ఆచార్యులు వారికి విశ్వవిద్యాలయంలో ప్రయోగశాలలు, జైరోప్లేన్, ఆప్టోమెట్రీ,రేడియాలజీ,ఎఆర్‌విఆర్ ల్యాబ్, ఫోరెన్సిక్ ల్యాబ్ తదితర విభాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ ఒక్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వర్,జి.గిరీష్,గౌరీ పిజి కళాశాల సూపరింటెండెంట్ పిఎస్ నాయుడు, డాక్టర్ ఎం.చంద్రశేఖరరావు,కొణతాల రాజు, సూరిశెట్టి జగ్గా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## - జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత



కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : ద్విచక్ర వాహనం నడిపిన, వెనుక కూర్చున్న ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పుడు అది మీ ప్రాణాలు కాపాడబడుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. మంగళవారం మండల న్యాయ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకపోవడం వల్ల జరిగే చెడు ప్రభావాలపై జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత ఆధ్వర్యంలో కోటబొమ్మాళి న్యాయవాదులు సంయుక్తంగా గ్రామంలో ర్యాలీని నిర్వహించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిరస్త్రాణం స్వీయ రక్షణకు, కుటుంబ శ్రేయస్సుకు ముఖ్య సాధనమని, అదే విధంగా అకాల మరణాలు రోడ్డు ప్రమాదాలు ద్వారా హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగినప్పుడు తలకి గాయం అయితే వెంటనే వ్యక్తి మరణించడం జరుగుతుందని, దీని వల్ల ఒక కుటుంబం మొత్తం ఆ వ్యక్తిని కోల్పోయి తద్వారా కుటుంబం యొక్క అభివృద్ధి మొత్తం కుంటుపడుతుందని, ప్రమాదాలు ఎక్కువగా సంభవించడానికి అవకాశం ఉంది కనుక ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వారికి వారి కుటుంబానికి రక్షణ పొందే విధంగా ఉండాలని న్యాయమూర్తి తెలిపారు. అంతేకాకుండా మీ స్నేహితులకు, సన్నిహితులకు, వారి ప్రాణ రక్షణ కొరకు హెల్మెట్‌లను బహుకరించడని అది వారికి జీవితకాలం గుర్తువుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షులు లకినేని శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నారాయణరావు, కార్యదర్శి తిరుమలరావు, సీనియర్ న్యాయవాదులు పూజారి వాసుదేవరావు, డి.నరసింహమూర్తి, వెలమల అప్పలనాయుడు, బి.ధర్మారావు, కె.మన్మధరావు, వై.వెంకటరావు, సిహెచ్ వెంకటరావు, కె.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

### కొండంపేట-బుచ్చంపేట

# రహదారి మధ్య పొంచిఉన్న ప్రమాదం



రాజాం, జూలై 23 ప్రభాతవార్త : రాజాం పురపాలక సంఘం పరిధిలో ఉన్న కొండంపేట నుంచి బుచ్చంపేట వెళ్లే రహ దారిలో విద్యుత్ స్తంభం ఒరిగి ఉండడంతో అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులు, స్థానికులు భయంతో వెళ్లవల్సి వస్తోంది. ఈ రహదారి పొలాలకు ఆనుకుని ఉండడంతో వ్యవసాయదారులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోననే భయంతో పొలం పనులు చేయవల్సి వచ్చిందంటూ వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక ఈపీడీసీఎల్ ఏఈ కుమార్‌ను వివరణ కోరగా చర్యలు చేపడతామని తెలిపారు.

# సబ్సిడీ విత్తనాలు సరఫరా చేసిన తెదేపా నాయకులు



సంతబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న ఎరువులను మంగళవారం తెదేపా నాయకులు పంపిణీ చేశారు. వరి పంటకు కావల్సిన డీఏపీ, యూరియా ఎరువులను స్థానిక ఆర్‌బికెలో వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేయగా వాటిని స్థానిక నాయకులు సమక్షంలో రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, ముద్దపు లచ్చన్న, తెదేపా అధ్యక్షులు చల్ల జగ్గారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు, వ్యవసాయ సహాయకులు సాయి, కొండాల సోమేశ్వరరావు, రంగారావు,భాస్కరరావు, గణపతి, సింహాచలం, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న

# కృత్యాలను పరిశీలించిన విద్యాశాఖాధికారులు



కొత్తూరు, జూలై 23 ప్రభాతవార్త : శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇరపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం స్థానిక విద్యాశాఖాధికారులు సిహెచ్ గోవింద, ఎన్.శ్రీనివాసరావులు సంయుక్తంగా సందర్శించారు. ఈ మేరకు ఎఫ్ఎల్ఎన్ డే రెండో రోజు నిర్వహిస్తున్న కృత్యాలను విద్యాశాఖాధికారులు నిశితంగా పరిశీలించారు. కృత్యాలలో విద్యార్థులు చక్కని ప్రతిభ చూపించారని ఉపాధ్యాయులకు ఎంఈఓలు కితాబులిచ్చారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇరపాడు పంచాయతీ పరిధిలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ఇరపాడు ఎంపియుపిఎస్‌లో చేరేటట్లు గ్రామ పెద్దల సహకారంతో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి వారిని చైతన్య పరిచేలా చర్యలు చేపట్టాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలను విద్యాశాఖాధికారులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రాజారావు, ఉపాధ్యాయులు, సిఆర్ఎంటి వెంకటరావులతో సహా మండల రిసోర్స్ సెంటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆషాడ మంగళ ఉత్సవాలు




పాతపట్నం, జూలై 23 ప్రభాతవార్త : ముల్లోక శక్తి ముక్కంటి దేవత ఈశాన్య భారతాన ఒడిషా ఆంధ్ర సరిహద్దులో పాతపట్నం పుడమిపై యుగ ఆరంభమున ఆది పరాశక్తిగా అమ్మలగన్న అమ్మగా ముగ్గురమ్మల మూలపు తల్లిగా వెలసియున్న శ్రీ నీలమణి దుర్గమ్మ పాతపట్నం అమ్మతల్లిగా ప్రసిద్ధి గాంచింది. గజపతి రాజుల కాలం నాటి నుంచి పాతపట్నం అమ్మతల్లి ఊరూరా వాడవాడాల, వీధివీధిన అమ్మవారిని ఆషాడ మంగళవారంలో ముత్రాట బిందెలతో చల్లదనం చేసి ఘటం కుండలతో ఊరేగింపుగా వెళ్లి గజ నెయ్యి ముద్దలు (బెల్లము, నెయ్యి, వాము) అమ్మవారి ముఖచిత్రంతో కొబ్బరిపువ్వు అలంకరణలతో దీపాల వెలుగుల్లో దేదీప్య కాంతులతో వరుస ఘటాలతో ఊరేగింపుగా బయలుదేరి మహిళలు, వృద్ధులు, పిల్లలు పాల్గొని ముత్రాట బిందెలు మోసుకుని భక్తులు బారులు తీరి భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని ప్రసన్నం చేసుకుంటారు. భాజా భజంత్రీలు, రెల్లి డబ్బులు, శంఖానాదాలు, పనస దివిటిలు, సన్నాయి మేళాలు, తప్పిడి గుళ్ళు, గుగ్గిలం, సాంబ్రాణి పొగలు, దమ్మల దంకాలు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయానికి చేరుకుని బోనాలు అమ్మవారికి సమర్పించుకుంటారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు తొలకరి వర్షాలు పడినప్పుడు వారి వ్యవసాయ పనులు ప్రారంభించిన కాలంలో సుభిక్షంగా పంటలు పండాలని ఈ పండగను ఆషాడ మాసంలో జరుపుకుంటారు. ఆషాడ మాసంలో జగన్నాథస్వామి రథయాత్ర ముగిసిన వెంటనే అమ్మవారి ఆవేటి సంబరాలు నిర్వహిస్తారు.

# రవీంద్ర భారతి స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక




నరసన్నపేట, జూలై 23 ప్రభాతవార్త : స్థానిక నరసన్నపేట రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిరినాయుడు (ఎఎస్ఐ) విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించారు. నాయకత్వ ప్రాముఖ్యతను, నాయకత్వ లక్షణాలను మరియు విశిష్టతను ముఖ్యఅతిథి విద్యార్థులకు తెలియజేశారు. రవీంద్రభారతి విద్యాసంస్థల చైర్మన్ యం.ఎస్.మణి విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకితభావం, శ్రేష్టత, నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎన్.వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా నాయకులుగా ఎన్నికైన విదార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలో క్రమశిక్షణను, నైతిక విలువలను, బాధ్యతను పెంపొందింపజేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు, డీన్ నాగరాజు, డిఐ రమేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన కిల్లి కృపారాణి



టెక్కలి, జూలై 23 ప్రభాతవార్త : ఏఐసీసీ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, రామ్మోహన్‌రావు దంపతులు ఢిల్లీలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీని శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం ఏపీ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై రాహుల్‌గాంధీ కిల్లి కృపారాణిని అడిగి తెలుసుకున్నారు.

# మహసింగిలో పారిశుద్ధ్య పక్షోత్సవాల ర్యాలీ



కొత్తూరు, జూలై 23 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు స్థానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులతో మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న మహసింగి గ్రామంలో మంగళవారం వెలుగు సిసి అరుణజ్యోతి నేతృత్వంలో పారిశుధ్య పక్షోత్సవాల ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు పలు నినాదాలు చేశారు. ముఖ్యంగా త్రాగునీరు కుళాయిలు బోరుబావులు, త్రాగునీటి బావుల వద్ద బట్టలు ఉతకడం, చెత్త వేయడం, స్నానాలు చేయడం వంటి కార్యకలాపాలు చేయకూడదని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ స్వయంసహాయక సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సభ్యులకు సూచించారు. ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి నిల్వల వలన దోమలు చేరి మలేరియా, డయేరియా, డెంగ్యూ విషజ్వరాలు వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సంఘ సభ్యులకు ర్యాలీలో తెలియజేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాచిన నీరు త్రాగడం, బ్లీచింగ్ చల్లడంతో పాటు నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినకూడదని ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన పరిచారు. వండిన ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలని సూచించారు. డ్రైనేజీల్లో పిల్లలకు వాడే పేంపర్లు ఇతరత్రా చెత్త చెదరాలు వేయకూడదని ర్యాలీ ద్వారా గ్రామస్తులకు పలు సూచనలు అందించారు. పారిశుధ్య పక్షోత్సవాలను ఈ నెల 16నుంచి ఆగస్టు 2 వరకు జరుగుతాయని స్థానిక వెలుగు సిసి అరుణజ్యోతి స్థానిక విలేకర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు సిసి అరుణజ్యోతి హెచ్‌డి సీసీ సి.హెచ్.కృష్ణవేణి, అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తిరుమలరావు హర్షం



కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : బిజెపి ప్రభుత్వం మధ్యతర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధులు కేటాయింపులపై బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మెట్ట తిరుమలరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి రూ.15వేల కోట్ల ప్రత్యేక సాయం, ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు ప్రత్యేక సాయం, అవసరాన్ని బట్టి అమరావతికి మరిన్ని నిధులు, పోలవరానికి పెద్దపీట త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయడంపై అభినందనలు తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు, విశాఖ-చెన్నై కారిడార్‌లో, కొప్పర్తికి, హైదరాబాద్, బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కలు నాటిన డీవీఈ తవిటినాయుడు



ఆముదాలవలస, జూలై 23 ప్రభాతవార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్, వన మక్షత్సవం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి శివ్వాల తవిటినాయుడు పాల్గొని కళాశాల ఆవరణలో సీతాఫలం మొక్కలు నాటారు. విద్యార్థులు, సిబ్బంది అందరూ మొక్కలు సంరక్షణ చేపట్టాలని సూచించారు. ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణ రావు ఆధ్వర్యంలో కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించి పిచ్చిమొక్కలు తొలగించామని ఎన్ఎస్ఎస్ పీఓ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవీఈఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఢిల్లీరావు, అధ్యాపకులు నాగేంద్ర,ఆకెళ్ల రామారావు, శ్రీనివాస రావు, విజయ, వినోద్‌రాజు, సంగీత, గౌతమి, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీజీ పురంలో వీర జవాన్ రాజేష్ సంస్మరణ సభ




సంతబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడి అసువులు బాసి వీరమరణం పొందిన దొక్కరి రాజేష్ సంస్మరణ సభ మంగళవారం దండు గోపాల పురంలో జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థి రాజేష్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. ముందుగా రాజేష్ చిత్రపటంతో పురవీధుల్లో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి రాజేష్ అమర్ రహే, జోహార్, జోహార్ అమర వీరులకు జోహార్, భారత్‌మాతాకీ జైఅంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో రాజేష్ చిత్రపటం ముందు కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు మాట్లాడుతూ దేశభద్రతలో భాగంగా తమ ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ఉగ్రవాదులతో పోరాడిన ధీరడు రాజేష్ అని మన పాఠశాల పూర్వ విద్యార్థి అతిచిన్న వయసులో దేశ రక్షణలో ప్రాణాలు విడవడం శోచనీయమని, అతని కుటుంబానికి భగవంతుడు ఆత్మస్థైర్యం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతి రావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్,కృష్ణవేణి, మార్కండేయులు, రోజా పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా తయారైన బి.ఆర్.నగర్ రోడ్డు



ఆముదాలవలస, జూలై 23 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో 8వ వార్డు బి.ఆర్.నగర్‌లో రోడ్డు పరమ అధ్వాన్నంగా తయా రైందని వార్డు ప్రజలు మండిపడుతున్నారు. చినుకు పడితే ప్రధాన రహదారి మొత్తం నీటితో నిండిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారి గుండా నీరు ఉండడంతో వాహనదారులతో పాటు విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే మురికినీరు రోడ్లపై రావడం వల్ల దుర్వాసన వెదజల్లుతుంది. ఈ దుర్వాసన వల్ల వార్డులో ఉన్న ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియపర్చినప్పటికి పట్టించుకునే నాధుడే కరువ య్యారని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బి.ఆర్.నగర్ ప్రధాన రహదారి నుంచి చివరలో ఉన్న గృహాలకు వెళ్లాలంటే భయమేస్తుందని ఆ నీరు మురికి కంపుతో వాసన రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేవారు భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్డుపైకి నీరు రాకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త



# పాడైన కల్వర్టును సందర్శించిన డీఎస్పీ



వీరఘట్టం, జూలై 23 ప్రభాతవార్త : వీరఘట్టం మండలంలోని చిదిమి గ్రామం జంక్షన్ మలుపు వద్ద కల్వర్టును ఇటీవల లారీ ఢీకొట్టడంతో పూర్తిగా పాడైపోయింది. ఈ మలుపు చాలా ప్రమాదకరంగా ఉండడంతో మంగళవారం పాలకొండ డీఎస్పీ జి.వి.కృష్ణా రావు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ మలుపు చాలా ప్రమాదకరమైందని తక్షణమే ఈ కల్వర్టును నిర్మించాలని, లేదంటే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని చెబుతూ ఆర్అండ్‌బి ఏఈతో ఫోన్‌లో మాట్లాడారు. ఇందుకు ఆయన తక్షణమే స్పందించి త్వరాలో ఆ కల్వర్టును త్వరితగతిన నిర్మిస్తామని డీఎస్పీకి వివరించారు. వెంటనే కల్వర్టు గోడ నిర్మించి ప్రమాదాలు అరికట్టాలని ఆయన సూచించారు.

# షాపులు నిర్మించి నిజమైన అర్హులకు అందిస్తాం

## - మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్



కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు పాత చేపల మార్కెట్ ఎదురుగా షాపులు నిర్మించి నిజమైన అర్హులకు అందిస్తామని స్థానిక మండల టీడీపీపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ అన్నారు. ఆయన మంగళవారం రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, స్థానిక టీడీపీ నేతలతో కలిసి షాపులు నిర్మాణం కోసం కొలతలు వేశారు. షాపుల పొడవు, వెడల్పులు తదితర అంశాలను పంచాయతీ రాజ్ ఈఈ ఎ.సూర్యప్రకాష్, ఏఈఈ కె.రంజిత్‌కుమార్, ఏఈ విష్ణుప్రియలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతాడ శ్రీనివాస్, కోటబొమ్మాళి పట్టణ ప్రెసిడెంట్ కోరాడ పెద్దగోవింద్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ, తంగుడు కృష్ణస్వామి, ఎస్.రాంకుమార్, చిన్న గోవింద, తదితరులు పాల్గొన్నారు.

### సోంపేట సెబ్ సీఐకు

# రాష్ట్ర సెబ్ కమిషనర్ నుంచి ప్రసంసాపత్రం

కంచిలి, జూలై 23 ప్రభాతవార్త : విధి నిర్వహణలో మరియు నేర నియంత్రణలో చూపించిన చొరవ మరియు ప్రతిభను గుర్తించి రాష్ట్ర స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ ఎం.రవిప్రకాష్ పంపిన ప్రశంసాపత్రాన్ని మంగళవారం శ్రీకాకుళంలో జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ గంగాధరం చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. అంతే కాకుండా సోంపేట సెబ్‌లో విధులు నిర్వహిస్తున్న మరో ఇద్దరు కానిస్టేబుల్స్ కాంతారావు, రాజ్‌కుమార్‌లకు కూడా కమిషనర్ ప్రశంసాపత్రాలను ఇవ్వడం జరిగింది. గడచిన ఎన్నికల సమయంలో నాటుసారా మరియు ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే అక్రమ మద్యాన్ని పట్టుకోవడం, నివారణ చర్యలు చేపట్టడం, అంతేకాకుండా నాటుసారా తయారీకి ముడిసరుకు అయిన బెల్లం ఊటలను పెద్దమొత్తంలో ధ్వంసం చేయడం లాంటి పటిష్టమైన చర్యలు చేపట్టిన వీరికి రాష్ట్ర కమిషనర్ ఈ ప్రశంసాపత్రాలను ఇవ్వడం జరిగింది.

# క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు




ఆముదాలవలస, జూలై 23 ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో చదవితే అనుకున్న లక్ష్యాలు చేరుకోగలరని ఆముదావలస ఐటిఐ కరస్పాండెంట్ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం సిద్దార్థ ఐటీఐలో 24వ బ్యాచ్ విద్యార్థులు ఫేర్‌వెల్ సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మొదలవలస రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన అలవర్చుకోవాలన్నారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ జి.రాజేంద్రప్రసాద్ వెంకటేశ్వర ఐటీఐ కరస్పాండెంట్ కూన భానోజీరావు, సిద్దార్థ ఐటీఐ ప్రిన్సిపాల్,స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోరుభద్రలో మెరిట్ విద్యార్థులకు పౌరసన్మానం



సంతబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త : పదవ తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించి ట్రిపుల్ ఐటిలకు ఎంపికైన విద్యార్థులకు పాఠ శాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా పౌర సన్మానం చేశారు. మండలంలో బోరుభద్ర ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో జవ్వాది జాహ్నవి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచి ట్రిపుల్ ఐటికు ఎంపికైంది. అలాగే చెక్క సంధ్య, పందిరి ఓంకార్, పాలిన హారికలను మూలపేటకు చెందిన ఉపాధ్యాయులు ప్రఫుల్‌కుమార్, మన బడి అసోసియేషన్, గ్రామస్తులు సంఘటితంగా మెడల్, నగదుతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు చిన్నవాడు, అర్జునుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం, గ్రామీణ నేపథ్యం అడ్డు రావని, ఈ విద్యార్థులు నిరూపించారన్నారు. ఉపాధ్యాయులు ప్రఫుల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిఏటా మండలంలో మెరిట్ సాధించిన విద్యార్థులకు సన్మానించడం ద్వారా మిగతా విద్యార్థులలో స్ఫూర్తి నింపడం తన ఆశయ మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బి.లక్షు మయ్య, చింతాడ చిన్నారావు, అప్పిలి వెంకటేష్, చింతాడ దిలీప్, ఆరంగి రామారావు, ముద్దపు రమణ మూర్తి, శ్రీనివాస్, మనబడి అసోసియేషన్ ప్రతినిధులు సూరిబాబు, శివారెడ్డి, జగదీష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SAKALABHAKTULA RAMA MOHAN, S/o SAKALABHAKTULA VISWANADHAM, S.No:33/A, Arasavalli Road, CSP Main Road, Opp. Govt. Veterinary Hospital, Khajipeta Panchayat Arasavalli, Srikakulam, Andhra Pradesh-532401. Have changed my name from SAKALABAKTHULA RAMA MOHAN (old name) To SAKALABHAKTULA RAMA MOHAN (new name) shall henceforth be known as SAKALABHAKTULA RAMA MOHAN for all practical purposes.

**CHANGE OF SURNAME**

I, SAKALABHAKTULA NIHANTH, S/o SAKALABHAKTULA RAMA MOHAN, S.No:33/A, Arasavalli Road, CSP main Road, opp. Govt. Veterinary Hospital, Khajipeta Panchayat Arasavalli, Srikakulam, Andhra Pradesh-532401. Have changed my surname from SAKALABAKTHULA NIHANTH (old name) To SAKALABHAKTULA NIHANTH (new name) shall henceforth be known as SAKALABHAKTULA NIHANTH for all practical purposes.



# ఆస్ట్రియా ఓపెన్‌లో ప్రికార్వర్టర్స్‌కు సుమిత్

**న్యూఢిల్లీ :** భారత్ టాప్ ర్యాంక్ టెన్నిస్ ఆటగాడు సుమిత్ నాగల్ ఏటీపీ 250 కిట్జ్‌బుహెల్ (ఆస్ట్రియా) ఓపెన్‌లో ప్రిక్వార్టర్స్‌కు చేరాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్ నాగల్ 6-4, 1-6, 7-6 (7/3)తో స్లొవేకియాకు చెందిన లుకాస్ క్లెయిన్‌ను ఓడించాడు. తొలి సెట్‌లో నెగ్గినా తర్వాత వెనుకబడ్డ నాగల్ నిర్ణయాత్మక మూడో సెట్‌లో పుంజుకుని ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ 45వ ర్యాంక్ స్పెయిన్ ఆటగాడు పెడ్రో మార్టిన్‌తో తలపడనున్నాడు.

# మూడోసారైనా ట్రోఫీ గెలిచేనా?




## రెండు ఎడిషన్లలోను భారత్‌కు భంగపాటు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్‌కు రెడీ

**న్యూఢిల్లీ:** ఈ సారి ఎలాగైనా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి) ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో టీమిండియా అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌ల్లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నా, ట్రోఫీని ఎంత వరకూ సాధించగలదనేది ఉత్కంఠభరితంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మూడో ఎడిషన్ ఫైనల్ మరి కొద్ది నెలలో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఇంగ్లండ్‌లోని లార్డ్స్ మైదానం ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. గత రెండు ఎడిషన్లలో భారత్ జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించినప్పటికీ గెలవలేకపోయింది. ఇప్పుడు మూడోసారి ఫైనల్స్‌కు చేరుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక వెస్టిండీస్‌తో జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఇంగ్లీష్ విజయం తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అణనీయమైన మార్పు చోటు చేసుకుంది. అయితే డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో భారత్ జట్టు అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సిరీస్‌లో ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ జట్టు 6 విజయాలు, 2 ఓటములు, 1 డ్రాతో ముగిశాయి. దీంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో 74 పాయింట్లను సాధించింది. ఇది 68.52 గెలుపు శాతంతో ముందంజలో ఉంది. అయితే వర్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడుతుందనేది మాత్రం ఖచ్చితంగా తెలియ లేదు. భారత్‌తో పాటు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ జట్లు కూడా ఫైనల్ రేసులో ఉన్నాయి. దీంతో టీమ్ ఇండియాకు రాబోయే సిరీస్ చాలా కీలకంగా ఉంటుంది. రెండు సిరీస్‌ల ద్వారా భారత్ జట్టు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకునేలా చూసుకునే అవకాశం కలుగనుంది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ జట్టు నేరుగా ఫైనల్‌కు చేరాలంటే తదుపరి మూడు సిరీస్‌లలో 2 గెలిస్తే సరిపోతుంది. ఇక్కడ భారత్‌కు బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్రత్యర్థులుగా ఉన్నాయి. కాగా న్యూజిలాండ్‌తో టీమిండియా మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. అలాగే బంగ్లాదేశ్‌తో టీమిండియా 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్, ఒర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు 5 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇక్కడ భారత్ క్రికెట్ జట్టుకు అతి పెద్ద సవాలు ఆస్ట్రేలియా కావడంతో ఈ సిరీస్‌కు ముందు న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో జరిగే అన్ని మ్యాచ్‌లు గెలిస్తే సరిపోతుంది. దీని ద్వారా టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బాటలు వేసుకుకునే వీలుంటుంది. అలాగే రాబోయే 10 టెస్టుల్లో టీమిండియా 6 నుండి 7 మ్యాచ్‌లు గెలిచినా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ ఆడటం ఖాయమవుతుంది. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో స్వదేశంలో జరిగే ఐదు టెస్టుల్లో టీమిండియా గెలిచినట్లయితే, ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఒత్తిడి ఉండదు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు సిరీస్‌లో కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయినా ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్ ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. అందువల్ల బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో భారత్‌లో జరగనున్న టెస్టు సిరీస్‌ల దనఖరవా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించుకోవడం టీమిండియాకు అత్యవసరం కానుంది.




# ఒలింపిక్స్‌లో భారత్ నుండి ఐదుగురే

**న్యూఢిల్లీ :** పారిస్ ఒలింపిక్స్-2024లో ఐదు క్రీడల్లో భారత్ నుండి ఐదుగురు అథ్లెటిక్స్‌కు పక్కాగా పతకాలు ఖాయమంటూ ధీమాతో ఉన్నారు. వాస్తవానికి పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ నుండి 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఒక్క షూటింగ్‌లోనే అథ్లెట్ల సంఖ్య 21కు చేరుకుంది. కానీ కొన్ని క్రీడల్లో కేవలం భారత్ నుండి ఒక్కరే ప్రవేశిండమే కాకుండా పతకంపై ఆశతో ఉన్నారు. ఈ పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుక ఈనెల 26వ తేదీన జరగనుంది. అయితే దాని ఈవెంట్‌లు మాత్రం ముందుగా ప్రారంభమవుతాయి. ఇందులో భారత్‌నుండి ఒక్కో క్రీడకు ఒక్కో అథ్లెట్ మాత్రమే పాల్గొంటున్నారు. ఇందులో వెయిట్ లిఫ్టింగ్ ఒకటి. మీరాబాయి చాను భారత్ నుండి పాల్గొనే ఏకైక వెయిట్ లిఫ్టర్ కావడం విశేషం. మహిళల 49 కేజీల విభాగంగంలో ఆమె పాల్గొననుంది. ఈమె తప్ప భారతదేశం నుండి మరే ఇతర వెయిట్ లిఫ్టర్ పురుషులు లేదా, మహిళల విభాగంలో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించ లేకపోయారు. టోక్యో ఒలింపిక్స్‌లో మీరాబాయి రజత పతకం సాధించింది. ఈ ఒలింపిక్స్‌లో కూడా మీరాబాయి నుండి బంగారు పతకాన్ని భారత్ ఆశిస్తోంది. ఇక తులిక మాస్ తన క్రీడలో భారతేశానికి ప్రాతినిధ్యం వహించిన రెండవ భారతీయ అథ్లెట్.

జూడోలో మహిళల 78 కిలోల బరువు విభాగంలో ఆమె ప్రవేశించనుంది. పతకం సాధించడం ద్వారా భారత్‌కు కీర్తి ప్రతిష్టలు తెచ్చే అవకాశం తూలికా ముందుంది. ఇక రోయింగ్ క్రీడలో కూడా సింగిల్స్ ఈవెంట్‌లో బాల్‌రాజ్ పన్వర్ మాత్రమే కనిపించనున్నాడు. పురుషుల సింగిల్స్ స్కల్స్ ఈవెంటల్‌లో భారత్‌కు ఇవే పతకాల ఆశలు కల్పిస్తున్నాయి. అలాగే పారిస్ ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్న ఏకైక గుర్రపు స్వారీ అనస్ అగర్వాలా. దేశంలో గుర్రపు స్వారీ అంత ప్రసిద్ధ క్రీడ కాకపోయినా, అగర్వాలా 140 కోట్ల భారతీయుల ఆశా కిరణంగా మారింది. కాగా రెజ్లింగ్ గేమ్‌లో చాలా మంది రెజ్లర్లు తమ లక్‌ను టెస్ట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే వారిలో ఎక్కువ మంది మహిళలే. పురుషుల విభాగంలో అమన్ సెహ్రావత్ మాత్రమే పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాన్ని తీసుకురానున్నాడనే అంచనాలు భారీగానే ఉనానయి. ప్రపంచ నెంబర్ 6, హర్యానాకు చెందిన ఈ అమన్ 20 ఏళ్ల రెజ్లర్ బంగారు పతకాన్ని గెలుచుకునేందుకు పెద్ద పోటీదారుగా నిలిచాడు.

# శ్రీలంక కొత్త కెప్టెన్‌గా అసలంక

**భారత్ టి20 కోసం జట్టు ఏర్పాటు**

**లంకలో అడుగుపెట్టిన టీమిండియా**

**న్యూఢిల్లీ :** భారత్‌తో ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కాబోయే టీ 20 సిరీస్ కోసం శ్రీలంక జట్టు సిద్ధమైంది. టీమిండియాతో తలపడే జట్టుకు కెప్టెన్‌గా చరిత్ అసలంకను నియమిస్తూ శ్రీలంక క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. జట్టు వివరాలను మంగళవారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టి20 ప్రపంచ కప్-2024లో తొలి రౌండ్ లోనే నిష్క్రమించి ఘోర ప్రదర్శన చేసిన అనంతరం వనిందు హసరంగ కెప్టెన్సీ బాధ్యతల నుండి తప్పుకున్నాడు. దీంతో భారత్‌తో జరిగే టి20 సిరీస్ నిమిత్తం కొత్త జట్టుతో పాటు, కొత్త కెప్టెన్సీ నియామకం అనివార్యమైంది. ఇక సీనియర్లు ధనుంజయ డిసిల్వ, ఏంజెలో మాథ్యూస్ ఈ సిరీస్‌కు ఎంపిక కాలేదు. మరో ఇద్దరు సీనియర్లు దినేశ్ చండీమల్, కుశాల్ జనిత్ పెరేరా జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చారు. తాజాగా ముగిసిన లంక ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటిన అవిష్క, ఫెర్నాండో, చమిందు విక్రమ సింఘే, బిసుర ఫెర్నాండో కూడా జట్టులో చోటు దక్కించుకున్నారు. సదీర సమరవిక్రమ, దిల్షన్ మధుషంకలను సెలక్టర్లు పక్కనపెట్టడం విశేషం. భారత్‌తో జరిగే టి20 సిరీస్‌కు ప్రకటించిన జట్టులో చరిత్ అసలంక (కెప్టెన్), పథుమ్ నిస్సంక, కుశాల్ జనిత్ పెరేరా, అవిష్క ఫెర్నాండో, కుశాల్ మెండిస్, దినేశ్ చండిమల్, కమిందు మెండిస్, దసున్ షనక, వనిందు హసరంగ, దునిత్ వెల్లలగే, మహేశ్ తీక్షణ, చమిందు విక్రమ సింఘే, మతీశ పతిరణ, నువానన తుషార, దుష్మంత చమీరా, బిసుర ఫెర్నాండో ఉన్నారు. కాగా శ్రీలంకతో టీ 20 సిరీస్ ఈ నెల 27వ తేదీ నుండి మొదలు కానుంది. ఈ నెల 27, 28, 30 తేదీల్లో మూడు టీ 20 సిరీస్‌లు జరుగనున్నాయి.

# మేజర్ లీగ్‌లో శాన్‌ఫ్రాన్సిస్కో ఘన విజయం




**న్యూఢిల్లీ :** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషనల్‌లో స్టీవ్ స్మిత్ నేతృత్వంలోని వాషింగ్టన్ ఫ్రీడం తొలి ఓటమిని చవి చూసింది. శాన్‌ఫ్రాన్సిస్కోతో మంగళవారం జరిగిన నామమాత్రపు మ్యాచ్‌లో ఆ జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ 15.3 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన యూనికార్న్స్‌కు టార్గెట్ నిర్దేశించారు. యూనికార్న్స్ లక్ష్యం 14 ఓవర్లలో 177 పరుగులుగా నిర్ధారించబడింది. భారీ లక్ష్య ఛేదనలో ఆది నుండే దూకుడుగా ఆడిన యూనికార్న్స్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే విజయతీరాలకు చేరింది. జోస్ ఇంగ్లిస్ 17 బంతుల్లో 45 పరుగులు, ఒక ఫోరు, 6 సిక్సర్లు, సంజయ్ కృష్ణ మూర్తి 42 బంతుల్లో 79 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్సర్లతో నాటౌట్‌గాను, హసన్ ఖాన్ 11 బంతుల్లో 32 పరులు, 4 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా సిక్సర్ల వర్షం కురిపించి తమ జట్టును గెలిపించారు. అంతకు ముందుకు ట్రివిస్ హెడ్ 36 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్సర్లు, స్టీవ్ స్మిత్ 31 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి చెలరేగడంతో వాషింగ్టన్ భారీ స్కోరు చేసింది. ఆండ్రియస్ గౌస్ 29 పరుగులతో నాటౌట్‌గాను, రచన్ రవీంద్ర 16 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. పాయింట్ల పట్టికలో వాషింగ్టన్ , యూనికార్న్స్ తొలి రెండు ప్లే ఆఫ్ల బెర్తులను ఖరారు చేసుకోగా, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 23:** బడ్జెట్ వేళ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదుడుకుల అనంతరం ఫ్లాట్‌గా ముగిసాయి. బడ్జెట్ ప్రవేశానికి ముందు లాభాల్లో ట్రేడయిన సూచీలు, మార్కెట్ సంబంధిత ప్రకటనలు చేయడంతో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ముఖ్యంగా లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ పన్నును 10శాతం నుంచి 12.5 శాతానికి, షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్‌ను 15శాతం నుంచి 20శాతానికి, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్‌ను స్వల్పంగా పెంచుతున్నట్లు నిర్మలమ్మ ప్రతిపాదించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీసింది. దీంతో ఇంట్రాడేలో గరిష్టాల నుంచి సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర కుంగింది. సెన్సెక్స్ ఉదయం 80,724.30 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యాక కూడా స్థిరంగానే కొనసాగింది. ఆయా పన్నుల ప్రస్తావన రావడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 79,224.32 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 73.04 పాయింట్లు నష్టపోయి 80,429.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 30.20 పాయింట్ల నష్టంతో 24,479.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.73 రూపాయలుగా ఉంది. టైటాన్, ఐటిసి, అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకోగా, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.40 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2409 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.




# సుజ్లాన్ టార్గెట్ ధర రూ.58!

**ముంబై, జులై 23:** దేశీయంగా అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రస్తుతం తమ మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో రెన్యూవబుల్ రంగానికి చెందిన సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ అదరగొట్టే లాభాలను నమోదు చేసింది. కంపెనీ ప్రకటించిన కన్సాలిడేటెడ్ ఫలితాలు ఇన్వెస్టర్లను అబ్బురపరుస్తున్నాయి. 2024 ఏప్రిల్-జూన్ మధ్య కాలానికి కంపెనీ లాభాలు ఆకాశమే హద్దుగా చెలరేగాయి. దీంతో లాభాలు గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 200 శాతం పెరిగి రూ.302 కోట్లుగా నమోదైంది. ఇదే క్రమంలో కంపెనీ వ్యాపార ఆదాయం త్రైమాసికంలో 50శాతం పెరిగి రూ.2,016 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం కేవలం రూ.1,348 కోట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేస్తున్నవేళ భవిష్యత్తులో మరిన్ని వ్యాపార లాభాలను తెచ్చిపెడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఆనంద్ రాఠి సుజ్లాన్ ఎనర్జీ కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను రూ.58గా నిర్ణయించింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ఆమోదించడానికి సుజ్లాన్ బోర్డు సమావేశం అయింది. సుజ్లాన్ ఇటీవలే యేడాది గరిష్టస్థాయి రూ.56.49 కి చేరింది. ఇది జూన్ 2010 తర్వాత స్టాక్ చూసిన అత్యధిక ధర. అలాగే ఐసిఐసిఐ సెక్యూరిటీస్ స్టాక్ టార్గెట్ ధరను రూ.60గా, మోర్గాన్ స్టాన్లీ రూ.58.5గా నిర్ణయించాయి. ఆనంద్ రాఠి సుజ్లాన్ డామన్ ప్లాంట్‌ను సందర్శించింది. ఇది విండ్‌టర్బైన్‌ల కోసం నాసెల్‌లను తయారు చేస్తుంది. 2004లో ప్రారంభించబడిన ఈ ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేయబడిన 20 గిగావాట్ల టర్బైన్‌లోల 60శాతానికిపైగా దోహదపడింది. పెరుగుతున్న డిమాండ్ అందిపుచ్చుకోవడానికి కంపెనీ సిద్ధంగాఉన్నట్లు బ్రోకరేజ్ చెబుతోంది. 2026 లో టర్న్‌అరౌండ్ సమయాన్ని తగ్గించడానికి, భద్రతా ప్రమాణాలను పెంచడానికి కంపెనీ తన ప్లాంట్‌ను ఆటోమేట్ చేయాలని యోచిస్తోంది.




# బడ్జెట్ వేళ సూచీలు పడిపోవడానికి కారణాలు..

**ముంబై, జులై 23:** కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతుండడంతో స్టాక్ మార్కెట్లో ఉత్కంఠ నెలకొన్న విషయం విదితమే. మార్కెట్‌లో వచ్చే లాభాలపై పన్నులను పెంచాలని కేంద్ర మంత్రి ప్రతిపాదించే వెంటనే ఇంట్రాడే సెషన్‌లో సెన్సెక్స్ 1.2శాతానికిపైగా పడిపోయింది. అలాగే నిఫ్టీ 1.3శాతం తగ్గింది. భారతీయ స్టాక్ మార్కెట్లో నష్టాలు రావడానికి మార్కెట్ నిపుణులు రెండు కారణాలు చెబుతున్నారు. ప్రబలంగా ఉన్న ఎఫ్ అండ్ఒ ట్రేడింగ్‌ను నియంత్రించే లక్ష్యంతో సీతారామన్ ఎస్‌టిటి రేటును 0.01శాతం నుంచి 0.02 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో బడ్జెట్ అనంతరం ఈక్విటీ, ఇండెక్స్ వ్యాపారులు తమ ట్రేడ్‌లకు రెట్టింపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఇక అన్ని ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ ఆస్తులపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై 10 శాతం నుంచి 12.5 శాతం పన్నురేటును పెంచనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. కొన్ని ఆర్థిక ఆస్తులపై స్వల్పకాలిక లాభాలు ఇకపై 15 శాతం నుంచి 20శాతం పన్ను రేటుకు పెంచనున్నట్లు ప్రకటించారు. దీంతో స్టాక్ మార్కెట్లో నష్టాలు రావడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు.




# ఇకపై మొబైల్ ఫోన్స్, ఛార్జర్లు చీప్..

**న్యూఢిల్లీ, జులై 23:** మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ ఛార్జర్లపై దిగుమతి సుంకాన్ని 20 శాతం నుంచి 15శాతానికి తగ్గించారు. నిర్మలా సీతారామన్. గత 6 సంవత్సరాలలో దేశీయ ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది. దీంతో పాటు మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగింది. ఈ క్రమంలో మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎలు, మొబైల్ చార్జర్లపై దిగుమతి సుంకాన్ని 15శాతానికి తగ్గిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రసంగంలో దీనిపై మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, గత ఆరేళ్లలో దేశీయంగా ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ల ఎగుమతి 100 రెట్లు పెరిగిందని అన్నారు. భారతీయ మొబైల్ పరిశ్రమ బాగా పెరిగిందన్నారు. వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా మొబైల్ ఫోన్లు, మొబైల్ పిసిబిఎ, మొబైల్ ఛార్జర్లపై బిసిడిని 15శాతానికి తగ్గించాలని ప్రతిపాదించామని తెలిపారు. దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి, విదేశీ మార్కెట్లలో భారతీయ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఆకర్షించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు హ్యాండ్‌సెట్, ఎలక్ట్రానిక్స్ తయారీదారులు పేర్కొంటున్నారు.



# వాణిజ్యం

# బడ్జెట్‌కు ముందు రూ.19వేల కోట్లు కోల్పోయిన 'ముఖేష్'

**ముంబై, జులై 23:** బడ్జెట్ ప్రకటించడానికి ముందు స్టాక్ మార్కెట్ దేశంలోని అతిపెద్ద కంపెనీల షేర్లు పతనం ప్రారంభమయ్యాయి. బడ్జెట్ ప్రకటనకు ముందే ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19వేల కోట్లకుపైగా నష్టాన్ని చవిచూసింది. సెన్సెక్స్ వరుసగా రెండో రోజు పతనమవుతోంది. కంపెనీ షేర్లు రూ.3వేల దిగువన ట్రేడయ్యింది. ఒకరోజు క్రితం రిలయన్స్ షేర్లు మూడున్నర శాతం పతనంతో ముగియగా, కంపెనీ వాల్యుయేషన్ రూ.73వేల కోట్లకుపైగా క్షీణించింది. బడ్జెట్‌కు కొద్ది నిమిషాల ముందు స్టాక్ మార్కెట్‌లలో దేశంలోని అతిపెద్ద కంపెనీ షేర్లలో క్షీణత నమోదైంది. కంపెనీ షేర్లు 0.90 శాతం అంటే రూ.26.85 పతనంతో రూ.2,975.20 వద్ద ట్రేడయ్యాయి. ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీషేర్లు కూడా రోజు దిగువ స్థాయి రూ.2,973కి చేరాయి. అయితే కంపెనీ షేర్లు ఉదయం రూ.3004.95తో సానుకూల ఫ్లాట్ నోట్‌తో ప్రారంభమయ్యాయి. ఒక రోజు క్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.50శాతం క్షీణత కనిపించింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు రూ.3001.10 వద్ద ముగిసాయి. ఇక కంపెనీ వాల్యుయేషన్ గురించి మాట్లాడితే బడ్జెట్ ప్రారంభానికి 35 నిమిషాల ముందు రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.19వేల కోట్లకుపైగా నష్టాన్ని చవిచూసింది. ఒక రోజు క్రితం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ విలువ రూ.20,30,488.32 కోట్లు. జులై 23న కంపెనీ షేర్లు రోజు కనిష్ట స్థాయి రూ.2,973కి చేరుకోగా, కంపెనీ మార్కెట్ విలువ రూ.20,11,476.38 కోట్లకు చేరుకుంది. అంటే బడ్జెట్‌కు 35 నిమిషాల ముందు కంపెనీ వాల్యుయేషన్ రూ.19,011.94 కోట్ల నష్టాన్ని చవిచూసింది.




# కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, జులై 23:** బడ్జెట్ వేళ బులియన్ మార్కెట్ కళతప్పింది. మంగళవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. గత కొన్నేళ్లుగా నగలు, వజ్రాల ఎగుమతి వ్యాపారులు ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని ఈ సారి బడ్జెట్లుఓ తగ్గించారు. బంగారం, వెండి వస్తువులు, కడ్డీలపై కస్టమ్స్ డ్యూటీని 15శాతం నుంచి 6శాతానికి కుదించారు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం, ఇరీడియంపై 15.4శాతం నుంచి 6.4శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతో భారత్ నుంచి పుత్తడి ఆభరణాల ఎగుమతులు పెరుగుతాయని ఆశిస్తున్నారు. తక్కువకు ముడిబంగారం కొనుగోలు చేసి, దేశీయంగా దానికి అదనపు విలువను జోడించి విక్రయించే అవకాశాలు మెరుగయ్యాయి. బడ్జెట్ ఎఫెక్ట్ అప్పుడే పుత్తడిపై పడింది. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటనతో బంగారం మార్కెట్లో ధరలు భారీగా పతనం అయ్యాయి. మధ్యాహ్నానికి ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర ఒక దశలో రూ.4వేలు తగ్గి రూ.68,500కు చేరుకుంది. వెండి కూడా కిలో 2,500 రూపాయలు తగ్గి 84,275 రూపాయల వద్ద ట్రేడయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.